# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 16 మార్చి 2026 | సంపుటి: 22 | సంచిక: 169 | వెల: రూ.7 | పేజీలు: 12+12

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


### లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా

## రూ.300 కోట్ల పెట్టుబడులు

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్, మార్చి 15 (నినాదం)**

అమెరికాకు చెందిన కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్ (CIL), స్థానిక కెమ్ తత్వ చిరల్ సొల్యూషన్స్ సంయుక్తంగా అధునాతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఈ కంపెనీలు వచ్చే మూడేళ్లలో రూ.300 కోట్ల పెట్టుబడి పెడతాయని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ ఫేజ్–4లో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 250 మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ఆదివారం నాడు సచివాలయంలో తనతో సమావేశమైన రెండు కంపెనీల సిఇఓ లు పెట్టుబడులకు అంగీకరించారని ఆయన చెప్పారు.

2



### మొయినాబాద్ ఫామ్‌హౌస్

## డ్రగ్స్ కేసు

### ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సహా ఆరుగురికి పాజిటివ్

**హైదరాబాద్, మార్చి 15 (నినాదం):** మొయినాబాద్ లోని అజీజ్ నగర్ ఫామ్‌హౌస్ పై జరిగిన 'ఈగల్' బృందం దాడుల కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. శనివారం రాత్రి జరిగిన డ్రగ్స్ పార్టీలో పాల్గొన్న వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా ఆరుగురికి పాజిటివ్ వచ్చినట్లు ఈగల్ బృందం ఎస్పీ గిరిధర్ ధృవీకరించారు. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్‌తో పాటు రితేష్ రెడ్డి, నమిత్, కౌశిక్ రవి, అర్జున్ రెడ్డిలకు పాజిటివ్ వచ్చిందని ఆయన వెల్లడించారు. శనివారం రాత్రి 11 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌పై దాడులు నిర్వహించారు. అక్కడ ఒక మహిళ సహా మొత్తం 11 మంది ప్రముఖులు ఉన్నట్లు గుర్తించారు. ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్‌కు తొలుత నిర్వహించిన ర్యాపిడ్ టెస్ట్‌లో నెగిటివ్ వచ్చినప్పటికీ, తదుపరి రక్త పరీక్షల్లో పాజిటివ్ అని తేలిందని ఎస్పీ చెప్పారు. ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ వినియోగించినట్లు శాస్త్రీయ ఆధారాలు లభించడంతో పోలీసులు కేసు విచారణను వేగవంతం చేశారు.

### ఎంపీ పుట్టా మహేశ్‌కు

## స్టేషన్ బెయిల్



**హైదరాబాద్, మార్చి 15 (నినాదం):** మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌కు స్టేషన్ బెయిల్ మంజూరైంది. ఆయనకు నోటీసులు ఇచ్చి ...మిగతా 2లో

### నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి

# మోగిన ఎన్నికల నగారా

## బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి

### అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించిన ఈసీ

> పుదుచ్చేరితో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారం సాయంత్రం విడుదల చేసింది. కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరిలో ఒకే విడత.. అతిపెద్ద రాష్ట్రాల్లో ఒకటైన పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లోనూ పోలింగ్ జరగనుంది. అయితే, కిందటి ఎన్నికల్లో అక్కడ 8 దశల్లో పోలింగ్ నిర్వహించగా.. ఈసారి మాత్రం రెండు దశల్లో నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది




2

దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోంతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఆదివారం విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ అన్ని ప్రాంతాల్లో మే 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది.

**- న్యూఢిల్లీ, మార్చి 15 (నినాదం)**



**పోలింగ్ తేదీలు**

- అసోం: ఏప్రిల్ 9
- కేరళ: ఏప్రిల్ 9
- తమిళనాడు: ఏప్రిల్ 23
- బంగాల్: ఏప్రిల్ 23, 29
- పుదుచ్చేరి: ఏప్రిల్ 9
- కౌంటింగ్: మే 4న

### బెంగాల్‌పైనే అందరి చూపు!

**15 ఏళ్లుగా దీదీ అడ్డా**



పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టులను అధికారం నుంచి దూరం చేసి 2011లో పవర్‌లోకి వచ్చిన మమతా బెనర్జీ.. గడిచిన 15 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో సర్వశక్తులూ ఒడ్డిన భాజపా.. ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది.

### హ్యాట్రిక్‌పై బీజేపీ కన్ను



కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న అస్సాంలో పాగా వేసిన భారతీయ జనతా పార్టీ గత రెండు దఫాలుగా అధికారంలో కొనసాగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు, అభివృద్ధే మంత్రంగా హిమంత బిశ్వశర్మ నేతృత్వంలో భాజపా ఈసారి ఎన్నికలకు వెళుతోంది.

## కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమా?

### టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సవాల్



**హైదరాబాద్, మార్చి 15 (నినాదం)**

మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన బృందం సమాధానం చెప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజం కోసమే 'ఈగల్' బృందం దాడులు ...మిగతా 2లో

## డ్రగ్స్ పరీక్షలకు నేను సిద్ధం

### పీసీసీ చీఫ్ ప్రతిపాదనను స్వాగతిస్తున్నా: కేటీఆర్

**కేసులోకి నన్ను లాగితే.. చట్టపరంగా నోటీసులిస్తా**



**హైదరాబాద్, మార్చి 15 (నినాదం)**

డ్రగ్స్ టెస్టు చేయించుకోవాలన్న టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సూచనను స్వీకరిస్తున్నానని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవారు డ్రగ్స్ వాడటం దురదృష్టకరమన్నారు. వ్యక్తిగతంగా డ్రగ్స్ వాడకాన్ని తీవ్రంగా ...మిగతా 2లో

### ఎంపీ పుట్టా మహేశ్‌పై

## చంద్రబాబు సీరియస్



**నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!**

**అమరావతి, మార్చి 15 (నినాదం)**

మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలను చాలా సీరియస్‌గా తీసుకున్న ఆయన, పార్టీ కార్యకలాపాలకు తక్షణమే ...మిగతా 2లో



## కాన్షీరామ్‌కు 'భారతరత్న' ఇవ్వండి

### ప్రధాని మోదీకి రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ, మార్చి 15 (నినాదం)**

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకుడు, బహుజన నేత కాన్షీరామ్‌కు మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రధానికి ఓ లేఖ రాశారు. కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ విజ్ఞప్తి చేస్తున్నట్టు రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. భారత రాజకీయాల స్వరూపాన్నే కాన్షీరామ్ మార్చారని రాహుల్ కొనియాడారు. తన ఉద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు. వారి ఓటు, గళం, ప్రాతినిధ్యం ఎంతో ముఖ్యమని గుర్తుచేశారని, ఈ దేశం అందరిదీ అని చాటిచెప్పారని వివరించారు. ఆయన కృషి వల్లే ఎందరో అణగారిన వర్గాల ప్రజలు రాజకీయాలను న్యాయం, సమానత్వం సాధించే మార్గంగా చూడటం ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడికి రాజ్యాంగం ...మిగతా 2లో



### కేంద్రం పరిశీలనలో

## విశాఖ మెట్రో ప్రాజెక్టు

### మంత్రి నారాయణ

విశాఖ నగరాభివృద్ధికి హడ్కో సహకారం కీలకమని మంత్రి నారాయణ అన్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఆదాయ మార్గాలను అన్వేషిస్తామన్నారు. విశాఖ మెట్రో ప్రాజెక్టును కేంద్రం పరిశీలిస్తోందని చెప్పారు. విశాఖ మెట్రోను 'రైడర్స్' సంస్థ అధ్యయనం చేస్తోందని, రెండు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు.

**- విశాఖపట్నం, మార్చి 15 (నినాదం)**

### విజయ్‌కు

## బీజేపీ భారీ ఆఫర్

### డిప్యూటీ సీఎం పదవి, 80 సీట్లు

**తుదిదశలో బీజేపీ–టీవీకే చర్చలు**



2

**చెన్నై, మార్చి 15 (నినాదం)**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్న నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ వేడి రాజుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో విజయ్ పార్టీ పొత్తు ఉంటుందనని గత కొన్ని రోజులుగా వార్తలొస్తున్నాయి. ఈ క్రమంలో బీజేపీతో కలిసి పోటీ చేసే ప్రసక్తే లేదని టీవీకే పార్టీ స్పష్టం చేసింది. అయినా ఈ పొత్తు వార్తలు వస్తూనే ఉన్నాయి. తాజాగా విజయ్‌కు బీజేపీ డిప్యూటీ సీఎం ఆఫర్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. పొత్తులో భాగంగా టీవీకేకు 80 సీట్లు ఇవ్వనున్నట్లుగా సమాచారం.

## 22న రైతు భరోసా

### సిద్దిపేట జిల్లా నుంచి నిధులు విడుదల చేయనున్న సీఎం



**తొలి విడతగా ఒక ఎకరం వరకు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం**

2

అన్నదాతలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ నెల 22న రైతు భరోసా మొదటి విడత నిధులు విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి రైతు భరోసా నిధులు సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. తొలి విడతగా 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఒక ఎకరం వరకు నిధులు విడుదల చేస్తారు. **–హైదరాబాద్, మార్చి 15 (నినాదం)**



### వివేకా కేసు దర్యాప్తుపై

## సునీత తీవ్ర అసంతృప్తి

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) విచారణ తీరుపై ఆయన కుమార్తె డాక్టర్ సునీత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సీబీఐ బాధ్యతాయుతంగా, లోతుగా దర్యాప్తు చేయలేదని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసులో తనకు అందరూ అన్యాయం చేస్తున్నారని సునీత ఆవేదన వ్యక్తం చేశారు.

**- కడప, మార్చి 15 (నినాదం)**

### బైక్ పొగకు ఊపిరాడక

## తాత, ముగ్గురు చిన్నారుల మృతి

### అన్నమయ్య జిల్లా పుంగనూరులో తీవ్ర విషాదం



**అన్నమయ్య జిల్లా , మార్చి 15 (నినాదం)**

అన్నమయ్య జిల్లా పుంగనూరులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఓ మెకానిక్ ఇచ్చిన సలహా పాటించడం వల్ల ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. బైక్ ఇంజిన్ నుంచి వెలువడిన పొగను పీల్చి తాత, ముగ్గురు మనవళ్లు మృతి చెందిన ఈ ఘటన పట్టణంలోని త్యాగరాజు వీధిలో శనివారం రాత్రి జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. త్యాగరాజు వీధికి చెందిన మురళి తన ద్విచక్ర వాహనానికి మరమ్మతులు చేయించాడు. ఇంజిన్ సమస్య ఉండటంతో మెకానిక్, రాత్రంతా బైక్‌ను ఆన్‌లో ఉంచాలని సూచించాడు. దీంతో మురళి ఇంట్లోనే బైక్‌ను ఆన్ చేసి ఉంచి, తలుపులు మూసేశాడు. ఆ సమయంలో ...మిగతా 2లో

## దుబాయ్ ఎయిర్‌పోర్ట్ మూత

### ఇరాన్ క్షిపణి దాడులతో గల్ఫ్‌లో హైఅలర్ట్!

అమెరికా–ఇజ్రాయెల్ కూటమి, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరుకున్నాయి. ఆదివారం ఉదయం ఇరాన్ జరిపిన క్షిపణి దాడులతో దుబాయ్, కువైట్ నగరాలు దద్దరిల్లాయి. దుబాయ్‌లోని ప్రధాన ఆర్థిక కేంద్రాలు, మెరీనా, అల్ సుఫూహ్ వంటి నివాస ప్రాంతాలలో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. దుబాయ్ ఎయిర్‌పోర్టు సమీపంలో క్షిపణి శకలాలు పడటంతో విమాన రాకపోకలకు అంతరాయం కలిగింది.

**- దుబాయ్ (నినాదం)**



2




## ఎంపీ పుట్టా మహేశ్‌కు స్టేషన్ బెయిల్

మొదటి పేజీ తరువాయి

పోలీసులు వదిలేశారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఆరుగురికి పాజిటివ్ వచ్చినట్లు ఆదివారం ఉదయం ఈగల్ బృందం ఎస్పీ గిరిధర్ వెల్లడించిన సంగతి తెలిసిందే. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌తోపాటు రితేశ్‌రెడ్డి, నమిత్, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డిలకు పాజిటివ్ వచ్చినట్లు చెప్పారు. శనివారం రాత్రి నిర్వహించిన ర్యాపిడ్ టెస్ట్‌లో ఎంపీ పుట్టా మహేశ్‌కు నెగిటివ్ వచ్చిందని.. రక్త పరీక్షలో పాజిటివ్ వచ్చిందని ఎస్పీ తెలిపారు. ఈ క్రమంలో మహేశ్‌కుమార్‌కు స్టేషన్ బెయిల్ మంజూరు చేశారు.

## కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమా?

మొదటి పేజీ తరువాయి

చేస్తోందని, ఇందులో ఎలాంటి రాజకీయం లేదని స్పష్టం చేశారు. "కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అవసరమైతే డ్రగ్స్ పరీక్షలకు కేటీఆర్ సిద్ధం కావాలి. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరం పరీక్షలు చేయించుకుందాం" అని ఆయన సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి చేస్తున్నారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోయిందని ఆరోపించారు.

## డ్రగ్స్ పరీక్షలకు నేను సిద్ధం

మొదటి పేజీ తరువాయి

వ్యతిరేకిస్తానన్నారు. డ్రగ్స్ వాడకం, చట్టవిరుద్ధ కార్యకలాపాలను బీఆర్ఎస్ ఖండిస్తుందని చెప్పారు. డ్రగ్స్‌ను వినియోగించేది ఎంతటివారైనా శిక్షించాలని డిమాండ్ చేశారు.

'' రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉండాలి. నేను ఏ పరీక్షకైనా సిద్ధమని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశా. ప్రజాప్రతినిధులు డ్రగ్స్ టెస్టు చేయించుకొని అందరికీ ఆదర్శంగా ఉందాం. డ్రగ్స్ కేసులోకి నన్ను లాగితే చట్టపరంగా నోటీసులిస్తా'' అని అన్నారు.

మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై మాజీ మంత్రి కేటీఆర్ బృందం సమాధానం చెప్పాలని మహేశ్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయని, అవసరమైతే డ్రగ్స్ పరీక్షలకు కేటీఆర్ సిద్ధం కావాలని ఆయన అన్నారు.

## ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్

మొదటి పేజీ తరువాయి

దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌ను ఆదేశించారు. ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు.. పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, డ్రగ్స్ కేసులో పుట్టా పట్టుబడిన వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కూడా పల్లాను ఆదేశించారు. వ్యక్తుల బలహీనతలు, వ్యక్తిగత తప్పిదాల వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఆయన ఉద్ఘాటించారు. ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చారు.

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరమ్ Q Parc, Gen 4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (పూర్వవు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెని లిమిటెడ్ వారిలో విలీనమైనారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చినారు**) నుండి ఆర్థిక సహాయమును వినియోగించుకున్నారు. సదరు రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయముపై అసలు మరియు వడ్డీ మొత్తములను గడువు తేదీలోగా తిరిగి చెల్లించటంలో విఫలమైనారు. కావున సదరు ఖాతాను RBI మార్గదర్శకాల ప్రకారం నిర్థర్ళ ఆస్తిగా వర్గీకరించినారు. అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధికృత అధికారి సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసులను జారీ చేసి రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** బకాయి మొత్తము మరియు అనుషంగిక ఖర్చులతో చెల్లించవలసిందిగా కోరడమైనది. సదరు నోటీసులు వారి ఆఖరిగా తెలిసిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినందున వాటిని బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుల పేరు | | |
|---|---|---|
| **1) సాలాది సురేష్,** తండ్రి సత్యనారాయణ సాలాది @ సాలాది సత్యనారాయణ, వయస్సు:53 సం., వృత్తి:స్వయం ఉద్యోగి, చి.I: ఇం.నెం.4-48, NH-44, కల్లకల్, మనోహరాబాద్, మెదక్-502336; చి.II: ఇం.నెం.4-43/10, కల్లకల్, NH-44, మనోహరాబాద్, మెదక్-502336; వ్యాపారం: J J ఎంటర్‌ప్రైసెస్, చి.II వద్ద, ఫోన్:9391674803, 8978414649. **2) మని సాలాది @ సాలాది మన్ని,** భర్త సాలాది సత్యనారాయణ, తండ్రి కృష్ణమూర్తి పిల్ల, వయస్సు:31 సం., వృత్తి:గృహిణి, చి.I: ఇం.నెం.4-48, కల్లకల్, కాండ్లకల్, మనోహరాబాద్, మెదక్-502336; చి.II: ఫ్లాట్ నెం.5, NGO's కాలనీ, వనస్థలిపురం, హైదరాబాద్, రంగారెడ్డి-501401, ఫోన్:8374969367, 9462963367. **3) అయోధ్య ప్రసాద్,** తండ్రి సంత్రామ్, వయస్సు:41 సం., వృత్తి:స్వయం ఉద్యోగి, ఇం.నెం.2-71, కల్లకల్, తూప్రాన్ (మ.), కాండ్లకల్, మెదక్-502336, ఫోన్:9912586854. | ఎన్‌పిఎ తేది : 07.10.2024<br>రావల్సిన బకాయి మొత్తం : రూ.18,91,233/- | డిమాండ్ నోటీసు తేది: 04.02.2026<br>రుణ మొత్తం : రూ.20,00,000/- |

**HMYTNTF2212300010: స్థిరాస్తి వివరణ : సాలాది సురేష్,** ప్లాట్ నెం.1, విస్తీర్ణం **96.0 చ.గ. లేదా 80.26 చ.మీ.,** సర్వే నెం.220/C/1 & 220/2, కల్లకల్ గ్రామం, మనోహరాబాద్ మండలం, మెదక్ జిల్లా. **సరిహద్దులు:** తూర్పు వైపు: విక్రేత స్థలం; పడమర వైపు: 15 అడుగుల వెడల్పు రోడ్డు; ఉత్తర వైపు: చర్చి; దక్షిణ వైపు: 15 అడుగుల వెడల్పు రోడ్డు.

...రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధ వారసులు

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేది నుండి **60 రోజులలోగా** భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులను (వర్తించినచో) ఈ నోటీసు ద్వారా కోరడమైనది, విఫలమైనచో ఈ నోటీసు తేది నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) కింద సెక్యూర్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13(13) కింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయరాదని రుణగ్రహీతను నిషేధించడమైనది.

**తేది : 14.03.2026** — **అధికృత అధికారి**
ప్రదేశం : మెదక్ & హైదరాబాద్ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరమ్ Q Parc, Gen 4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (పూర్వవు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెని లిమిటెడ్ వారిలో విలీనమైనారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చినారు**) నుండి ఆర్థిక సహాయమును వినియోగించుకున్నారు. సదరు రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయముపై అసలు మరియు వడ్డీ మొత్తములను గడువు తేదీలోగా తిరిగి చెల్లించటంలో విఫలమైనారు. కావున సదరు ఖాతాను RBI మార్గదర్శకాల ప్రకారం నిర్థర్ళ ఆస్తిగా వర్గీకరించినారు. అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధికృత అధికారి సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసులను జారీ చేసి రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** బకాయి మొత్తము మరియు అనుషంగిక ఖర్చులతో చెల్లించవలసిందిగా కోరడమైనది. సదరు నోటీసులు వారి ఆఖరిగా తెలిసిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినందున వాటిని బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుల పేరు | | |
|---|---|---|
| **1) రాజు జొడు,** తండ్రి లింగమ్ జొడు, వయస్సు:32 సం., వృత్తి:స్వయం ఉద్యోగి, ఇం.నెం.3-22/B, దౌల్తాబాద్, సాయి బాబా టెంపుల్ సమీపం, సేరిపల్లె, బందారం, సిద్దిపేట (జి.), పిన్:502247; వ్యాపారం: ఆర్కా టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇం.నెం.6-82, ఫ్లాట్ నెం.107, సుచిత్ర, వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, పేట బషీరాబాద్-500067, ఫోన్:9603656830. **2) జొడు లింగమ్,** తండ్రి జొడు సత్తయ్య, వయస్సు:58 సం., వృత్తి:రైతు, ఇం.నెం.3-22/B, సేరిపల్లి, సాయి బాబా టెంపుల్ సమీపం, బందారం, దౌల్తాబాద్, సిద్దిపేట (జి.), పిన్:502247, ఫోన్:9121070468. **3) జొడు లక్ష్మి,** భర్త జొడు లింగమ్, వయస్సు:48 సం., వృత్తి:గృహిణి, ఇం.నెం.3-22/B, సాయి బాబా టెంపుల్ సమీపం, సేరిపల్లి, బందారం, దౌల్తాబాద్, మెదక్, పిన్:502247, ఫోన్:9133242443. **4) అకితి రాజ్ కిషోర్,** తండ్రి భూపతి రెడ్డి, వయస్సు:37 సం., వృత్తి:స్వయం ఉద్యోగి, ఇం.నెం.3-93, బ్రాహ్మణపల్లి, తడ్వాయి, టెంపుల్ సమీపం, నిజామాబాద్, పిన్:503111; వ్యాపారం: శ్రీ సాయి ఫాస్ట్ ఫుడ్ సెంటర్, నివాస చిరునామా వద్దే, ఫోన్:7416412333. | ఎన్‌పిఎ తేది : 10.05.2025<br>రావల్సిన బకాయి మొత్తం : రూ.27,75,318/- | డిమాండ్ నోటీసు తేది: 04.02.2026<br>రుణ మొత్తం : రూ.20,00,000/- |

**BSRBGTF2411140004: స్థిరాస్తి వివరణ : రాజు జొడు,** ఇం.నెం.1-4/52, గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ వైశాల్యం 1542.75 చ.అ., సర్వే నెం.340లో ఖాళీ స్థలంపై నిర్మించినది, విస్తీర్ణం **242.00 చ.గ.,** సేరిపల్లి బందారం గ్రామం, దౌల్తాబాద్ మండలం, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం. **సరిహద్దులు:** తూర్పు వైపు: రోడ్డు; పడమర వైపు: చిన్న లింగమ్ ఇల్లు; ఉత్తర వైపు: రోడ్డు; దక్షిణ వైపు: నండ కిస్టయ్య ఇల్లు.

...రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధ వారసులు

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేది నుండి **60 రోజులలోగా** భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులను (వర్తించినచో) ఈ నోటీసు ద్వారా కోరడమైనది, విఫలమైనచో ఈ నోటీసు తేది నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) కింద సెక్యూర్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13(13) కింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయరాదని రుణగ్రహీతను నిషేధించడమైనది.

**తేది : 14.03.2026** — **అధికృత అధికారి**
ప్రదేశం : సిద్దిపేట, నిజామాబాద్ & హైదరాబాద్ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

### నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి

# మోగిన ఎన్నికల నగారా

పశ్చిమ బెంగాల్‌లోని 294 స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 23న తొలి దశ, ఏప్రిల్ 29న రెండో దశ పోలింగ్ నిర్వహిస్తారు. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. ఇక అసోం (126), కేరళ (140), పుదుచ్చేరి (30) అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది.

ఎన్నికల షెడ్యూల్‌కు ముందు రాజకీయ పార్టీల నేతలతో, ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించి సలహాలు స్వీకరించామని జ్ఞానేశ్ కుమార్ వివరించారు. ఈ ఐదు ప్రాంతాల్లో మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, 2.18 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మే 4న జరిగే కౌంటింగ్‌తో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.




**ఎన్నికలు ఎక్కడ, ఎప్పుడు..!**

1. పశ్చిమ బెంగాల్ (మొత్తం స్థానాలు: 294) రాష్ట్రంలో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి.
తొలి దశ: (152 స్థానాలకు ఎన్నికలు)
నోటిఫికేషన్: మార్చి 30
నామినేషన్ల చివరి తేదీ: ఏప్రిల్ 6
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7
ఉపసంహరణ చివరి తేదీ: ఏప్రిల్ 9
పోలింగ్: ఏప్రిల్ 23
ఓట్ల లెక్కింపు మే 4
రెండో దశ: (142 స్థానాలకు ఎన్నికలు)
నోటిఫికేషన్: ఏప్రిల్ 2
నామినేషన్ల చివరి తేదీ: ఏప్రిల్ 9
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 10
ఉపసంహరణ చివరి తేదీ: ఏప్రిల్ 13
పోలింగ్: ఏప్రిల్ 29
ఓట్ల లెక్కింపు మే 4

2. తమిళనాడు (మొత్తం స్థానాలు: 234) ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.
నోటిఫికేషన్: మార్చి 30
నామినేషన్ల చివరి తేదీ: ఏప్రిల్ 6
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 ఉపసంహరణ చివరి తేదీ: ఏప్రిల్ 9
పోలింగ్: ఏప్రిల్ 23
ఓట్ల లెక్కింపు మే 4

3. కేరళ (మొత్తం స్థానాలు: 140) ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.
నోటిఫికేషన్: మార్చి 16
నామినేషన్ల చివరి తేదీ: మార్చి 23
నామినేషన్ల పరిశీలన: మార్చి 24
ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 26
పోలింగ్: ఏప్రిల్ 9
ఓట్ల లెక్కింపు మే 4

4. అసోం (మొత్తం స్థానాలు: 126) ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.
నోటిఫికేషన్: మార్చి 16
నామినేషన్ల చివరి తేదీ: మార్చి 23
నామినేషన్ల పరిశీలన: మార్చి 24
ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 26
పోలింగ్: ఏప్రిల్ 9
ఓట్ల లెక్కింపు మే 4

5. పుదుచ్చేరి (మొత్తం స్థానాలు: 30) ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.
నోటిఫికేషన్: మార్చి 16
నామినేషన్ల చివరి తేదీ: మార్చి 23
నామినేషన్ల పరిశీలన: మార్చి 24
ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 26
పోలింగ్: ఏప్రిల్ 9
ఓట్ల లెక్కింపు మే 4

## విజయ్‌కు బీజేపీ భారీ ఆఫర్

తమిళనాడు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ, టీవీకే మధ్య సీట్ల పంపకం చర్చలు తుదిదశకు చేరుకున్నాయని వర్గాలు వెల్లడించాయి. ఈ ఒప్పందం కుదిరితే రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక విజయ్ మాత్రం భవిష్యత్తులో ముఖ్యమంత్రి పదవిని లక్ష్యంగా పెట్టుకున్నారని సమాచారం. ఈ అంశం కూడా ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో ప్రధానంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్‌డీఏలోకి విజయ్ పార్టీని తీసుకురావడానికి బీజేపీ పలు మార్గాల్లో ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సమాచారం. విజయ్‌తో సంప్రదింపులు కొనసాగించేందుకు ఇతర రాష్ట్రానికి చెందిన ఒక డిప్యూటీ ముఖ్యమంత్రి కూడా మధ్యవర్తిగా పనిచేస్తున్నారని తెలుస్తోంది. తమిళనాడులో విజయ్‌కు భారీగానే అభిమానులు ఉన్నాయి. ఇదే ఇప్పుడు బీజేపీకీ కీలకంగా మారవచ్చని పార్టీ వ్యూహకర్తలు భావిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో కేవలం 2 శాతం ఓట్ల మార్పు కూడా ఫలితాన్ని ప్రభావితం చేయగలదని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. అయితే ఎన్‌డీఏతో పొత్తుపై విజయ్‌కు దగ్గరగా ఉన్న కొందరు సలహాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. స్వతంత్ర రాజకీయ ప్రత్యామ్నాయంగా ప్రజల ముందుకు వచ్చిన కొత్త పార్టీగా టీవీకే తన ప్రతిష్ఠను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. ప్రారంభ దశలోనే జాతీయ కూటమిలో చేరితే పార్టీ ఇమేజ్ దెబ్బతినే అవకాశం ఉందని భావిస్తున్నట్లుగా సమాచారం. ఇదిలా ఉండగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ టీవీకేతో పొత్తు కుదుర్చుకునే అవకాశం లేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి వెల్లడించారు. టీవీకేతో పొత్తు ఉంటుందని వస్తున్న వార్తలు కేవలం మీడియా ఊహాగానాలేనని తెలిపారు. ఇప్పటి వరకు ఆ పార్టీతో ఎలాంటి చర్చలు జరగలేదని, అలాంటప్పుడు ఎలా పొత్తు ఉంటుందని అన్నారు. ఇప్పటికే ఎన్‌డీఏతో పొత్తు ఉండదని టీవీకే స్పష్టం చేసింది. ఈ విషయమై జరుగుతున్న చర్చలు కేవలం ఊహాగానాలు మాత్రమే అని కొట్టిపారేసింది. అయినా పొత్తు సంబంధించిన వార్తలు వస్తూనే ఉండటం గమనార్హం. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టీవీకే ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించింది. పార్టీకి వచ్చిన దరఖాస్తుల్లో నుంచి సుమారు 60 మందిని విజయ్ ఇంటర్వ్యూ చేసి కొన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. అయితే కూటమి ఏర్పడితే ఆ సీట్లలో కొన్ని మిత్రపక్షాలకు ఇవ్వాల్సి వస్తుందా అనే అంశంపై కూడా జిల్లా నాయకుల అభిప్రాయాలు తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్‌డీఏ సీట్ల కేటాయింపుపై చర్చలను ఇంకా ప్రారంభించ లేదు. ఇక అధికార డీఎంకే నేతృత్వంలోని కూటమిలో భాగమైన 21 పార్టీలతో సీట్ల కేటాయింపులపై చర్చలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పొత్తులో భాగంగా మిత్రపక్షం కాంగ్రెస్‌కు డీఎంకే 28 సీట్లు కేటాయించింది.



## బెంగాల్‌పైనే అందరి చూపు!

మూడుసార్లు అధికారంలో ఉన్నప్పుడు ఏర్పడే ప్రభుత్వ వ్యతిరేక, ఉపాధ్యాయ కుంభకోణం వంటివి మమతకు ప్రతికూలంశాలుగా ఉన్నాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పోటీ చేసినా ఒక్క సీటు కూడా దక్కించుకోలేదు. దీంతో ఈసారీ తృణమూల్ వర్సెస్ భాజపాగానే ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 294 స్థానాలకు గానూ ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దఫాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. 2021లో మాత్రం 8 దఫాల్లో ఎన్నికలు నిర్వహించారు.

## హ్యాట్రిక్‌పై బీజేపీ కన్ను

ఇటీవలే రూ.4500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. మరోవైపు గౌరవ్ గొగోయ్ నేతృత్వంలోని కాంగ్రెస్ నిరుద్యోగం, సీఏఏ వంటి అంశాలతో ప్రజల మద్దతు కోరుతోంది. 126 స్థానాలకు ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## బైక్ పొగకు ఊపిరాడక తాత, ముగ్గురు చిన్నారుల మృతి

మొదటి పేజీ తరువాయి

మురళి తండ్రి రామచంద్రయ్య, కుమారుడు కార్తీక్, కవల కుమార్తెలు చరిత, చందన కింద గదిలో నిద్రిస్తుండగా.. మురళి, అతడి భార్య రేవతి పైగదిలో పడుకున్నారు. ఇల్లు ఇరుకుగా ఉండి, గాలి సరిగా ఆడే వీలు లేకపోవడంతో బైక్ నుంచి వెలువడిన పొగ గది మొత్తం వ్యాపించింది. ఈ పొగను పీల్చడంతో ఊపిరాడక తాత, మనవడు, మనవరాళ్లు నిద్రలోనే ప్రాణాలు విడిచారు. పైగదిలో ఉండటంతో మురళి, రేవతి దంపతులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. కళ్లముందే కన్నబిడ్డలు, తండ్రి విగతజీవులుగా పడి ఉండటంతో వారి రోదనలు మిన్నంటాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.300 కోట్ల పెట్టుబడులు

"లైఫ్ సైన్సెస్, స్పెషాలిటీ కెమికల్స్ రంగాల్లో తెలంగాణ ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతోంది. కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్, కెమ్ తత్వల భాగస్వామ్యం అంతర్జాతీయ కంపెనీలకు రాష్ట్రంపై ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ పెట్టుబడి ద్వారా అధునాతన కెమిస్ట్రీ, మెటీరియల్స్ రంగాల్లో రాష్ట్ర సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఈ అత్యాధునిక తయారీ కేంద్రంలో ఐసోటోప్ లేబుల్డ్ కాంపౌండ్స్ ఉత్పత్తి అవుతాయి. ప్రాజెక్టు పూర్తి అయితే దేశం వీటి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోగలుగుతుంది. ఔషధ పరిశోధనలు, జీవక్రియపై అధ్యయనాలు, రోగ నిర్ధారణ పరీక్షలు, ఆధునిక ఎలక్ట్రానిక్స్, ఆర్గానిక్ ఎలక్ట్రో ల్యూమినిసెంట్ మెటీరియల్స్, సెమీకండక్టర్ రంగాల్లో ఇవి విస్తృతంగా ఉపయోగపడతాయి.

పరిశ్రమకు ఇక్కడ నెలకొని ఉన్న అనుకూల వాతావరణం, నైపుణ్యం కలిగిన శాస్త్రవేత్తలు, అత్యున్నత మౌలిక సదుపాయాలు, మెరుగైన ప్రభుత్వ విధానాల కారణంగా జినోమ్ వ్యాలీలో పెట్టుబడి పెట్టాలని కంపెనీలు నిర్ణయించుకున్నాయి" అని శ్రీధర్ బాబు వివరించారు. కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్‌తో భాగస్వామ్యం ద్వారా తెలంగాణలో ప్రపంచ స్థాయి తయారీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయగలమని కెమ్ తత్వ చిరల్ సొల్యూషన్స్ సీఈఓ డా. విశాల్ రాజ్‌పుత్ తెలిపారు. సమావేశంలో కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్ సీఈఓ క్లిఫ్ కాల్డ్‌వెల్, తెలంగాణా లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్నారు

### దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే ఏఐ సదస్సు వద్ద కాంగ్రెస్ నిరసన: అమిత్ షా

**న్యూఢిల్లీ, మార్చి 15 (నినాదం)**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత దేశాన్ని, దాని ప్రజాస్వామ్యాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు. ఇటీవలె దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సు వద్ద కాంగ్రెస్ యువజన విభాగం నేతలు చొక్కాలు లేకుండా నిరసనకు దిగిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అది వ్యక్తిగత రాజకీయాలు చేసుకునే ప్రదేశం కాదని హితవు పలికారు. విపక్షాలకు నిరసన తెలిపే హక్కు తప్పకుండా ఉంటుందని, కానీ ఏఐ సదస్సులాంటి చోట నిరసన తెలపడం సరికాదన్నారు. బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్రమోదీలను వ్యతిరేకించే క్రమంలో, చివరకు భారతదేశాన్ని కూడా వ్యతిరేకించడాన్ని రాహుల్ గాంధీ మొదలుపెట్టారని అమిత్‌షా విమర్శించారు. ఆదివారం అసోంలోని గువహటిలో జరిగిన బహిరంగ సభ వేదికగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**సత్తా ఉంటే బీజేపీని ఢీకొనండి**

నిజంగా సత్తాయే ఉంటే నేరుగా ప్రజాక్షేత్రంలో బీజేపీని ఢీకొనాలని కాంగ్రెస్ పార్టీకి అమిత్‌షా సవాల్ విసిరారు. ఏఐ సదస్సు లాంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల వద్ద నిరసనలకు దిగుతూ భారతీయ యువతకు అవకాశాలను కాంగ్రెస్ తగ్గిస్తోందన్నారు. అనవసరమైన చోట్ల ప్రతాపాన్ని చూపిస్తున్న రాహుల్ గాంధీ, పార్లమెంటు నుంచి మాత్రం పారిపోతున్నారని కేంద్ర హోంమంత్రి విమర్శించారు. ఇలా చేస్తున్నందుకు భారత ప్రజలు రాహుల్‌ను క్షమించరన్నారు.



**ఆరోగ్య రంగంలో అసోం స్వయం సమృద్ధి**

"అసోంను ఆరోగ్య రంగంలో వికసిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం హిమంత బిస్వ శర్మ చాలా శ్రమిస్తున్నారు. ఆయన శ్రమ వల్లే ఇప్పుడు అసోం ఆరోగ్య రంగంలో స్వయం సమృద్ధిని సాధించింది. అసోం ప్రజలు మెరుగైన వైద్యం కోసం రాష్ట్రం దాటి వెళ్లకుండా స్థానికంగానే వైద్య వసతులను కల్పించాలనేది తన లక్ష్యమని సీఎం హిమంత నాతో చెప్పారు. బంగాల్, ఈశాన్య రాష్ట్రాల పేద రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించే స్థాయికి అసోంను తీసుకెళ్లాలనే విజన్‌తో హిమంత ఉన్నారు. గతంలో అసోం ప్రజలు క్యాన్సర్ చికిత్స కోసం చెన్నై, ముంబయి, కర్ణాటక, దిల్లీలకు వెళ్లేవారు. కానీ ఇప్పుడు సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ఆ చికిత్సను పొందుతున్నారు" అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలిపారు. గువహటిలో కొత్తగా నిర్మించిన ప్రాగ్‌జ్యోతిష్‌పూర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌ను అమిత్‌షా ఈసందర్భంగా ప్రారంభించారు. గోలాఘాట్, తీన్‌సుకియా క్యాన్సర్ సెంటర్లను హోంమంత్రి ప్రారంభించారు. దిఫూ, జోర్హాట్, బార్పేటలలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్స్ నిర్మాణ పనులకు అమిత్‌షా వర్చువల్‌గా పునాది రాయి వేశారు. గువహటిలోని సిక్స్ మైల్ ఏరియాలో స్వాస్థ్య భవన్, అభయపురి జిల్లా ఆస్పత్రి నిర్మాణ పనులకు కేంద్ర హోంమంత్రి పునాది రాయి వేశారు.

## కాన్షీరామ్‌కు 'భారతరత్న' ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించిందని, ఆ హామీలను సమాజంలో అట్టడుగున ఉన్నవారికి అందించేందుకు కాన్షీరామ్ తన జీవితాన్ని అంకితం చేశారని రాహుల్ గుర్తుచేశారు. ఇటీవల లక్నోలో జరిగిన 'సామాజిక్ పరివర్తన్ దివస్' కార్యక్రమంలోనూ ఈ డిమాండ్‌కు బలమైన మద్దతు లభించిందని ప్రధానికి రాసిన లేఖలో ప్రస్తావించారు. 2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, కాంగ్రెస్ ఈ అంశాన్ని లేవనెత్తడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవమని, ఆయనను సాధికారతకు చిహ్నంగా భావించే కోట్లాది మంది ఆకాంక్షలను నెరవేర్చినట్టు అవుతుందని రాహుల్ తన లేఖను ముగించారు. అయితే, రాహుల్ డిమాండ్‌పై బీఎస్పీ అధినేత్రి మాయావతి విమర్శలు గుప్పించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వంటి దళిత ఐకాన్‌ల గుర్తింపు విషయంలో కాంగ్రెస్ పార్టీ గత రికార్డును ఆమె ప్రశ్నించారు.

## దుబాయ్ ఎయిర్‌పోర్ట్ మూత

అమెరికా-ఇజ్రాయెల్ కూటమి, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరుకున్నాయి. ఆదివారం ఉదయం ఇరాన్ జరిపిన క్షిపణి దాడులతో దుబాయ్, కువైట్ నగరాలు దద్దరిల్లాయి. దుబాయ్‌లోని ప్రధాన ఆర్థిక కేంద్రాలు, మెరీనా, అల్ సుఫూహ్ వంటి నివాస ప్రాంతాలలో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. దుబాయ్ ఎయిర్‌పోర్టు సమీపంలో క్షిపణి శకలాలు పడటంతో విమాన రాకపోకలకు అంతరాయం కలిగింది. భద్రతా కారణాల దృష్ట్యా దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై కూడా ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. విమానాశ్రయంలోని ఇంధన ట్యాంకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ దాడిలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. క్షిపణి శకలాలు పడటంతో విమానాశ్రయ రన్ వే దెబ్బతిన్నట్లు సమాచారం. కువైట్‌లోని అహ్మద్ అల్-జాబర్ ఎయిర్ బేస్‌పై కూడా డ్రోన్ల దాడి జరిగినట్లు కువైట్ రక్షణ శాఖ ధృవీకరించింది. ఈ దాడుల్లో పలువురు కువైట్ సైనికులు గాయపడ్డారు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ ఈ దాడులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తన గగనతలంలోకి దూసుకొచ్చిన 9 బాలిస్టిక్ క్షిపణులను, 33 డ్రోన్లను విజయవంతంగా అడ్డుకున్నట్లు ప్రకటించింది. అయితే, క్షిపణి శకలాలు దుబాయ్‌లోని బుర్జ్ అల్ అరబ్ వంటి ప్రముఖ కట్టడాల సమీపంలో పడటంతో స్వల్ప నష్టం వాటిల్లింది. ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా జరిపిన బాంబు దాడులకు ప్రతీకారంగానే ఈ దాడులు చేస్తున్నట్లు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్ జీసీ) ప్రకటించాయి. ఈ యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాల గగనతలం మూసివేయడంతో వేలాది మంది ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే చిక్కుకుపోయారు.



## 22న రైతు భరోసా

ఒక ఎకరం వరకు రైతు భరోసా కింద రూ.3,590 కోట్ల నిధులు విడుదల చేయనున్నారు. రెండో విడతగా మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్ల నిధులు, మొత్తం మూడు విడతల్లో రైతుల ఖాతాల్లోకి రూ.9 వేల కోట్లు విడుదల చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోపు మూడో విడతగా మొత్తం రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. రైతు భరోసా నిధుల విడుదలపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో రేవంత్ రెడ్డి చర్చించారు.

రైతులకు పీఎం కిసాన్ నిధులు విడుదల : దేశవ్యాప్తంగా అర్హులైన 9.3 కోట్లకు పైగా రైతులకు పీఎం కిసాన్ పథకం కింద 22వ విడత నిధులను ఇటీవల విడుదల చేశారు పీఎం నరేంద్ర మోదీ. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా పంట సాయం కింద అర్హులైన లబ్ధిదారులకు కేంద్రం నిధులు విడుదల చేసింది. 5 ఎకరాల్లోపు ఉన్న చిన్న, సన్నకారు రైతులకు సంవత్సరానికి రూ.6,000 చొప్పున మూడు విడతల్లో పెట్టుబడి సాయం అందజేస్తోంది. తాజాగా వచ్చే ఖరీఫ్ కోసం తొలి విడత విడుదల చేయగా రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయి.

# విజయవంతంగా ముగిసిన 8వ అంతర్జాతీయ స్టెమ్ సెల్ సదస్సు

**దేశ విదేశాల నుంచి వచ్చిన**
**ఆర్థోపెడిక్ సర్జన్లు, రీజనరేటివ్ మెడిసిన్ నిపుణులు**

**హైదరాబాద్, మార్చి 15 (నినాదం):** స్టెమ్ సెల్ పరిశోధన మరియు రీజనరేటివ్ మెడిసిన్ రంగాలలో అధునాతన పురోగతులపై చర్చించేందుకు నిర్వహించిన ప్రతిష్టాత్మక 8వ అంతర్జాతీయ స్టెమ్ సెల్ కాన్ఫరెన్స్- ISCSGCON 2026 హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిసింది. ఇండియన్ స్టెమ్ సెల్ స్టడీ గ్రూప్ మరియు యశోద హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు మార్చి 14 మరియు 15, 2026 తేదీలలో హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో నిర్వహించబడింది. ఈ అంతర్జాతీయ సదస్సులో భారతదేశం సహా అమెరికా, ఇండోనేషియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాల నుండి 50 మందికి పైగా ప్రముఖ శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు మరియు పరిశోధకులు పాల్గొని రీజనరేటివ్ మెడిసిన్ మరియు స్టెమ్ సెల్ సైన్స్ రంగాలలో జరిగిన అధునాతన పరిశోధనలు మరియు క్లినికల్ వినియోగాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సదస్సు రెండవ రోజు నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి యశోద హాస్పిటల్స్ డైరెక్టర్, మెడికల్ సర్వీస్, డాక్టర్. ఎ. లింగయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదస్సులో ముఖ్య ఆకర్షణగా అత్యాధునిక రీజనరేటివ్ చికిత్సా విధానాలపై లైవ్ సర్జికల్ ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. ఈ ప్రదర్శనల ద్వారా వైద్యులు, పరిశోధకులు మరియు వైద్య విద్యార్థులు అత్యాధునిక వైద్య విధానాలను మరియు చికిత్సా పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం పొందారు. ఈ సందర్భంగా ఉస్మానియా మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ మరియు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్. పి. ఎల్. శ్రీనివాస్ మాట్లాడుతూ..








ISCSGCON 2026 అంతర్జాతీయ స్థాయిలో శాస్త్రవేత్తలు, వైద్యులు మరియు పరిశోధకులు ఒకే వేదికపై కలుసుకుని స్టెమ్ సెల్ పరిశోధన మరియు రీజనరేటివ్ మెడిసిన్ అభివృద్ధిపై చర్చించేందుకు ఒక గొప్ప వేదికగా నిలిచింది. ఇలాంటి వేదికలు శాస్త్రీయ ఆవిష్కరణలను వేగవంతం చేయడంలో మరియు వాటిని రోగులకు ఉపయోగపడే చికిత్సలుగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని తెలిపారు. యశోద హాస్పిటల్స్, మలక్‌పేట్ సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, "ఈ సదస్సులో ఆర్థోపెడిక్స్, ఆప్తాల్మాలజీ మరియు సెల్యులార్ థెరప్యూటిక్స్ వంటి విభాగాలలో రీజనరేటివ్ మెడిసిన్ వినియోగం విస్తరిస్తున్న విధానంపై అర్థవంతమైన చర్చలు జరిగాయి. ప్రపంచ నిపుణుల పాల్గొనడం ఈ సదస్సుకు మరింత శాస్త్రీయ విలువను చేకూర్చింది" అని తెలిపారు. యశోద హాస్పిటల్స్, మలక్‌పేట్ కో–ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్. ఎ. ఎస్. పి. వి. ఎస్. సాకేత్ మాట్లాడుతూ, "లైవ్ డెమాన్‌స్ట్రేషన్స్ మరియు ఇంటరాక్టివ్ అకాడమిక్ సెషన్స్ ద్వారా పాల్గొన్న వారికి అత్యాధునిక రీజనరేటివ్ చికిత్సా విధానాలపై ప్రాయోగిక అవగాహన లభించింది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో రోగుల చికిత్సా ఫలితాలను మెరుగుపరచడంలో మరియు ఆధునిక వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలకు దోహదపడతాయి" అని తెలిపారు. ఇలాంటి అంతర్జాతీయ శాస్త్రీయ సదస్సులు హైదరాబాద్ ను ఆధునిక బయోమెడికల్ పరిశోధన, వైద్య ఆవిష్కరణలు మరియు రీజనరేటివ్ మెడిసిన్ రంగాలలో ఒక ముఖ్య కేంద్రంగా మరింత బలోపేతం చేస్తాయని నిర్వాహకులు తెలిపారు.



# రెక్కలు విప్పుతున్న రేషన్‌బియ్యం దందా.?

**మరిపెడలో జోరుగా**
**అక్రమ బియ్యం దందా...!**
**అధికారులకు తెలిసినా..**
**పట్టించుకోవడం లేదనే ఆరోపణలు**
**పేదోడి బియ్యం పక్కదారి**

**డోర్నకల్ /మరిపెడ, మార్చి 15 (నినాదం):** మరిపెడ మండలం ఖమ్మం, సూర్యాపేట, మహబూబాద్ జిల్లాకు సెంటర్ కావడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం పత్తి నెల ఒక వ్యక్తికి ఆరు కిలోల చొప్పున రేషన్ బియ్యం ఉచితంగా అందిస్తుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుగా ఉన్నప్పటికీ రేషన్ కార్డును పొందిన కొందరు స్వార్ధపరుల కారణంగా రేషన్ బియ్యం ఆక్రమ వ్యాపారం జరుగుతూనే ఉన్నప్పటికీ, అధికా రులు మాత్రం మాకేమీ పట్టవంటూ చూస్తూ ఊరుకుంటున్నారు. ఫ్రీగా వస్తున్న రేషన్ బియ్యం కాబట్టి కిలో బియ్యానికి 10 నుండి 15 రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు.ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు గ్రామాలలో గుట్టుచప్పుడు కాకుండా రేషన్ బియ్యాన్ని సేకరించేందుకు ప్రత్యేకంగా అక్కక్కడా కొందరు కూలీలను ఏర్పాటు చేసుకొని దంద కొనసాగిస్తున్నారు.మరిపెడ మండలం చుట్టుపక్కల తండాలు, గ్రామాల నుండి రేషన్ బియ్యాన్ని ద్విచక్ర వాహనంపై దర్జాగా తరలిస్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం,కాకరవాయి గ్రామాల నుండి అక్రమ బియ్యం దందాదారులు నేరుగా మరిపెడ లోని రేషన్ బియ్యాన్ని తరలించుకో పోతున్న అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ద్విచక్ర వాహనంపై రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఫోటోతో సహా వార్త రాసిన అధికారులు మాత్రం ఏమీ తెలియనట్లుగా వ్యవహరి స్తున్నారు. ఆ అక్రమ వ్యాపారులు ఎవరి అండ దండాలు చూసుకునో అంత దర్జాగా రేషన్ బియ్యాన్ని తరలించుకు పోతుంటే, అధికార యంత్రంగా మాత్రం వారిని పట్టుకోవడంలో విఫలమవు తున్నారు. ఏది ఏమైనాప్పటికీ పేదోడు బియ్యం... పక్కదారి పట్టడం మాత్రం ఆగడం లేదు..

**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
IKF Home Finance
ఫీనిక్స్-టవర్ 3 చే ఈక్వినాక్స్, 10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లూంబిని అవెన్యూ, రాయిదుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500081

**స్థిరాస్తి కొరకు స్వాధీనత ప్రకటన (అనుబంధము-4) రూల్ 8(1))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపైన ఐకెఎఫ్‌గా పిలువబడుతుంది)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు నోటీసులో తెలిపిన మొత్తం మరియు దానిమీద వడ్డీ సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలు (దిగువ తెలిపిన పేర్లు) గా ఉన్న మిమ్మల్ని కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున దిగువ సంతకముదారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకున్నారని దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు మరియు సాధారణప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తితో వ్యవహరించరాదని, సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైన దిగువ తెలిపిన మొత్తానికి మరియు దానిమీద వడ్డీకి **"ఐకెఎఫ్"** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా పైన పేర్కొన్న ఋణగ్రహీతలను మరియు సాధారణప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

| క్ర. సం. | ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు/ఋణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | ఋణ ఖాతా నెం. LXMDK03924-250014870 and LXMDK03424-250015576 1. శ్రీ/శ్రీమతి బేర్ల పద్మ 2. శ్రీ/శ్రీమతి బేర్ల సత్తయ్య నివాసం: ఇంటి నెం. 1-5, చిట్కుల్, పోస్ట్ చికుల్ కోవిడిపల్లి, మెదక్, మెదక్, తెలంగాణ, ఇండియా ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 1- 5, చిట్కుల్, పోస్ట్ చికుల్, కోవిడిపల్లి, మెదక్-502270. | మెదక్ జిల్లా, చిల్పేచెడ్ మం॥, చిట్కుల్ గ్రా॥ వద్ద 203.22 చ॥గ॥ల విస్తీర్ణములో 1109 చ॥అ॥ల ఆర్‌సిసి ఏరియాతో నిర్మించబడిన ఇంటి నెం. 1-5 (పిటిఐఎన్ నెం. 320644800008) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** బేర్ల రాఘవులు ఇల్లు, **దక్షిణం:** జి.పి రోడ్డు, **తూర్పు:** బేర్ల కిష్టయ్య ఇల్లు, పడమర: బేర్ల మొగులయ్య ఇల్లు. | LXMDK03924- 250014870 కు గాను రూ. 7,15,710/- (రూపాయలు ఏడు లక్షల పదిహేను వేల ఏడు వందల పది మాత్రమే) మరియు LXMDK03424-250015576 కు గాను రూ. 7,95,059/- (రూపాయలు ఏడు లక్షల తొంభై ఐదు వేల యాభై తొమ్మిది మాత్రమే). | 12.03.2026 |

ప్రదేశం: మెదక్, తెలంగాణ
తేది: 12.03.2026

సం/-
అధీకృత అధికారి
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, అరమ్ Q Parc, Gen 4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన ఋణ(గ్రహీతలు/సహ-ఋణ(గ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారిలో విలీనమైనారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చినారు**) నుండి ఆర్థిక సహాయమును వినియోగించుకున్నారు. సదరు ఋణ(గ్రహీతలు/హామీదారులు పొందిన ఋణ సహాయముపై అసలు మరియు వడ్డీ మొత్తములను గడువు తేదీలోగా తిరిగి చెల్లించటంలో విఫలమైనారు. కావున సదరు ఖాతాను RBI మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తిగా వర్గీకరించినారు. అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసులను జారీ చేసి ఋణ(గ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** బకాయి మొత్తము మరియు అనుషంగిక ఖర్చులతో చెల్లించవలసిందిగా కోరడమైనది. సదరు నోటీసులు వారి ఆఖరిగా తెలిసిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినందున వాటిని బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా ఋణ(గ్రహీతలను కోరడమైనది.

| ఋణ(గ్రహీత(లు)/ సహ-ఋణ(గ్రహీత(లు)/ హామీదారుల పేరు | | |
|---|---|---|
| 1) **జీవిత బుడుమాల @ బొడుమాల జీవిత,** భర్త యాదగిరి బుడుమాల, తండ్రి జగత్, వయస్సు:37 సం., వృత్తి:స్వయం ఉద్యోగి, చి.I: ఇం.నెం.1-35, జాల్పల్లి, బాలాపూర్, మమిడిపల్లె, రంగారెడ్డి-500005; చి.II: ఇం.నెం.2-253, 3వ అంతస్తు, జాల్పల్లి, మునిసిపల్ ఆఫీస్ పాత రోడ్ సమీపం, బాలాపూర్, రంగారెడ్డి-500005, ఫోన్:9959233358. 2) **బుడుమాల యాదగిరి,** తండ్రి బుడుమాల పెంతయ్య, వయస్సు:46 సం., వృత్తి:స్వయం ఉద్యోగి, చి.I: ఇం.నెం.1-35, జాల్పల్లి, బాలాపూర్, మమిడిపల్లె, రంగారెడ్డి-500005; చి.II: ఇం.నెం.2-253, 3వ అంతస్తు, జాల్పల్లి, మునిసిపల్ ఆఫీస్ పాత రోడ్ సమీపం, బాలాపూర్, రంగారెడ్డి-500005, ఫోన్:9963502222. 3) **జామా నర్సింగ్ రావు,** తండ్రి జామా బలయ్య, వయస్సు:43 సం., వృత్తి:స్వయం ఉద్యోగి, ఇం.నెం.1-48, జాల్పల్లి, బాలాపూర్, మమిడిపల్లె, రంగారెడ్డి-500005, ఫోన్:9491288487. | ఎన్‌పిఎ తేది : 07.11.2025<br>రావల్సిన బకాయి మొత్తం : రూ.22,70,245/- | డిమాండ్ నోటీసు తేది: 04.02.2026<br>ఋణ మొత్తం : రూ.20,00,000/- |

**BLAPRTF2503280009: స్థిరాస్తి వివరణ : జీవిత బుడుమాల @ బొడుమాల జీవిత,** నివాస ఇల్లు నెం.1-37, అసెస్‌మెంట్ నెం.1194000040, విస్తీర్ణం 140 చ.గ. లేదా 117.05 చ.మీ., ప్లింత్ వైశాల్యం 100 చ.అ. A.C.C. షీట్లతో, జాల్పల్లి గ్రామం, బాలాపూర్ మండలం, జాల్పల్లి మునిసిపాలిటీ పరిధిలో, రంగారెడ్డి జిల్లా. **సరిహద్దులు:** తూర్పు వైపు: 20 అడుగుల వెడల్పు రోడ్డు; పడమర వైపు: 15 అడుగుల వెడల్పు రోడ్డు; ఉత్తర వైపు: ఇల్లు నెం.1-35; దక్షిణ వైపు: ఇల్లు నెం.1-37/1.

...ఋణ(గ్రహీతలు/ సహ-ఋణ(గ్రహీతలు/ హామీదారులు/ చట్టబద్ధ వారసులు

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై ఋణ(గ్రహీతలను, సహ-ఋణ(గ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులను (వర్తించినచో) ఈ నోటీసు ద్వారా కోరడమైనది, విఫలమైనచో ఈ నోటీసు తేది నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) కింద సెక్యూర్ ఆస్తుల స్వాధీనతో కలుపుకొని సెక్యూర్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకోబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13(13) కింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయరాదని ఋణ(గ్రహీతను నిషేధించడమైనది.

తేది : 14.03.2026
ప్రదేశం : రంగారెడ్డి

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# మల్లన్న స్వామి ఆశీస్సులు... ప్రజలందరిపై ఉండాలి

**• జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య**

**జవహర్‌నగర్, మార్చి 15 (నినాదం):** మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, భక్తి మార్గమే... ముక్తి మార్గమని శాంతియుత వాతావరణానికి అవి చిహ్నాలని జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ బాలాజీ నగర్ లో శ్రీశ్రీశ్రీ వరాల మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవాన్ని శ్రీ మల్లన్న యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ మేకల కావ్య హాజరై మాట్లాడుతూ బాలాజీ నగర్ మల్లన్న స్వామి కి గొప్ప చరిత్ర ఉన్నదని భక్తుల కోరికలు తీర్చే మహిమాన్వితుడన్నారు. అనంతరం మల్లన్న స్వామి కళ్యాణోత్సవాన్ని భక్తుల మధ్యన వేడుకగా సాగింది. మల్లన్న స్వామి మహిమలు అనేకమని ఆ స్వామి దయ జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మేకల అయ్యప్ప, ఉద్యమకారుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు భార్గవరాం,మాజీ కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణి, లావణ్య సతీష్ గౌడ్, నాయకులు ప్రసాద్ గౌడ్, అశోక్, నరసింహ, కృష్ణ, సత్యనారాయణ, యాదవ సంఘం సభ్యులు, భక్తులు, కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ధర్మసమాజ్ పార్టీ జెండా ఆవిష్కరణ



**కొడంగల్,మార్చి 15 (నినాదం):** ధర్మం సమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని చిల్ముల్ మైలారం గ్రామంలో ధర్మసమాజ్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ విధివిధానాలు,ప్రజల పక్షాన పార్టీ చేస్తున్న పోరాటాలు, పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ పోరాట శైలిని, గుర్తుకు చేసుకున్నారు.యువకులు, విద్యావంతులు ధర్మసమాజ్ పార్టీ లో కి రావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు నిఖిల్ మహారాజ్, గ్రామ అధ్యక్షుడు విష్ణు మహారాజ్, బిసి ఎస్సీ ఎస్టీ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకట్రాములు మహారాజ్, నరేష్ మహారాజ్,తిరుమల్ మహారాజ్, క్రిష్ణ మహారాజ్, శ్రీకాంత్ మహారాజ్,పాండు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార సాధకుడు కాన్షిరాం

**వెంకట్రాములు మహారాజ్**



**కొడంగల్, మార్చి 15 (నినాదం):** పీడిత ప్రజలు రాజ్యాధికారం చేపట్టినప్పుడే సమానత్వం వస్తుందనీ, దానికి ఎస్సీ ఎస్టీ బీసీ లు ఏకమైతేనే రాజ్యాధికారం దక్కుతుందని, సైకిల్ మీద ఊరూరు తిరుగుతూ బహుజనులను చైతన్యం చేసి,బిఎస్పి పార్టీ ఏర్పాటు చేసి,బహుజనులకు రాజ్యాధికారం అందించిన బహుజన రాజ్యాధికార సాధకుడు కాన్షిరాం అని బిసి,ఎస్సీ ఎస్టీ జేఏసీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకట్రాములు మహారాజ్ అన్నారు.కాన్షిరాం జయంతి సందర్భంగా కొడంగల్ లోని అంబేద్కర్ కూడలిలో కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు తో నివాళు లర్పించారు.జై కాన్షిరాం,అమర్ హై కాన్షిరాం అంటూ నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నిఖిల్ మహారాజ్, నరేష్ మహారాజ్,కృష్ణ మహారాజ్ పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**అల్వాల్, మార్చి 15( నినాదం):** మచ్చ బొల్లారం డివిజన్ లక్ష్మీ ఎంక్లేవ్ స్రవంతి ఎంక్లేవ్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు.లక్ష్మీ ఎన్క్లేవ్ లో తమ కాలనీలో పెండింగ్లో ఉన్న పలు సమస్యలపై ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రాజేందర్ యాదవ్, రాజేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, కే సురేష్, శ్రీనివాస్ ,శ్రీనివాసులు, ప్రశాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, స్రవంతి కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి ,ఆగం రెడ్డి, సురేందర్ రెడ్డి, కరుణాకర్, శ్రీనివాస్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి, నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లడ్డు రెడ్డి ,స్వామి, దేవేందర్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## సరూర్‌నగర్ విఎం హోమ్ మజీద్‌లో రంజాన్ తోఫాల పంపిణీ




**ఎల్ బినగర్, నినాదం :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని సరూర్నగర్ వి ఎం హోమ్ మజీద్ అధ్యక్షులు మహమ్మద్ జైనాలోద్దీన్ అన్నారు. ఆదివారం రంజాన్ పండుగ సందర్భంగా సరూర్నగర్ వి ఎం హోమ్ మజీద్ ఈ మోత్య నిజామత్ జంగ్ లో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు మహమ్మద్ జైనాలోద్దీన్ రంజాన్ తోఫాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్‌లు మహమ్మద్ ఇస్తియక్ గుల్నాని, మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ సమీ ఉద్దీన్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ కాజా మొయినుద్దీన్, జాయింట్ సెక్రెటరీ లు అల్తాఫుద్దీన్, మహమ్మద్ జియావుద్దీన్ ఉబైద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ రఫీ, మహమ్మద్ అజార్ అహ్మద్,, జకార్ హుస్సేన్ అడ్వైజరీ కమిటీ మెంబర్ పాల్గొన్నారు.

## అత్తాపూర్‌లో ప్రభుత్వ భూమి స్వాధీనం

**హైడ్రా అధికారుల మెరుపు దాడి**



**రాజేంద్రనగర్, మార్చి 15 (నినాదం):** అత్తాపూర్ పరిధిలోని శివాలయం సమీపంలో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. ఆదివారం భారీ పోలీస్ బందోబస్తు నడుమ ఈ ఆపరేషన్ నిర్వహించారు. భూమి సర్వే 354/1 354/2. స్థలం సుమారు రెండు ఎకరాలు సదరు స్థలంలో ఉన్న ఆక్రమణలను తొలగించి, భూమిని తమ ఆధీనంలోకి తీసుకుంటున్నట్లు అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో , ఆర్ డి ఓ, వెంకటరెడ్డి, డీసీపీ శ్రీనివాస్, రాజేందర్ నగర్ తాసిల్దార్ రాములు, అత్తాపూర్, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డు నిర్మాణం



**చేవెళ్ల, మార్చి 15 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఒకటో వార్డ్ కౌన్సిలర్ దూత మల్లేష్ ప్రజా అవసరాల నిమిత్తం మట్టి రోడ్డు నిర్మించారు.చెవెళ్ల మున్సిపల్ పరిధి 1వ వార్డు కౌన్సిలర్ దూత మల్లేష్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు సొంత నిధులు దాదాపు రూ.4 లక్షలు ఖర్చు చేసి మొండివాగు నుండి ఊరెళ్ళ వెళ్లేందుకు మట్టి రోడ్డును వేయించారు. ఆదివారం రోడ్డుపై మట్టిని పోయించి చదును చేయించారు. దీంతో స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం అయ్యాయి. వార్డు ప్రజలు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎండీ రఫీక్, నహీం, ఖదీర్, అఫ్జల్, దూత శ్రీశైలం, దాదే సాబ్, జంగీర్, నవాజ్, తజముల్, శేఖర్, ఎజాస్, ఖలీల్, యూసుఫ్అలీ, నసీం పాషా, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# చెత్తను దూరం చేద్దాం.. పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం

**కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత**




**జవహర్‌నగర్, మార్చి 15 (నినాదం):** చెత్తను దూరం చేసి పరిసరాలను పరిశుభ్రంగా మార్చుకుందామని పచ్చదనమే లక్ష్యంగా ముందుకు సాగుదామని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కీసర సర్కిల్ జవహర్ నగర్ లో డిప్యూటీ కమిషనర్ వసంత ఆధ్వర్యంలో ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ చెత్త వ్యర్థాలతో ప్రమాదకరమని ఇంట్లో పాత వస్తువులు ఉంచరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది స్రవంతి, ఎల్లమ్మ, సందీప్, చంద్ర, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్ అందజేత



**చేగుంట, మార్చి 15 (నినాదం) :** చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్గా పని చేస్తూ జీవించే మెండ స్వామి (40) శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా పాలసీ తీసుకున్నారు.తీసుకున్న 06 నెలలకు ఆరోగ్యం బాగాలేక మరణించాడు. కంపెనీ నుండి 5,41,000 రూపాయిల బీమా చెక్కును .నామిని అయిన తన భార్య మెండే రానికి ఆదివారం 5లక్షల 41వేలు రూపాయలు చెక్కును చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి, సర్పంచ్ శ్రీధర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఇన్సూరెన్స్ కలిగి ఉండడం తమ బాధ్యతగా భావించి, సరైన బీమా కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ స్వామి వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ రవి, డీజీఎం సురేష్ , ఆర్ ఎం శ్రీనివాస్, డివో నరసింహులు, ఏజెంటు కోటగిరి ప్రశాంత్, బ్రాంచ్ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ ఇన్స్పెక్టర్‌గా సైదులు బాధ్యతల స్వీకరణ



**జవహర్‌నగర్, మార్చి 15 (నినాదం):** జవహర్ నగర్ నూతన ఇన్స్పెక్టర్ గా ఎస్. సైదులు ఆదివారం బాధ్యతల స్వీకరించారు. మల్కాజిగిరి కమిషనరేట్ ఆన్ అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ లో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎస్. సైదులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని, నేరాలను అదుపులో ఉంచడానికి నూతన పోలీసింగ్ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో, చట్ట ప్రకారం వ్యవహరిస్తామని తెలిపారు. నేరాల అదుపులో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నేరాలను అదుపులోకి తీసుకొస్తామని తెలిపారు. యువత పెడదారిలో పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఇద్రిస్‌అలీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో జరిగిన వివాహాది శుభకార్యాలలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి పాల్గొని శుభాకాంక్షలు, శుభాశీస్సులు అందజేశారు.

# పురపాలక సంఘంలో ప్రజలకు వసతులు కల్పించండి

**కనీస సౌకర్యాలు కల్పించాలని వేడకోలు**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 15 (నినాదం) :** వనపర్తి పురపాలక సంఘంలో పనుల కోసం వచ్చే ప్రజలకు వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు. పట్టణ ప్రజలు ప్రతినిత్యం పనుల కోసం మున్సిపల్ కార్యాలయానికి వస్తుంటారు. కానీ వారు కూర్చునేందుకు బెంచీలు, కుర్చీలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతోపాటు వేసవికాలం కావడంతో కార్యాలయంలో తాగునీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, చెత్త నిర్వహణ, మౌలిక సదుపాయాలు, భవన నిర్మాణ అనుమతులు, మరణ, జనన ధ్రువీకరణ పత్రాలు, ఆస్తి పన్ను, నీటి పన్ను, వ్యాపార లైసెన్సులు, వీధి దీపాల ఏర్పాటు, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీల నిర్మాణం, పార్కుల నిర్వహణ, అక్రమ కట్టడాల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ తదితర సమస్యల పరిష్కారం కోసం పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి వస్తుంటారు. వచ్చిన ప్రజలు అధికారులు అందుబాటులో లేకుంటే వేచి ఉండాలి.. లేదంటే పని పూర్తి అయ్యేవరకు నిలిచి ఉండాల్సి వస్తుంది. వయోభారం, అనారోగ్య సమస్యలతో ఉన్న ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కార్యాలయంలో కూర్చోవడానికి బెంచీలు కానీ కుర్చీలు కానీ ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన వారికి దాహం వేస్తే నీళ్లు తాగాలన్న మళ్లీ బయటికి వెళ్లి హోటళ్లలో టీ తాగి నీళు తాగాల్సి వస్తుందని అంటున్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలకు వారి పనులు చేసి పెడితే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ప్రజలకు సౌకర్యం కలుగుతుంది. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు కనీస అవసరాలు తీర్చాలన్న ఆలోచన మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ కు రావడం లేదనే విమర్శలు వస్తున్నాయి. వారి సౌకర్యం గురించి మనకెందుకు.. వాళ్ళ పని కోసం వస్తారు.. వాళ్ల తిప్పలు వాళ్లు పడతారు అన్న విధంగా అధికారుల తీరు కనబడుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ స్పందించి కార్యాలయానికి వచ్చే ప్రజలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు

# అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై చేస్తున్న దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి




**కోదాడ,మార్చి 15(నినాదం):** పెట్రోల్ నిల్వలను దోచుకునేందుకు అమెరికా ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై చేస్తున్న యుద్ధాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు ఆదివారం కోదాడలోని ఎమ్మెస్ కళాశాల ప్రాంగణంలో అమెరికా ఇజ్రాయిల్ తో కలసి ఇరాన్ పై జరుపుతున్న సంయుక్త దాడి నేపథ్యం... భారత దేశ ఆర్థిక వ్యవస్థ పై దాని ప్రభావం..... అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ..ఇరాన్లో అను ఆయుధాలు తయారు చేస్తున్నార నే అభియోగంతో దాడి చేసి అకారణంగా పాఠశాలలు ఆసుపత్రులపై దాడి చేసి పసిపిల్లలను, సాధారణ ప్రజలను చంపటం దుర్మార్గమన్నారు . ఆపరేషన్ ఎపిక్యూరీ ఆపరేషన్ మిడ్ నైట్ ల పేరుతో రెండు దేశాలు ఇరాన్ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయటం, విధ్వంసం చేయడం ఆయిల్ వంటి నిక్షేపాలను తమ దేశానికి తరలించకుపోయి ఇరాన్ లో తమ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని చేస్తున్న కుట్రలో భాగమే యుద్ధం అన్నారు.., రెండు దేశాల దాడుల ఫలితంగా ఇరాన్ హోర్మోజ్ జల సంధిని మూసి వేయడం జరిగిందని, దీంతోభారతదేశంలో సహా అన్ని దేశాలలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ పేర్కొన్నారు..యుద్ధం కొనసాగితే మన దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినటం ఖాయమన్నారు.. పశ్చిమ ఆసియా లో శాంతిని నెలకొల్పే విధంగా ప్రపంచ ప్రజలురెండు దేశాలపై వత్తిడిని పెంచడానికి ముందుకు రావాలని వేదిక కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి రామ నరసయ్య, 10వ వార్డ్ కౌన్సిలర్ మామిడి రామారావు,టీఆర్ఎస్ నాయకుడు షేక్ నయుం, పొనుగోటి కోటయ్య, పాకనాటి రాఘవరెడ్డి,జె ఆర్ కె మూర్తి, అరుణోదయ ఉదయగిరి, అంజయ్య, నారపరాజు హరికిషన్ రావు జలంధర్, నాగరాజు,గోపీలు పాల్గొన్నారు

## మహబూబాబాద్ జిల్లాలో

# విస్తృతంగా గంజాయి విక్రయాలు



**అప్రమత్తమైన మరిపెడ పోలీసుల సీక్రెట్ ఆపరేషన్‌లో ఇద్దరు అరెస్ట్**

**డోర్నకల్ /మరిపెడ మార్చి 15(నినాదం):** మహబూబాబాద్ జిల్లాలో గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలు పెరుగుతున్న నేపథ్యంలో మరిపెడ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. అబ్బాయి పాలెం గ్రామ శివారులో గంజాయి విక్రయానికి వస్తున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు మరిపెడ ఎస్సై ఈ. వీరభద్రరావు సిబ్బందితో కలిసి సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్యూక్ బైక్‌పై గంజాయి తీసుకువచ్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు మోతి మండలానికి చెందిన బానోతు సింహాద్రి, జరుపుల సింహాద్రిగా గుర్తించారు. వారి వద్ద నుండి సుమారు ఒక కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.50 వేలుగా పోలీసులు అంచనా వేశారు. అలాగే గంజాయి రవాణాకు ఉపయోగించిన కేటీఎం డ్యూక్ బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ ప్రజల భద్రత కోసం మరిపెడ పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయని గుర్తించి వాటి నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా పెట్టి సీక్రెట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ప్రజల సహకారంతో నేరాలను అరికట్టేందుకు పోలీసులు కృషి చేస్తుండటం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా ఎస్సై ఈ. వీరభద్రరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు లేదా సేవిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న మరిపెడ పోలీస్ సిబ్బంది సాయికిరణ్, శ్రీనివాస్, గణేష్, రవీందర్, రమేష్‌లను ఎస్సై అభినందించారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు



**చింతపల్లి, మార్చి 15(నినాదం) :** మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి దంపతులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని కే.యస్.వి గార్డెన్ లో నసర్లపల్లి గ్రామానికి చెందిన జంగిటి లక్ష్మి కృష్ణ యాదవ్ ల పుత్రిక చైత్రిక పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మెండె మల్లేష్ పుత్రికల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన ఈరటి జంగమ్మ- యాదయ్య ల కుమారుడు ఈరటి బిక్షం యాదవ్ సునిత ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన వాకిటి శ్రీశైలం జ్యోతి ల కుమార్తెలు గీత, అక్షిత ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నసర్లపల్లి గ్రామ సర్పంచ్ పంబల మాలతి వెంకటయ్య, ఉప్పరిపల్లి గ్రామ సర్పంచ్ మెండె వెంకటయ్య, ఉప్పరిపల్లి మాజీ సర్పంచ్ ఉజ్జని లక్ష్మణ్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కడారి మల్లయ్య, మేకల వెంకటయ్య, సిమర్ల శ్రీను యాదవ్, మల్లోజు గోపి, జిట్ట జగదీష్, చాట మల్లేష్, గడ్డం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పేషేంట్లకు కంటి పరీక్షలతో పాటు సిబిపి ఈసిజి డిజిటల్ ఎక్స్ రే పరీక్షలు

**ఉచిత కంటి వైద్య శిబిరంలో మినీ మొబైల్ హాస్పిటల్ వినియోగం**

**13 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటూ మినీ మొబైల్ ఆసుపత్రి ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**





**మునుగోడు, మార్చి 15 (నినాదం):** మునుగోడు నియోజకవర్గంలో నివసించే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మరో అడుగు ముందుకేసి తన ప్రాంత ప్రజల ఆరోగ్యాలు బాగుండాలని దేశంలోనే మొట్ట మొదటి అత్యాధునిక సాంకేతికత కలిగిన మినీ మొబైల్ ఆసుపత్రి ని వినియోగిస్తున్నారు. ఈ అత్యాధునిక సాంకేతికత కలిగిన మినీ మొబైల్ ఆసుపత్రిలో అప్పటికప్పుడు వివిధ రకాల వ్యాధి నిర్ధారక పరీక్షలు నిర్వహిస్తారు. కంటి పరీక్షలు చేయించుకోవడానికి వస్తున్న చాలా మందిలో వివిధ రకాల రుగ్మతలు ఉండడం వల్ల ఆపరేషన్లకు ఎంపిక కాకుండా వెనుతిరిగి వెళ్తున్న పరిస్థితిని గమనించిన, ఎమ్మెల్యే ఏ ఒక్కరూ ఏ చిన్న రుగ్మతతో వెను దిరిగిపోవద్దనే సంకల్పంతో వివిధ రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి వాటి రిజల్ట్ ను వెంటనే ఇచ్చే విధంగా ఈ మినీ మొబైల్ ఆస్పత్రిని నియోజకవర్గ ప్రజల కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మినీ మొబైల్ ఆస్పత్రిలో సి బి పి, ఈసీజీ, డిజిటల్ ఎక్స్ రే లాంటి సౌకర్యాలు ఉన్నాయి. ఇప్పటివరకు 12 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 9034 మందికి కంటి పరీక్షలు జరిపి 1970 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి పరీక్షలు చేయించారు.. 13వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో మినీ మొబైల్ ఆసుపత్రి ని ఉపయోగించి ప్రజలకు అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నారు. కడుపున పుట్టిన వాళ్లే పట్టించుకోని ఈ రోజుల్లో ప్రతి కుటుంబానికి పెద్దకొడుకులా మారి తన సొంత ఖర్చుతో ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తూ ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా జరిపిస్తున్నారు.. వచ్చిన ప్రతి ఒక్క పేషంట్ కి కడుపునిండా భోజనం తినిపించి మరి తమ ఇంటి వరకు దిగబెడుతుండడంతో ప్రతి ఒక్కరూ రాజగోపాల్ రెడ్డి కి చేతులెత్తి నమస్కరిస్తున్నారు.

# లారీ బైకు ఢీ ఇద్దరు యువకులు మృతి





**వలిగొండ, మార్చి 15 (నినాదం):** లారీ బైకు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరూ యువకులు మృతి చెందిన ఘటన మండలంలోని అరూర్ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ లోని బోరబండకు చెందిన అనురాగ్ రాయ్ (28) మరొక గుర్తు తెలియని వ్యక్తితో కలిసి టూ 09 ఖీచీ 6680 గల బైకుపై తొర్రూర్ రోడ్డులో తొర్రూర్ నుండి వలిగొండ వైపు వస్తున్న క్రమంలో వలిగొండ నుండి తొర్రూర్ వైపు వెళుతున్న లారీ అతివేగంతో ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరూ యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని మృతదేహాలను పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

# కాంగ్రెస్ నేత అబ్దుల్లా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**మిర్యాలగూడ మార్చి 15 (నినాదం ):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని 36 వార్డు కాంగ్రెస్ నేత అబ్దుల్లా ఆధ్వర్యంలోఆదివారం రాత్రి మెయిన్ బజార్ లో గల "మస్జిద్- ఏ- సారాయే మీర్ ఆలం" (పెద్ద మస్జిద్) లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,(బిఎల్ఆర్) మాట్లాడుతూ పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ఉంటున్న ముస్లిం సోదరులకుశుభాకాంక్షలు తెలియజేశారు. సోదర భావానికి ప్రతిక ఇఫ్తార్ విందు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, గుడిపాడి నవీన్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,కోడి రెక్క ఇంద్ర కుమార్, కౌన్సిలర్లు అడోత్ అశోక్,ఫారూఖ్ ఇమ్రాన్, అయుబ్, సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి అస్లాం,నజీమ్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, సలీంతోపాటు సమీఖాద్రి,నాహీద్, జహంగీర్ అలీ, ముజీబ్,ఆరిఫ్అలీ,కరీం,జానీ, ఖాదర్, నజీర్, మోహిద్, 36 వార్డు కాంగ్రెస్ యూత్ నాయకులుషేక్ షాదుల్లా, రజాక్, హుస్సేన్,మస్తాన్, షఫీ, ఇమామ్,భాషు, ఖలీల్, రసూల్, ఉస్మాన్, ఫయాజ్,ఖాజా,తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొట్టిన లారీ ముగ్గురు మృతి

## -8 మందికి తీవ్ర గాయాలు



**చింతపల్లి,మార్చి 15(నినాదం) :** ఇటుకల లోడుతో వెళ్తున్న లారీ ,ప్యాసింజర్ ఆటోను ఢీ కొట్టిన ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా ఎనిమిది మందికి తీవ్ర గాయాలైన సంఘటన నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, నాగార్జునసాగర్ హైదరాబాద్ హైవే పై నాంపల్లి మండల పరిధిలోని రేఖ్య తండా గ్రామపంచాయతీ వస్త్రం తండ వద్ద ఎదురుగా వస్తున్న ఇటుక లోడ్లతో వెళుతున్న లారీ కొండ మల్లెపల్లి వైపు ప్యాసింజర్ తో వెళ్తున్న ఆటోను ఢీకొంది. ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మందికి తీవ్ర గాయాలు కాగా క్షతగాత్రులను దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు అందజేస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 ద్వారా దేవరకొండ తరలించారు.

## జనగణన ప్రక్రియ

# పకడ్బందీగా నిర్వహించాలి

## -కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, మార్చి 15 (నినాదం) :** దేశంలో దాదాపు15 ఏళ్ల తర్వాత నిర్వహించనున్న జనగణన2027 అత్యంత ముఖ్యమైనదని, దీని ఆధారంగానే దేశ అభివృద్ధి ప్రణాళికలు రూపొందుతాయని, అందువల్ల ఈ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జనగణన2027 ప్రక్రియలో భాగంగా మొదటి దశగా హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సస్ నిర్వహణకు సంబంధించి జిల్లా చార్జ్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా చార్జ్ స్థాయి అధికారులకు మార్చి 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగనుందని చెప్పారు. ఆదివారం వనపర్తి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మొదలైన ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరై జిల్లా చార్జ్ స్థాయి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఈ ప్రక్రియ ఆధారంగా దేశంలో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం, నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందువల్ల అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని ఖచ్చితంగా గుర్తించి గృహాల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని చెప్పారు. జన గణన కోసం బ్లాక్ లను గుర్తించడం, ఎన్యూమరేటర్ లను అపాయింట్ చేయడం జిల్లా చార్జ్ అధికారుల బాధ్యత అన్నారు. శిక్షణ మాన్యువల్‌ను పూర్తిగా అధ్యయనం చేసి ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వడానికి ముందు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేయడం ద్వారా దేశ అభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేసిన తర్వాతే బ్లాక్ లిస్టింగ్ చేయాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేయడానికి వీలు లేదని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సిపిఓ హరికృష్ణ, డీఈవో అబ్దుల్ ఘని, డిఐఈఓ అంజయ్య, డి ఎఫ్ ఓ లక్ష్మప్ప, డీఎస్ఓ శ్రీనివాసులు , తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఎంపీ రావుల ఇఫ్తార్ విందు



**వనపర్తి ప్రతినిధి, మార్చి 15 (నినాదం) :** మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఆదివారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఉపవాస దీక్ష పరులకు వనపర్తి పట్టణంలోని 13 మజీదులకు స్వయంగా ఆయన తిరుగుతూ మత పెద్దల ఆశీషులు తీసుకొని పండ్ల పంపిణీతో ఇఫ్తార్ విందు ఇచ్చారు. మత పెద్దలు ప్రతి సంవత్సరం అనవాయితీగా రావుల ఇఫ్తార్ విందు ఇవ్వడాన్ని హర్షిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. చివరిగా జామే మజీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సకల జనులు సుఖసంతోషాలతో సౌభాగ్యంగా ఉండాలని, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠినమైన దీక్షలు చేస్తారని కొనియాడారు. ఈ ఏడాది ఉగాది, రంజాన్ పండుగలు ఒకేసారి రావడం శుభసూచకమని, పండుగలు ప్రజలలో ఐకమత్యాన్ని, సోదర భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. హిందూ ముస్లిం సోదరులు రెండు పండగలు శాతియుతంగా, ఐకమత్యంతో నిర్వహించుకుని మత సామరస్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం రావుల చంద్రశేఖర్ రెడ్డి ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రంములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు గంధం పరంజ్యోతి, జోహెబ్ హుస్సేన్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఫజల్, సయ్యద్. జహంగీర్, జాత్రు నాయక్, ఎండి.గౌస్, అసద్, ముద్దుసార్, మంద రాము, వహీద్, ఎండి.గఫూర్, ఇంతియాజ్, మన్నెం తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సమక్షంలో

# కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్ బంగారయ్య



**వనపర్తి ప్రతినిధి, మార్చి 15 (నినాదం) :** గోపాల్ పేట మండలం పోలికేపహాడ్ గ్రామ సర్పంచ్ నక్క బగారయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు ఉప సర్పంచ్ జంపన్న, వార్డు సభ్యులు, గ్రామానికి చెందిన 60 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పోలికేపహాడ్ గ్రామానికి వచ్చారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నక్క బంగారయ్య ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్ గా గెలుపొందారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్క బంగారయ్య మాట్లాడుతూ పోలికేపహాడ్ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చేందుకు, ఎమ్మెల్యే మేఘారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలారెడ్డి, నాయకులు కోటీశ్వర్ రెడ్డి, వడ్డేమాన్ వెంకటస్వామి, ఏదుట్ల రవి తదితరులు పాల్గొన్నారు

# ఆటోను ఢీ కొట్టిన లారీ





**మునుగోడు నినాదం :** నియోజకవర్గంలోని నాంపల్లి మండలం రేఖ్య తండ సమీపంలో మల్లెపల్లి నుండి ఏపీ 24 టి సి 5299 నెంబర్ గల ఆటో 12 మంది ప్యాసింజర్లను తీసుకొని చింతపల్లి వైపు వెళుతుండగా మధ్యాహ్నం 2:30 నిమిషాల సమయంలో, వెనుక వైపు నుండి వస్తున్న ఏపీ 29యు 7795 నెంబర్ గల లారీ బలంగా ఢీకొట్టగా ఆటలో ప్రయాణం చేస్తున్న 12 మంది లో ముగ్గురు కొర్ర బాద్యా తండ్రి ఓబ్లా (57), కులం లంబాడి, వృత్తి ఆటో డ్రైవర్ (గ్రామం) కొర్ర మాన్సింగ్ తండా, చింతపల్లి మండలం, సంతోష్ ఖాలీఫ్ తండ్రి లాలాజి (40) వృత్తి కోళ్ల ఫారం వర్కర్ బీహార్ రాష్ట్ర , బండారు ఇసాక్ తండ్రి దానయ్య (55 ) వృత్తి కూలి పని బాపట్ల జిల్లా, చనిపోగా, మిగిలిన వారికి గాయాలు అయినవి, వారిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మృతుడు భార్య కొడుకు పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదని నాంపల్లి ఎస్సై కే .లింగారెడ్డి తెలిపారు.

## చరిత్రలో తొలిసారి.. ఎన్నికల కమిషనర్‌పై

# 'అవిశ్వాస' అస్త్రం!

## 193 మంది ఎంపీల ఉమ్మడి సంతకం!

***(లోక్‌సభ 130.. రాజ్యసభ 63: జ్ఞానేష్ కుమార్‌కు 193 మంది ఎంపీల 'బహిష్కరణ' నోటీసు! వ్యవస్థల పతనంపై పార్లమెంటరీ అస్త్రం: సీఈసీ తొలగింపు నోటీసు వెనుక అసలు కథ ఇదేనా?)***

భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు అత్యున్నత స్థాయి రక్షణలు కల్పించబడ్డాయి. ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఏ విధంగా అయితే పదవి నుండి తొలగిస్తారో, అదే తరహా అత్యంత కఠిన మైన ప్రక్రియను ఇక్కడ కూడా అనుసరించాల్సి ఉంటుంది. రాజ్యాంగంలోని నిబంధనల మేరకు ఇటువంటి తొలగింపు నోటీసును పార్లమెం టులో ప్రవేశపెట్టాలంటే లోక్‌సభలో కనీసం 100 మంది సభ్యుల మద్దతు లేదా రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యుల సంతకాలు తప్పనిస రిగా ఉండాలి. అయితే ప్రస్తుతం ప్రతిపక్షాలు ఆ కనీస సంఖ్యను భారీ మెజారిటీతో అధిగమిం చాయి. లోక్‌సభ నుండి 130 మంది మరియు రాజ్యసభ నుండి 63 మంది సభ్యులతో కలిపి మొత్తం 193 మంది సంతకాలతో ఈ నోటీసును సిద్ధం చేయడం వెనుక విపక్షాల మధ్య ఉన్న బలమైన ఏకాభిప్రాయం స్పష్టమవు తోంది. ఇది కేవలం ఒక సాంకేతిక ప్రక్రియ మాత్రమే కాకుండా, దేశ ఎన్నికల నిర్వహణ తీరుపై మరియు రాజ్యాంగబద్ధ సంస్థల స్వయం ప్రతిపత్తిపై ప్రతిపక్షాలకు ఉన్న తీవ్ర అసంతృప్తికి పరాకాష్టగా మనం భావించవచ్చు.

ప్రజాస్వామ్య సౌధానికి పునాది వంటి ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత లోపించిందన్న అనుమా నాలు బలపడటమే ఈ అసాధారణ చర్యకు ప్రధాన కారణం.

ఈ వివాదానికి దారితీసిన నేపథ్యాన్ని పరిశీలిస్తే, గత కొంతకాలంగా ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పులు ప్రధాన కారణంగా కనిపిస్తు న్నాయి. గతంలో నియామక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా ఉండేవారు, ఇది వ్యవస్థపై ప్రజలకు ఒక రకమైన నమ్మకాన్ని కలిగించేది. కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం ప్రకారం ప్రధాన న్యాయమూర్తి స్థానంలో ఒక కేంద్ర మంత్రిని చేర్చారు. దీనివల్ల నియామక ప్రక్రియలో ప్రభుత్వానిదే పైచేయి అవుతుందని, తద్వారా ఎన్నికల సంఘం తన స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోయి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే ప్రమాదం ఉందని విపక్షాలు మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జ్ఞానేష్ కుమార్ నియామకం కూడా ఇటువంటి ఉత్కంఠ భరితమైన మరియు వివాదాస్పద మైన పరిస్థితుల మధ్యే జరిగింది. ఈ నియామక విధానం వల్ల ఎన్నికల కమిషన్ పనితీరుపై ఉండాల్సిన నిష్పక్షపాత వైఖరి సన్నగిల్లుతోందని ప్రతిపక్ష ఎంపీలు తమ వాదనను బలంగా వినిపిస్తున్నారు. ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేసే వ్యక్తులు రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉంటే, దేశంలో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారు తుందని వారు హెచ్చరిస్తు న్నారు. ముఖ్యంగా గత కొన్ని ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరుపై అనేక విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికల షెడ్యూల్ రూపకల్పన నుంచి మొదలుకొని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు వరకు కమిషన్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అధికార పార్టీ నేతలు వివాదాస్పద ప్రసంగాలు చేసినప్పుడు లేదా నిబంధనలను ఉల్లంఘించినప్పుడు నోటీసులు ఇవ్వడంలో జాప్యం చేస్తూ, అదే సమయంలో విపక్ష నేతలపై కఠినంగా వ్యవహ రిస్తున్నారనేది ప్రధాన విమర్శ. దీనికి తోడు ఈవీఎంల విశ్వసనీయత మరియు వీవీప్యాట్ స్లిప్పుల పూర్తి స్థాయి లెక్కింపుపై విపక్షాలు లేవ నెత్తిన సాంకేతిక సందేహాలను నివృత్తి చేయడంలో కమిషన్ విఫలమైందని వారు భావి స్తున్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా లోపాలు వంటి అంశాలను కూడా ఈ నోటీసులో ప్రస్తావించి నట్లు తెలుస్తోంది. ఈ అంశాలన్నీ క్రమంగా పోగుపడి నేడు ఏకంగా ప్రధాన ఎన్నికల కమిష నర్‌పైనే అవిశ్వాసం ప్రకటించే స్థాయికి చేరుకు న్నాయి. దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే ఎన్నికల సంఘంపై ప్రజలకు సంపూర్ణ నమ్మకం ఉండాలి, కానీ నేడు ఆ నమ్మకం సడలుతుండటం ఆందోళనక రమైన పరిణామం.

రాజ్యాంగంలోని అధికరణ 124(4) ప్రకారం, నిరూపితమైన దుష్ప్రవర్తన లేదా అసమర్థత ఆధారంగానే ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను పదవి నుండి తొలగించడం సాధ్యమవుతుంది. ఈ నోటీసును ఇప్పుడు పార్లమెంటు స్పీకర్ లేదా రాజ్యసభ ఛైర్మన్ నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. ఒకవేళ వారు ఈ నోటీసును ఆమోదిస్తే, ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఆ కమిటీ జరిపే విచారణలో ఆరోప ణలు నిజమని తేలితేనే పార్లమెంటులో దీనిపై చర్చకు మరియు ఓటింగ్ కు అవకాశం ఉంటుంది. అక్కడ కూడా ఉభయ సభల్లో విడి విడిగా హాజరై ఓటు వేసిన సభ్యులలో మూడింట రెండొంతుల మెజారిటీతో తీర్మానం నెగ్గాల్సి ఉంటుంది. ప్రస్తుత పార్లమెంటులోని సంఖ్యాబలాన్ని బట్టి చూస్తే ప్రతిపక్షాలకు ఈ స్థాయి మెజారిటీ సాధించడం కష్టమైన పనే అయినప్పటికీ, 193 మంది ఎంపీల సంతకం అనేది ప్రభుత్వానికి మరియు ఎన్నికల సంఘానికి ఒక బలమైన నైతిక మరియు రాజకీయ హెచ్చరికగా నిలుస్తుంది. ఇది కేవలం ఒక వ్యక్తిని పదవి నుండి తొలగించే ప్రయత్నం మాత్రమే కాదు, దేశంలోని ప్రతి వ్యవస్థలో పార దర్శకతను మరియు జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే ఒక చారిత్రక ఉద్యమంగా రాజ నీతిజ్ఞులు దీనిని విశ్లేషిస్తున్నారు. ఈ పరిణామం భారత రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయా నికి నాంది పలికింది. రాజ్యాంగబద్ధ సంస్థల నియామకాల్లో పారదర్శకత ఉండాలని, అవి ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయకూడదని ఈ ఉదంతం మరోసారి దేశానికి గుర్తు చేస్తోంది. ఒక వ్యక్తిని పదవి నుండి తొలగించడం కంటే, ఆ వ్యవస్థపై ప్రజలకు మళ్లీ నమ్మకం కలిగిం చడం ఇప్పుడు ప్రధాన సవాలుగా మారింది. ఎన్నికల కమిషన్ వంటి సంస్థలు కేవలం చట్టబ ద్ధంగా ఉంటే సరిపోదు, అవి నైతికంగా కూడా అత్యున్నత ప్రమాణాలను పాటించాలి. ప్రతిప క్షాల ఈ అసాధారణ చర్య కేవలం ఒక తీర్మానం మాత్రమే కాదు, అది దేశ ఎన్నికల వ్యవస్థలో సమూల సంస్కరణల కోసం మరియు పారదర్శకత కోసం వినిపిస్తున్న హెచ్చరిక గంట. ప్రజాస్వామ్యానికి వెన్నెముక వంటి వ్యవస్థ నిటారుగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. రానున్న రోజుల్లో పార్లమెంటులో జరిగే పరిణామాలు భారత ప్రజాస్వామ్య పరిణతికి ఒక అగ్నిపరీక్షగా నిలవ నున్నాయి. ఈ వివాదం కేవలం వ్యక్తులకు పరిమితం కాకుండా, వ్యవస్థలను ప్రక్షాళన చేసే దిశగా అడుగులు పడాలని దేశం ఆశిస్తోంది. ఈ చారిత్రక ఘట్టం ముగిసే సమయానికి భారత ఎన్నికల వ్యవస్థ మరింత పటిష్టంగా మారుతుందా లేదా రాజకీయ చదరంగంలో మరో పావుగా మిగిలిపోతుందా అనేది కాలమే నిర్ణయించాలి. సామాన్య పౌరుడి ఓటు హక్కుకు రక్షణ కవచంలా ఉండాల్సిన కమిషన్, రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువు కావడం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. అయినప్పటికీ, ఇంత పెద్ద సంఖ్యలో ఎంపీలు ఏకమై స్వరం వినిపించడం ద్వారా దేశంలో బలమైన ప్రతిపక్షం ఉందని, అది రాజ్యాంగ ఉల్లంఘనలను సహించబోదని స్పష్టమైన సంకేతాలను పంపింది. రాజ్యాంగ వ్యవస్థల స్వయంప్రతిపత్తిని కాపాడుకోవడం అనేది కేవలం రాజకీయ పార్టీల బాధ్యత మాత్రమే కాదు, అది ప్రతి భారతీయుడి బాధ్యత. రానున్న రోజుల్లో పార్లమెంటులో ఈ అంశంపై జరిగే వాదోపవాదాలు భారత దేశ ఎన్నికల సంస్కరణల దిశను నిర్దేశించను న్నాయి. ముగింపులో, జ్ఞానేష్ కుమార్ పై వచ్చిన ఆరోపణల నిగ్గు తేలడం ద్వారా మాత్రమే వ్యవస్థల పై ప్రజల నమ్మకం పునరు ద్ధరించబడుతుంది.

ఎడిటోరియల్


వెంకగారి భూమయ్య
సీనియర్
జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863




# అందరికీ టీకా ఔషధ ఆరోగ్య గొడుగులు పట్టలేమా!

## (16 మార్చి "జాతీయ టీకా దినోత్సవం" సందర్భంగా)

"చికిత్స కన్న నివారణే మిన్న" అనే నినాదం అనాదిగా వింటూనే ఉన్నాం. ప్రాణాంతక వ్యాధులను జీవితకాలం పాటు తరిమేయగల దివ్య రక్షణ కవచంగా టీకా ఔషధాలను ప్రయోగిద్దాం, అందరికీ టీకాలను వేయించే ప్రయత్నాలు చేయడం మన కనీస భాద్యత. టీకా ఔషధాలతో వ్యక్తులు, కుటుంబాలు, పౌర సమాజం, ప్రపంచ మానవాళి అనేక వ్యాధులను కట్టడి చేయడం నిరంతర ఉద్యమంగా కొనసాగు తున్న తరుణంలో టీకాల ప్రాధాన్యాన్ని సామాన్య జనులకు వివరించడానికి ప్రతి ఏట 16 మార్చిన "జాతీయ టీకా దినోత్సవం" లేదా "నేషనల్ వ్యాక్సినేషన్ డే" పాటించుట 1995 నుంచి కొన సాగుతున్నది. తీవ్ర ప్రభావాలను చూపే అనేక భయంకర అంటువ్యాధులను కట్టడి చేయడానికి వినియోగించే అత్యంత సమర్థవంతంగా పని చేయగల టీకా ఔషధాలు చవకగా లేదా ప్రభుత్వం చేత ఉచితంగా కూడా పంపిణీ చేయ బడుతున్నాయి.

**పల్స్ పోలియో ప్రోగ్రామ్ :**

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, సవాళుగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం పోలియో నిర్మూల నకు దేశవ్యాప్తంగా "పల్స్ పోలియో ప్రోగ్రామ్" ఫలితంగా భారతాన్ని పోలియో రహిత దేశంగా కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014లో ప్రకటిం చడంతో జరిగింది. ఇదే స్ఫూర్తితో దేశ సరిహ ద్దుల నుంచి హెపటైటిస్, టిబి, డిప్తీరియా, పెర్ట్యుసిస్, టెటనస్, పోలియోమైలిటిస్, రోటావై రస్, జపనీస్ ఎన్సిఫలైటిస్, రుబెల్లా, న్యూమోకో కల్ వ్యాధి, మీసిల్స్ లాంటి వ్యాధులను తరిమే యడానికి భారత ప్రభుత్వం టీకాలను ఉచితంగా పిల్లలకు, గర్భిణి స్త్రీలకా అందుబాటులో ఉంచడం హర్షదాయకం. జాతీయ టీకా దినం వేదికగా టీకా ఔషధాల పట్ల అవగాహన, టీకాల పట్ల భయాలను లేదా అపార్థాలను తొలగిం చడం, టీకా ఉద్యమంలో భాగం కావడం, ప్రభుత్వ టీకా కార్యక్రమాలకు ప్రచారం నిర్వహిం చడం, టీకా ఉద్యమానికి తమ సేవలను అందిస్తున్న వైద్య ఆరోగ్య కార్యకర్తలను సన్మానిం చుకోవడం నిరంతరం కొనసాగాలి.

**జాతీయ టీకా దినోత్సవం-2026 ఇతివృత్తం:**

2026 జాతీయ టీకా దినోత్సవ ఇతివృత్తంగా "అందరికీ టీకాలు మానవీయ సుసాధ్యాలు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. మారుమూల ప్రాంతాలకు సహితం టీకా ఔషధాలు అందించడం, పౌర సమాజ చేతనం, అంతర్జాతీయ స్థాయి సహాయ సహకార సమన్వయాలు కలిపించడం నిత్యం కొనసాగాలి. "అందరికీ టీకాలు సుసాధ్యం" అనే నినాదాన్ని నిజం చేసి చూపడం జరగాలి. ప్రతి ఏట 2.67 కోట్ల శిశువులకు, 2.9 కోట్ల గర్భిణి స్త్రీలకు "యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్" మాధ్యమంగా అవసర టీకాలు అందించడం కొనసాగుతున్నది. 2014లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక "మిషన్ ఇంద్రధ నుస్సు" కార్యక్రమంలో భాగంగా టీకాలు దేశవా సులందరి ముంగిట ప్రత్యక్షం అవుతున్నాయి.


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037


## 376 పరుగుల భాగస్వామ్యం...

# టెస్ట్ క్రికెట్‌ను మార్చిన రోజు

## ఫాలో ఆన్ నుంచి విజయం వరకు... కోల్‌కతా టెస్ట్ చరిత్ర.. 25 వసంతాల చిరస్మరణీయ కోల్కతా టెస్టు

**టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎన్నో అద్భుత మ్యాచ్‌లు జరిగిన ప్పటికీ, ఓటమి అంచుల నుండి అద్భుత విజయాన్ని సాధించిన కొన్ని సంఘటనలు మాత్రమే శాశ్వతంగా గుర్తుండి పోతాయి. అలాంటి చిరస్మరణీయ ఘట్టాలలో అత్యంత ప్రముఖమైనది 2001లో ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరిగిన భారత్–ఆస్ట్రేలియా టెస్ట్ మ్యాచ్. కోల్కతాలోని ప్రసిద్ధ క్రికెట్ మైదానం ఈడెన్ గార్డెన్స్ 2001 మార్చి 11 నుంచి 15 వరకు జరిగిన భారత్–ఆస్ట్రేలియా టెస్ట్ మ్యాచ్ టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యంత గొప్ప పునరాగ మనాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. భారత క్రికెట్ చరిత్రలో అపూర్వమైన మలుపు తీసుకొచ్చింది. ఆ మ్యాచ్ కేవలం ఒక విజయం మాత్రమే కాదు; భారత జట్టులో ఆత్మ విశ్వాసాన్ని పెంచిన ఒక చారిత్రక ఘట్టంగా నిలిచింది. ఈ మ్యాచ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక మహత్తర మలుపుగా నిలిచింది. అప్పటి వరకు ప్రపంచ క్రికెట్‌పై అప్రతిహత ఆధిపత్యం ప్రదర్శిస్తున్న ఆస్ట్రేలియా జాతీయ క్రికెట్ జట్టును ఓడించి భారత జట్టు సాధించిన ఈ విజయం భారత క్రికెట్‌కు కొత్త ఆత్మవిశ్వాసాన్ని అందించింది. ఓటమి అని వార్యమని కనిపించిన మ్యాచ్‌ను చరిత్రాత్మక విజయంగా మలచిన ఈ సంఘటన టెస్ట్ క్రికెట్‌లో గొప్ప పునరాగ మనాల్లో ఒకటిగా శాశ్వతంగా నిలిచి పోయింది.**



2001 సంవత్సరంలో భారత్‌లో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ సిరీస్ ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించింది. ఆ సమయంలో ఆస్ట్రేలియా జట్టు అపూర్వమైన విజయపరంపరతో ప్రపంచ క్రికెట్‌లో అగ్రస్థానంలో నిలిచింది. వరుసగా 16 టెస్ట్ మ్యాచ్‌లను గెలుచుకుని కొత్త రికార్డు సృష్టించిన ఆస్ట్రేలియా జట్టు, భారత్ పర్యటనలో కూడా అదే దూకుడు కొనసాగించింది. ముంబైలో జరిగిన తొలి టెస్ట్‌లో భారత్‌ను10 వికెట్ల తేడాతో ఓడించి సిరీస్‌లో 1–0 ఆధిక్యాన్ని సాధించింది. తదుపరి మ్యాచ్ కోసం రెండు జట్లు కోల్‌కతాకు చేరు కున్నాయి.

కోల్‌కతాలోని చారిత్రక ఈడెన్ గార్డెన్స్ మైదానం దాదాపు లక్షమం దికి పైగా ప్రేక్షకులను ఆతిథ్యం ఇచ్చే భారతదేశం లోనే అత్యంత ప్రసిద్ధ క్రికెట్ వేదిక. అలాంటి చారిత్రక వేదికలో ప్రారంభమైన రెండో టెస్ట్ మ్యాచ్ మొదటి రెండు రోజులు పూర్తిగా ఆస్ట్రేలియా ఆధీ నంలోనే సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. కెప్టెన్ స్టీవ్ వా అద్భుత శతకం సాధించి 110 పరుగులు చేయగా, ఓపెనర్ మాథ్యూ హేడెన్ 97 పరుగులు చేసి జట్టుకు బలమైన పునాది వేశారు. భారత బౌలర్లకు ఈ ఇన్నింగ్స్‌లో ఎక్కువ అవకా శాలు లభించలేదు. అయితే భారత స్పిన్నర్ హర్భజన్ సింగ్ అద్భుత ప్రదర్శనతో 7 వికెట్లు తీసి ఆస్ట్రేలియాను అదుపులో పెట్టాడు. ఈ ఇన్నింగ్స్‌లోనే ఆయన హ్యాట్రిక్ సాధించడం భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక విశేష ఘట్టంగా నిలిచింది.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌కు ప్రతిగా బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ తీవ్రంగా నిరాశపరిచింది. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ల కట్టుది ట్టమైన బౌలింగ్‌కు భారత బ్యాట్స్‌మెన్లు నిలువలేక పోయారు. కేవలం 171 పరుగులకే భారత్ ఆలౌట్ అయింది. దీంతో ఆస్ట్రేలియా జట్టుకు 274 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ వా వెంటనే భారత్‌ను ఫాలో–ఆన్ ఆడమని నిర్ణయించాడు. సాధారణంగా టెస్ట్ క్రికెట్‌లో ఫాలో–ఆన్ పరిస్థితి వచ్చినప్పుడు ఆ జట్టు ఓటమి దిశగా సాగుతుందని భావిస్తారు. కోల్‌కతా మ్యాచ్‌లో కూడా పరిస్థితి అదే విధంగా కనిపించింది.

ఫాలో–ఆన్ ఇన్నింగ్స్‌లో భారత్ ప్రారంభంలో కొంత మెరుగైన ప్రదర్శన చేసినప్పటికీ, త్వరలోనే మళ్లీ ఒత్తిడికి గురైంది. ఒక దశలో భారత్ 115 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయింది. తరువాత కెప్టెన్ సౌరవ్ గంగూలీ కూడా త్వరగా ఔట్ అయ్యేసరికి భారత్ 232 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోయింది. ఇంకా ఆస్ట్రేలి యాకు భారీ ఆధిక్యం కొనసాగుతూనే ఉంది. ఆ సమయంలో మ్యాచ్ పూర్తిగా ఆస్ట్రేలియా వైపే సాగుతుందని అందరూ భావించారు.

అయితే అదే సమయంలో భారత క్రికెట్ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయే ఒక భాగస్వామ్యం ప్రారంభమైంది. క్రీజులో ఉన్న వి.వి.ఎస్. లక్ష్మణ్ మరియు రాహుల్ ద్రావిడ్ అద్భుత సహనంతో, అచంచల ధైర్యంతో బ్యాటింగ్ ప్రారంభించారు.

నాలుగో రోజు ఆటలో ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్లు దాదాపు పూర్తి రోజు పాటు వికెట్ కోల్పోకుండా నిలబడడం క్రికెట్ చరిత్రలో అరుదైన సంఘటనగా నిలిచింది. ఆస్ట్రేలియా బౌలర్లు ఎంత ప్రయత్నించినా వీరి వికెట్ పడలేదు. ఒక్కో రన్ చొప్పున మ్యాచ్ గమనాన్ని నెమ్మదిగా మార్చారు.

లక్ష్మణ్ తన కెరీర్‌లోనే అత్యుత్తమమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతని బ్యాటింగ్ కళాత్మకతకు, టైమింగ్‌కు ప్రేక్షకులు మంత్రముగ్ధుల య్యారు. చివరకు అతను 281 పరుగులు చేసి చారిత్రక ఇన్నింగ్స్ నమోదు చేశాడు. ఇది అప్పటివరకు భారత ఆటగాడు చేసిన అత్యధిక టెస్ట్ స్కోర్లలో ఒకటిగా నిలిచింది. మరోవైపు రాహుల్ ద్రావిడ్ కూడా అసాధారణ సహనంతో 180 పరుగులు చేసి లక్ష్మణ్‌కు అద్భుత సహకారం అందించాడు. వీరిద్దరూ కలిసి ఐదో వికెట్‌కు 376 పరుగుల అద్భుత భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ భాగస్వామ్యం మ్యాచ్ దిశను పూర్తిగా మార్చేసింది.

వీరి అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత్ 254 పరుగుల స్థితి నుంచి భారీ స్కోరు వైపు దూసుకెళ్లింది. చివరకు భారత్ 657 పరుగులకు 7 వికెట్లు కోల్పోయి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో ఆస్ట్రేలియాకు విజయం కోసం 384 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఫాలో–ఆన్ ఆడిన జట్టు ఇంత భారీ స్కోరు సాధించడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో అరుదైన సంఘటన.

చివరి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా మొదట బలంగా కనిపించింది. ఓపెనర్లు మంచి ప్రారంభాన్ని అందించారు. కానీ మళ్లీ హర్భజన్ సింగ్ తన స్పిన్ మాయతో ఆస్ట్రేలియా బ్యాటింగ్ క్రమాన్ని కుదిపే శాడు. రెండో ఇన్నింగ్స్‌లో కూడా ఆయన 6 వికెట్లు తీసి మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం సాధించాడు. కీలక సమయంలో సచిన్ టెండూల్కర్ కూడా స్పిన్ బౌలింగ్‌తో మూడు వికెట్లు తీసి జట్టుకు కీలక సహాయం అందించాడు. చివరకు ఆస్ట్రేలియా జట్టు 212 పరు గులకే ఆలౌట్ అయింది. దీంతో భారత్ 171 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది.

ఈ విజయం టెస్ట్ క్రికెట్ చరిత్రలో అరుదైన ఘట్టంగా నిలిచింది. ఫాలో–ఆన్ అనంతరం మ్యాచ్ గెలిచిన సంఘటనలు ప్రపంచ క్రికెట్ చరిత్రలో చాలా తక్కువ. కోల్‌కతా టెస్ట్ మ్యాచ్ ఆ అరుదైన విజయాల్లో ఒకటిగా నిలిచింది. అంతేకాకుండా ఈ విజయం ఆస్ట్రేలియా వరుసగా 17వ టెస్ట్ విజయాన్ని సాధించాలన్న ఆశలను కూడా భగ్నం చేసింది.

ఈ మ్యాచ్ భారత క్రికెట్ చరిత్రలో ఒక మానసిక విప్లవాన్ని తెచ్చింది. అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ నాయకత్వంలో భారత జట్టు మరింత ధైర్యంగా ఆడడం ప్రారంభించింది. ప్రపంచంలో అత్యంత బలమైన జట్టును ఓడించడం భారత ఆటగాళ్లలో అపార మైన ఆత్మవిశ్వాసాన్ని నింపింది. తరువాత చెన్నైలో జరిగిన మూడో టెస్ట్‌లో కూడా భారత్ విజయం సాధించి సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది.టెస్ట్ చరిత్రలో ఫాలో–ఆన్ తర్వాత గెలిచిన 3వ మ్యాచ్.

2001 కోల్‌కతా టెస్ట్ కేవలం ఒక క్రికెట్ మ్యాచ్ మాత్రమే కాదు; అది భారత క్రికెట్ ఆత్మవిశ్వాసాన్ని మలిచిన చారిత్రక ఘట్టం. ఓటమి అంచుల నుంచి విజయాన్ని అందుకున్న ఆ మ్యాచ్‌లో లక్ష్మణ్–ద్రావిడ్ భాగస్వామ్యం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. ఆ రోజు ఈడెన్ గార్డెన్స్ మైదానంలో వారు నిర్మించిన 376 పరుగుల భాగస్వామ్యం కేవలం ఒక గణాంకం మాత్రమే కాదు; అది భారత క్రికెట్ చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయే గర్వకారణమైన అధ్యాయం.


రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494


# అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

## మార్చి 16... పొట్టి శ్రీరాములు జయంతి

అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రా యాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరుతున్నది. మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు.

''మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి'' అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. ''ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రా యాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది''. తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినం దిస్తూనే.. ''ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు'' అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. ''మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించ టానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్య త్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన



ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచ డానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజా భీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు'' అని పేర్కొన్నారు. 1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారం భించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. ''మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి'' అని పేర్కొన్నారు.

దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు..

''ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాస భలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది.''

ఆయనదీక్షను చేపట్టాక...విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు. 1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం. 2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం. ''మరి నిర్వివాద ప్రాంతాలతో చాలామంది రాష్ట్రం కావాలంటున్నారు కదా! అంటే.. 'మనం మద్రాసు ఎందుకు వదులు కోవాలి? వేరేచో టకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15–20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృధా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులు కుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే ధార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది. మన రాజధాని ఈ నగరంలో వద్దు అని అంతా అంటే నేను ఏమంటా? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే, ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరి ష్కరించుకోవాలి.'' అయితే, మద్రాసు కోసం ఎందుకు ఉపవాసం చేయటం, విడిచి పెట్టవచ్చు కదా? అని తాను అడి గానని, అందుకు శ్రీరాములు స్పందిస్తూ.. ''నేను చచ్చిపోవా లని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపో తాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు'' అన్నారని గుప్తా తెలిపారు. (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952) ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. ''ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు''. ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# ప్రపంచ ప్రగతికి పునాది... గణిత శాస్త్రం

## మానవ నాగరికతకు మార్గదర్శి గణితం

అంతర్జాతీయ గణిత దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే విశిష్టమైన శాస్త్రీయ దినోత్సవం. ఈ తేదీని 3/14గా సూచించడం వల్ల గణిత శాస్త్రంలో అత్యంత ప్రసిద్ధమైన స్థిరాంకం అయిన (పై) విలువ 3.14కు గుర్తుగా ఈ రోజును ఎంపిక చేశారు.
గణితం మనిషి ఆలోచనా శక్తిని పదును పెట్టే, విజ్ఞాన శాస్త్రాలన్నింటికీ పునాది వేసే ప్రాథమిక శాస్త్రం. అందుకే ప్రపంచ దేశాలు గణితశాస్త్ర ప్రాధాన్యాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలనే ఉద్దేశంతో ఈ దినోత్సవాన్ని విశేషంగా నిర్వహిస్తున్నాయి. విద్యా వ్యవస్థలో గణిత శాస్త్రం పాత్ర, పరిశోధనల్లో దాని ప్రాముఖ్యత, ఆధునిక సాంకేతిక అభివృద్ధిలో దాని పాత్రను గుర్తుచేసే సందర్భమే అంతర్జాతీయ గణిత దినోత్సవం.

గణితం మనిషి నాగరికతతో పాటు అభివృద్ధి చెందిన శాస్త్రం. ప్రాచీన కాలంలోనే సంఖ్యల అవసరం ఏర్పడింది. వ్యవసాయం, వ్యాపారం, భూమి కొలతలు, కాల గణన వంటి అవసరాల కారణంగా గణితానికి రూపుదిద్దుకుంది. క్రీస్తు పూర్వం 3000 సంవత్సరాలకే ఈజిప్టు, బాబిలోనియా నాగరికతల్లో సంఖ్యా విధానాలు, గణన విధానాలు కనిపించాయి. భూమి కొలతలు, పిరమిడ్ నిర్మాణాలు వంటి పనుల కోసం గణిత సూత్రాలను ఉపయోగించినట్లు చారిత్రక ఆధారాలు వెల్లడిస్తున్నాయి. తరువాత గ్రీకు తత్వవేత్తలు గణితాన్ని శాస్త్రీయ పద్ధతిలో అభివృద్ధి చేశారు. పితాగరస్, యూక్లిడ్, ఆర్కిమిడీస్ వంటి శాస్త్రవేత్తలు గణిత సూత్రాలను రూపొందించి శాస్త్రీయంగా స్థిరపరిచారు.

భారతదేశం కూడా గణితశాస్త్ర అభివృద్ధికి అపారమైన కృషి చేసింది. వేద కాలంలోనే సంఖ్యా విధానం, శూన్యం (సున్నా), దశాంశ పద్ధతి వంటి భావనలు భారతీయుల ద్వారా ప్రపంచానికి పరిచయం అయ్యాయి. ఆర్యభటుడు, భాస్కరాచార్యులు, బ్రహ్మగుప్తుడు వంటి మహా గణిత శాస్త్రవేత్తలు గణితంలో అపూర్వమైన పరిశోధనలు చేశారు. ముఖ్యంగా శూన్యం అనే భావనను గణితంలో వినియోగించడం భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన గొప్ప కానుకగా పరిగణించబడుతుంది. తరువాత అరబ్ దేశాల ద్వారా ఈ గణిత పద్ధతులు యూరప్‌కు చేరి ఆధునిక గణితానికి పునాది అయ్యాయి.

గణితంలో (పై) అనే స్థిరాంకం ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉంది. వృత్తం పరిధి మరియు వ్యాసం మధ్య నిష్పత్తిని సూచించే ఈ విలువ సుమారు 3.14159గా ఉంటుంది. అయితే సాధారణంగా 3.14గా తీసుకుంటారు. ప్రాచీన గణిత శాస్త్రవేత్తలు వృత్తాల కొలతలు తెలుసుకునే ప్రయత్నంలో ఈ విలువను కనుగొన్నారు. ఈ విలువను మొదటగా అంచనా వేసిన వారిలో బాబిలోనియన్, ఈజిప్టు శాస్త్రవేత్తలు ఉన్నారు. తరువాత గ్రీకు శాస్త్రవేత్త ఆర్కిమిడీస్ దీనిని మరింత ఖచ్చితంగా లెక్కించేందుకు ప్రయత్నించాడు. ఆధునిక కంప్యూటర్ల సహాయంతో విలువను లక్షల కోట్ల దశాంశ స్థానాల వరకు లెక్కించారు. 2021 నాటికి విలువను 62.8 ట్రిలియన్ దశాంశ స్థానాల వరకు గణించారని



పరిశోధనలు తెలిపాయి.

మార్చి 14ను మొదటగా "పై డే"గా అమెరికాలో జరుపుకోవడం ప్రారంభమైంది. 1988లో అమెరికాలోని శాస్త్ర మ్యూజియం శాస్త్రవేత్త ల్యారీ షా ఈ రోజును పై డేగా జరుపుకోవాలని సూచించాడు. తరువాత ఈ ఆలోచన ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. అమెరికా కాంగ్రెస్ కూడా 2009లో మార్చి 14ను అధికారికంగా "పై డే"గా గుర్తించింది. అనంతరం గణిత శాస్త్ర ప్రాముఖ్యతను ప్రపంచ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ అయిన యునెస్కో 2019లో మార్చి 14ను అంతర్జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది. 2020 నుండి ప్రపంచ దేశాలు అధికారికంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి.
అంతర్జాతీయ గణిత దినోత్సవం లక్ష్యం గణితాన్ని కేవలం పాఠ్యాంశంగా కాకుండా జీవన విధానంగా అర్థం చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించడం. గణితం లేకుండా ఆధునిక ప్రపంచం ఊహించలేం. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఇంజినీరింగ్, ఆర్థిక శాస్త్రం, కంప్యూటర్ సైన్స్, అంతరిక్ష పరిశోధనలు వంటి అన్ని రంగాల పునాది గణితమే. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి గణిత శాస్త్రం ప్రధాన ఆధారం. ఉదాహరణకు కంప్యూటర్లలో ఉపయోగించే అల్గోరిథమ్‌లు, కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, క్రిప్టోగ్రఫీ వంటి రంగాలు పూర్తిగా గణిత సూత్రాలపై ఆధారపడి ఉన్నాయి.
ప్రపంచవ్యాప్తంగా సుమారు 190కి పైగా దేశాల్లో విద్యా సంస్థలు, విశ్వ విద్యాలయాలు, శాస్త్రీయ సంస్థలు ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. గణిత పోటీలు, సదస్సులు, ఉపన్యాసాలు, ప్రదర్శనలు, క్విజ్‌లు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి పెంచే ప్రయత్నం జరుగుతోంది. యునెస్కో ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌ను ప్రకటించి దాని ఆధారంగా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల ద్వారా గణితం మన దైనందిన జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో ప్రజలకు తెలియ జేస్తున్నారు.
గణితశాస్త్రం కేవలం సంఖ్యల సమాహారం కాదు. అది ఒక ఆలోచనా విధానం. సమస్యలను విశ్లేషించి పరిష్కారాన్ని కనుగొనే శక్తిని గణితం పెంపొందిస్తుంది. గణిత శాస్త్రం మనిషిలో తర్కశక్తి, విశ్లేషణా సామర్థ్యం, నిర్ణయ సామర్థ్యాన్ని పెంచుతుంది. అందుకే ప్రపంచంలోని అత్యున్నత విద్యా వ్యవస్థలు గణితానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాయి. ప్రపంచ బ్యాంక్ మరియు యునెస్కో నివేదికల ప్రకారం సాంకేతిక రంగాల్లో పనిచేసే నిపుణుల్లో గణిత పటిమ ఉన్నవారి శాతం అత్యధికంగా ఉంటుంది.

భారతదేశంలో కూడా గణిత దినోత్సవం విస్తృతంగా జరుపు కుంటున్నారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల్లో గణిత ప్రదర్శనలు, పోటీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా భారత గణిత శాస్త్రవేత్తల కృషిని గుర్తుచేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భారతదేశంలో మరో ముఖ్యమైన గణిత దినోత్సవం డిసెంబర్ 22. ఇది ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం. భారత ప్రభుత్వం 2012 నుండి దీనిని జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది. రామానుజన్ చేసిన గణిత పరిశోధనలు ప్రపంచ గణిత శాస్త్రానికి అపూర్వమైన సేవగా నిలిచాయి.
ప్రపంచ ఆర్థిక అభివృద్ధిలో కూడా గణిత శాస్త్రం కీలక పాత్ర పోషిస్తోంది. బ్యాంకింగ్ వ్యవస్థ, స్టాక్ మార్కెట్, బీమా రంగం, ఆర్థిక విశ్లేషణలు అన్నీ గణిత గణాంకాలపై ఆధారపడి ఉంటాయి. పెద్ద కంపెనీలు వ్యాపార వ్యూహాలను రూపొందించేటప్పుడు గణిత నమూనాలను ఉపయోగిస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా డేటా విశ్లేషణ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ రంగంలో గణిత శాస్త్రం కీలక సాధనంగా మారింది. అంతరిక్ష పరిశోధనలలో కూడా గణితం కీలక పాత్ర పోషిస్తోంది. ఉపగ్రహాల కక్ష్యలను నిర్ణయించడం, అంతరిక్ష నౌకల ప్రయాణ మార్గాలను లెక్కించడం, గ్రహాల గమనాన్ని అంచనా వేయడం వంటి పనులన్నీ గణిత సూత్రాలపై ఆధారపడి ఉంటాయి. అంతరిక్ష సంస్థలు ఉపయోగించే సమీకరణాలు, గణన పద్ధతులు గణిత శాస్త్రంలోనే పుట్టుకొచ్చాయి. అందువల్ల గణితం శాస్త్రీయ అభివృద్ధికి మార్గదర్శక శాస్త్రంగా నిలుస్తోంది.
ఇప్పటి డిజిటల్ యుగంలో గణితానికి మరింత ప్రాముఖ్యత పెరిగింది. కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా విశ్లేషణ వంటి రంగాల్లో గణిత నమూనాలు విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా డేటా శాస్త్రవేత్తలు, గణాంక నిపుణుల అవసరం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు గణితాన్ని భయపడకుండా ఆసక్తితో నేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.
అంతర్జాతీయ గణిత దినోత్సవం గణిత శాస్త్ర ప్రాధాన్యాన్ని ప్రపంచానికి గుర్తుచేసే ముఖ్యమైన సందర్భం. గణితం మనిషి నాగరికతకు మూలస్తంభం. శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి అది మార్గదర్శి. మనిషి ఆలోచనలకు పరిమాణం ఇచ్చే శక్తి గణితం. అందువల్ల గణితాన్ని కేవలం పాఠ్యాంశంగా కాకుండా జీవన విధానంగా అర్థం చేసుకోవాలి. విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి పెంచి పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా విజ్ఞాన సమాజాన్ని నిర్మించవచ్చు. ఈ దిశగా అంతర్జాతీయ గణిత దినోత్సవం ఒక గొప్ప వేదికగా నిలుస్తోంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

# అలనాటి ఆకాశవాణి మేటి గాయకురాలు గోపాలరత్నం

## శ్రీరంగం గోపాలరత్నం వర్ధంతి

శ్రీరంగం గోపాలరత్నం ఆకాశవాణి ద్వారా సమర్పిత భక్తిరంజని ద్వారా శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న అలనాటి మేటి సంగీతజ్ఞులు. కర్ణాటక శాస్త్రీయ సంగీత సభల ద్వారా, భక్తిరంజని ద్వారా, రేడియో నాటకాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు, శ్రోతలకు చిర పరిచితులు, విజయవాడ కేంద్రంలో దాదాపు 20 సంవత్సరాలు స్టాఫ్ ఆర్టిస్టుగా పని చేశారు. ఆ తర్వాత పదవీ విరమణ చేసి సికిందరా బాదు సంగీత కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేశారు.

శ్రీరంగం గోపాలరత్నం (1939 – మార్చి 16, 1993) అలనాటి ఆకాశవాణిలో శాస్త్రీయ, లలిత సంగీత గాయకురాలు. కూచిపూడి, యక్షగాన, జావళి, యెంకి పాటలు పాడడంలో ఆమెది అందె వేసిన చేయి. అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు మొదలైనవి ఆమె ఆల పించిన పాటల్లో ప్రాచుర్యం పొందినవి. 1992 లో ఆమెకు భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం లభించింది.

ఆమె 1939 సంవత్సరంలో విజయ నగరం జిల్లా పుష్పగిరిలో వరదా చార్యులు, సుభద్రమ్మ దంపతు లకు జన్మించారు. ఆమె 1956లో సంగీతంలో డిప్లొమా తీసు కున్నారు . తల్లికి మేనమామ అయిన అప్ప కొండమాచార్యులు రాసిన రెండు హరికథలను పాలకొల్లు సభలో తొమ్మిదేళ్ళ వయసులో గానం చేయడం ద్వారా ప్రదర్శనలను ప్రారంభించారు. కవిరాయని జోగారావు ఆమెకు ప్రధాన సంగీత గురువు. ద్వారం వెంకటస్వామి నాయుడు, శ్రీపాద పినాకపాణి వద్ద కూడా సంగీతాన్ని అభ్యసించారు.

తొలిసారిగా విజయవాడ ఆకాశ వాణిలో 1957 సంవత్సరం నిలయ విద్వాంసురాలిగా చేరారు. అప్పటి నుండి రెండు దశాబ్దాల పాటు శాస్త్రీయ, లలిత సంగీత బాణీలతో శ్రోతలకు విందు చేశారు. ఎందరో ప్రముఖ సంగీత సాహిత్య ప్రముఖు లతో కలిసి ఆమె ఎన్నో కార్యక్రమా లను సమర్పించారు. ఆమె కంఠం



నుంచి అలవోకగా జాలువారిన అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు శ్రోతల హృదయాలలో చెరగని ముద్రలు వేశాయి. భామా కలాపం యక్షగానం, నౌకా చరితం ఆమె ప్రతిభకు నిదర్శనాలుగా నిలిచా యి. ఆమెకు అత్యంత కీర్తిని తెచ్చినది సంగీత ప్రధానమైన రేడియో నాటకం మీరాబాయి.

ఆల్ ఇండియా రేడియోలో భక్తిరంజని కార్యక్రమాల్లో ఆమె భాగస్వామ్యం ఎన్నదగినది. అన్నమా చార్య కీర్తనలకు బాణీలు సమకూర్చారు.
శ్రీ వేంకటేశ్వర వైభవం చిత్రంలోని ఒక పిలుపులో పిలిచితే పలుకుతావటా పాట యావత్ ఆంధ్రదేశం వ్యాపించింది. ఈ గీతాన్ని రచించినది ఏడిద కామేశ్వర రావు. తిరుమల తిరుపతి దేవస్థానం 60లలో నిర్మించిన "శ్రీ వేంకటేశ్వర వైభవం" డాక్యుమెంటరీ చిత్రంలో ఈ పాటను ఉపయోగించారు. ఈ పాటను మోహన (హిందూస్తానీ: భూపాలీ) రాగం, తిశ్రగతి తాళంలో
ప్రముఖ కర్ణాటక, లలిత సంగీత గాయని కుమారి శ్రీరంగం గోపాల రత్నం గానం చేయగా అనూహ్య ప్రజా దరణ పొందింది. బికారి రాముడు చిత్రంలో ఆమె పాడిన నిదురమ్మా నిదురమ్మా గీతం బహుళ పాచుర్యం పొందింది. సుబ్బశాస్త్రి' (1966) సినిమాలోని శ్రీరంగంలోని ప్రసిద్ధ కన్నడ సినిమా పాట కృష్ణాన కొలలిన కరే... అయిదు దశాబ్దాల తర్వాత కూడా కర్ణాటక అంతటా ప్రసిద్ధి చెందింది.
మ్యూజిక్ ఎకాడమీ మదరాసులో 1960 దశకంలో పలు మార్లు పాడారు. శ్రీరంగం శాస్త్రీయ సంగీతం పాడినా, లలిత సంగీతం పాడినా, భక్తి గేయం పాడినా, నాటక, నాటికల్లో పద్యం చదివినా ఏ పాటైనా చివరకు మంగళ హారతి పాడినా పూర్తిగా అంకితమై, మమే కమై న్యాయం చేకూర్చే వారు. మైసూరు, బెంగుళూరు, కలకత్తా, నాగపూరు, సేతూర్ (కేరళ) తదితర పట్టణాలలో బహు కచేరీలు చేశారు. తిరువ య్యూరులో త్యాగ రాజోత్సవ ములో ... శ్యామ శాస్త్రులవారి గృహంలో కూర్చొని పాడినపుడూ ఓ రానుభూతి పొందానని చెపుతుండే వారు. కచేరీ జరుగుతుండగా ఉత్సాహం పట్టలేక 94 సంవత్సరాల సేకూర్ జమీందారు కంజీరా తీసికొని వాక చేరికి వాయించిన సందర్భం అనందభరితురాల్ని చేసిందని పదేపదే గుర్తు చేసుకుంటుండే వారు.

ఆమె ఆకాశవాణి కళాకారిణిగా, హైదరాబాద్‌లోని ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్‌గా, తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా, డీన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1969లో తిరుమల – తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసు రాలిగా సేవలందించారు. 1977లో హైదరాబాదు లోని తెలుగు విశ్వ విద్యాలయం ఆవిర్భావంతో లలిత కళా పీఠానికి ప్రత్యేక అధికారిణి గా నియమితు లయ్యారు. ఆమె గాన కోకిలగా, సంగీత కళానిధిగా, సంగీత రత్నగా గుర్తింపు పొందారు. ఆమె 1979 మరియు 1980 మధ్య విజయ నగరం మహారాజా ప్రభుత్వ సంగీత మరియు నృత్య కళాశాల ప్రిన్సి పాల్‌గా పనిచేశారు. 1992లో భారత ప్రభుత్వం ఆమెను 'పద్మశ్రీ' గౌరవంతో సత్కరించింది. గానకళా తపస్విని గోపాల రత్నం 1993 మార్చి 16న పరమ పదించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ వార్షికోత్సవం..

### చిన్నారులకు ఆడుతూ పాడుతూ విద్య, నైతిక విలువలు అవసరం డా. రమ్య, డా. వి. నరేందర్ రెడ్డి




**కరీంనగర్, మార్చి 15(నినాదం )** వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు "వండర్ ఫెయిర్" పేరుతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కెమ్స్ విభాగాధిపతి డా. రమ్య ముఖ్య అతిథిగా హాజరై, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. డా. రమ్య మాట్లాడుతూ, చిన్నారులకు ప్రాథమిక దశ నుంచే నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. పిల్లలకు ఒత్తిడి లేకుండా ఆడుతూ పాడుతూ విద్యను అందిస్తే వారు విషయాలను సులభంగా అర్థం చేసుకుని మంచి ప్రతిభ కనబరుస్తారని చెప్పారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయడం అల్ఫోర్స్ విద్యాసంస్థల ప్రత్యేకత అని పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత 36 సంవత్సరాలుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు తెలంగాణ విద్యారంగ అభివృద్ధికి విశేషంగా సేవలందిస్తున్నాయని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని సూచించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శిం చిన నృత్యాలు, గేయాలు, పద్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వార్షిక ప్రణాళికలో నిర్వహించిన వివిధ ప్రతిభాపాటవ మరియు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమ తులు ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన కోర్సులు అందిస్తున్న సందీప్ యూనివర్సిటీ

### కరీంనగర్ ఎడ్యుకేషనల్ ఎక్స్పోలో సందీప్ యూనివర్సిటీ.

### కరీంనగర్ డిస్టిక్ హెడ్ మంచి కట్ల ప్రశాంత్

**కరీంనగర్, మార్చి 15 (నినాదం):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో కార్యాలయంలో విద్యార్థులకు అన్ని విధాలుగా కోర్సులను వివరించేందుకు పెద్ద ఎత్తున యూనివర్సిటీలు పాల్గొన్నాయి. అత్యాధునికతో విలాసంతమైన 250 ఎకరాలలో విశాలంగా విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ సందీప్ యూనివర్సిటీ నాసిక్ మహారాష్ట్రలో అన్ని అంగులతో నిర్మాణం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో కార్యా



యంలో కరీంనగర్ డిస్టిక్ హెడ్ మంచి కట్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హెడ్ ఆఫీస్ ఇంచార్జ్ శివ గౌడ్ తో కలిసి సందీప్ యూనివర్సిటీ ఎక్స్పో స్టాళ్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు మెరుగైన కోర్సులు ఆఫర్ చేస్తూ సందీప్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ లో యు జి, పీజీ, పీహెచ్డీ కోర్సులను ఆఫర్స్ చేస్తూ, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ మిషన్స్ మరియు ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ లాంటి విద్యార్థు లకు భవిష్యత్తులో ప్లేస్మెంట్ కల్పించే కోర్సులు సందీప్ యూనివర్సిటీలో బోధిస్తూ దేశంలోనే నెంబర్ వన్ యూనివర్సిటీగా సందీప్ యూనివర్సిటీ నాసిక్ మహారాష్ట్రలో విద్యార్థులకు అనేక రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ డిస్ట్రిక్ట్ హెడ్ మంచి కట్ల ప్రశాంత్, హైదరాబాద్ హెడ్ ఆఫీస్ ఇన్చార్జ్ శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులపై వ్యాఖ్యలు... రాజకీయ దుమారం

## వేద సంస్కృతిపై దాడి? సామేల్ వ్యాఖ్యలపై వివాదం

**ధర్మపురి మార్చి 15( నినాదం ):** సనాతన ధర్మ పరిరక్షణలో శతాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తూ , వేదాలు, శాస్త్రాలు, ఆచార వ్యవహారాలను కాపాడుతూ సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శనం చేసిన వర్గం బ్రాహ్మణులు. బ్రాహ్మణ సమాజాన్ని అవమానించే విధంగా కొంతమంది రాజకీయ నాయకులు మాట్లాడటం అత్యంత దురదృష్టకరం. ఇలాంటి వ్యాఖ్యలు కేవలం ఒక వర్గాన్ని కాదు, భారతీయ సంస్కృతి మరియు సనాతన సంప్రదాయాలను అవమానించినట్టే. రాజకీయ లాభాల కోసం లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసం బ్రాహ్మణులను కించపరచే విధంగా మాట్లాడటం సమాజంలో విభేదాలు సృష్టించే ప్రయత్నం మాత్రమే. బ్రాహ్మణుల గొప్పతనం ధనంలో కాదు – ధర్మంలో ఉంది. పదవిలో కాదు --పాండిత్యంలో ఉంది.
ఎప్పుడూ సమాజ శాంతి, ఐక్యత, ధర్మ పరిరక్షణ కోసం పనిచేసే బ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం సరైంది కాదు. వారిపై అవమానకర పదజాలం ఉపయోగించడం అంగీకారయోగ్యం కాదు. రాజకీయ పదవులు శాశ్వతం కావు, కానీ సంస్కృతి మరియు ధర్మం శాశ్వతం. తాత్కాలిక రాజకీయ లాభాల కోసం బ్రాహ్మణ సమాజాన్ని కించపరచడం సమాజంలో విభేదాలు పెంచే చర్య. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న నాయకులుప్రజలను ఒకతాటిపైకి తీసుకురావాల్సింది పోయి సమాజంలో విభేదాలు రేకెత్తించే విధంగా మాట్లాడటం సముచితం కాదు. ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నప్పటికీ, ఒక వర్గం గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు సమాజంలో అనవసర ఉద్రిక్తతలకు దారితీస్తాయి. భారతీయ సంస్కృతి పరస్పర గౌరవం, సహనానికి ప్రాముఖ్యతనిచ్చే సంప్రదాయం. అందువల్ల ప్రతి వర్గం గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు మాటలు మాట్లాడేటప్పుడు మరింత బాధ్యతతో వ్యవహరించాలి. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ బ్రాహ్మణులను ఉద్దేశించి చేసిన అవమానకర వ్యాఖ్యలపై ధర్మపురిలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ నెల 12న రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్‌గా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నిర్వహించిన సభలో వేద ఆశీర్వచనాలు





చేసిన బ్రాహ్మణులను ఉద్దేశించి ఎమ్మెల్యే సామేల్ అసభ్య, పరుష పదజాలం ఉపయోగించారు. దీనిపై బ్రాహ్మణ సంఘాలు నాయకులు అభ్యంతరం తెలుపడమే కాక తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజాప్రతినిధిగా ఉండి ఒక వర్గాన్ని అవమానించేలా మాట్లాడటం తీవ్రంగా ఖండించాల్సిన చర్య అని పేర్కొన్నారు. ధర్మపురి శ్రీ గాయత్రి బ్రాహ్మణ నిత్యాన్న సత్రం అధ్యక్షులు దత్తాత్రి కొరిడె మాట్లాడుతూ బ్రాహ్మణులు అనునిత్యం నిస్వార్థంగా "లోకాః సమస్తాః సుఖినో భవంతు" అంటూ సమాజ శ్రేయస్సు కోరుకుంటారని విశ్వ శ్రేయస్సు కోసం అంకితభావంతో సేవలు అందిస్తున్నారని , అలాంటి వారిని నిండు సభలో అవమానించడం బాధాకరమన్నారు. ధర్మపురి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య మాట్లాడుతూ బ్రాహ్మణులు , పురోహితులు లేకుండా హిందూ సంప్రదాయాల్లో ఏ కులంలో కూడా శుభకార్యాలు , అశుభ కార్యాలు జరగవని ప్రతి ఇంటికి ఇంట్లో వారి వలే ఉంటున్న బ్రాహ్మణులను, హిందూ సంస్కృతిని కించపరిచేలా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్ సంగనభట్ల సంతోష్ మాట్లాడుతూ బ్రాహ్మణులు పురోహితులని అంటే "పుర హితులు" అని, ప్రజల హితం మాత్రమే కోరుకునే వారు తప్ప ఎప్పుడూ నష్టం కోరరని తెలిపారు. ఇదిలా ఉండగా బ్రాహ్మణులను అవమానించిన ఎమ్మెల్యే మందుల సామేల్ వ్యాఖ్యలను బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ తీవ్రంగా ఖండించారు. వేద ఆశీర్వచనం చేసిన బ్రాహ్మణులను కించపరిచేలా పరుష పదజాలం ఉపయోగించడం హిందూ సంప్రదాయాలపై నేరుగా దాడి చేసినట్టేనని మండిపడ్డారు. ఈ సభలో ధర్మపురి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు ఉన్నప్పటికీ ఎవరూ దీనిపై స్పందించకపోవడం హిందూ సమాజానికి అవమానకరమని గాజు భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేదమంత్రాల అర్థం తెలుసుకోకుండా బ్రాహ్మణులను అవమానించడం అజ్ఞానానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే సామేల్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఆయన ఆ పదవికి అనర్హుడని, రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. హిందూ సమాజం, బ్రాహ్మణ సమాజం మరియు హిందూ సంప్రదాయాలను అవమానించే ప్రయత్నాలను ఇకపై సహించబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు తరచూ హిందూ దేవతలను, సంప్రదాయాలను అవహేళన చేస్తున్నారని విమర్శిస్తూ కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక ధోరణిని మరోసారి బయటపెట్టిందన్నారు. ముస్లిం పూజారిని అవమానిస్తే ముస్లిం సమాజం, క్రైస్తవ పూజారిని అవమానిస్తే క్రైస్తవ సమాజం ఏకమయ్యేలా, హిందూ పూజారులైన బ్రాహ్మణులను అవమానిస్తే హిందూ సమాజం కూడా పార్టీలకు అతీతంగా ఏకమై గట్టి సమాధానం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి బ్రాహ్మణ సంఘం, శారదా మహిళా మండలి, గాయత్రి బ్రాహ్మణ నిత్యాన్న సత్రం, అన్నపూర్ణ సేవా సమితి బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాస్ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు అప్ప మల్లేష్, వెలగందుల ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు

# పౌరుల చేతిలో పాశుపతాస్త్రం.... సమాచార హక్కు చట్టం

ఆధునిక పాలనలో పౌరుని పాత్రను వివరించడానికి సమాచార హక్కు చట్టం అధ్యయనం ఎంతో మౌలికమైంది. సమాచార హక్కు చట్టం పాలనలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచి పారదర్శకతను జవాబుదారితనాన్ని అందిస్తుంది. 20వ శతాబ్దం రెండో భాగంలో అనేక దేశాలు సమాచార హక్కు చట్టాన్ని రూపొందించుకున్నాయి. సమాచార హక్కు చట్టం 2005 లో రాష్ట్రపతి ఆమోద ముద్రను జూన్ 15వ తేదీన పొందింది. ఈ సమాచార హక్కు చట్టం అక్టోబర్ 2005 నుంచి పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చింది. ఈ చట్టం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం మినహా దేశంలోని అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తిస్తుంది. జమ్ము కాశ్మీర్ రాష్ట్రానికి మాత్రం ప్రత్యేక ఏర్పాటు ఉంది. సమాచార హక్కు చట్టం ప్రకారం దేశంలోని ప్రతి పౌరునికి సమాచారాన్ని పొందే హక్కు (రైట్ టు యాక్సిస్ ఇన్ఫర్మేషన్) ఉంటుంది. ప్రభుత్వం వద్ద ఉండే అనేక సమాచారం ప్రజలకు సంబంధించినదే అయినందున ప్రభుత్వం ప్రజలకు సమాచారాన్ని పంచుకోవడానికి చట్టం అంగీకరిస్తుంది. ప్రజాస్వామ్యం మరింత ఆరోగ్యవంతంగా లాభదాయకంగా పనిచేయడానికి ఈ చట్టం ఉపకరిస్తుంది. అంతిమంగా సమాచారం ప్రజల్లో వినూత్న అవగాహనకు సాధికారతకు దారితీస్తుంది.

సమాచార హక్కు నిబంధనలు: సమాచార హక్కు ఒక ప్రాథమిక మానవ హక్కు. దీనిలో అంతర్గతంగా హక్కులు బాధ్యతలు కూడా ఉంటాయి. ప్రతి వ్యక్తికి ప్రభుత్వం నుంచి సమాచారాన్ని కోరే హక్కు ఉంటుంది. ప్రైవేట్ సంస్థల నుంచి కూడా సమాచారాన్ని కోరవచ్చు. ప్రజలు కోరిన సమాచారాన్ని అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ప్రత్యేక కారణాల రిత్యా వెల్లడి చేయకూడని సమాచారాన్ని మినహాయించి మిగిలిన సమాచారాన్ని ప్రభుత్వం తప్పక అందుబాటులోకి ఉంచాలి. ప్రభుత్వం సమాచారాన్ని అనుకూల కార్యకరణతో తప్పక వెల్లడించాలి. సమాచారాన్ని కోరుతూ ప్రశ్నించిన 30 రోజులలోపు ప్రభుత్వం స్పందించాలి. సమాచార ప్రచురణకు వీలుగా ప్రభుత్వ




రికార్డులను కంప్యూటరీ కరణ డిస్కషన్ చేయాలి. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్: ప్రభుత్వంలోని ప్రతి కార్యాలయంలో శాఖలలో సంస్థలలో అథారిటీలో ప్రజా సంబంధాల అధికారిని నియమించాలని ఈ చట్టం చెబుతోంది. వారికి అందించే బాధ్యత ఈ ప్రజా సమాచార అధికారిపై ఉంటుంది. అలాగే సమాచార హక్కు అప్పీలను స్వీకరించడానికి సహాయక ప్రజా సమాచార అధికారులను నియమించాలని కూడా ఈ చట్టం చెబుతుంది.
సమాచార హక్కు చట్టం సుగుణాలు: సమాచార హక్కుతో పౌరునికి సాధికారికత ఏర్పడుతుంది. పాలనలో అవినీతి అసమర్థత అధికార దుర్వినియోగాన్ని తగ్గించవచ్చు. ప్రభుత్వం గురించి పాలన గురించి తెలుసుకునే హక్కు ప్రతి పౌరునికి ఉంటుంది. సమాచారం అందించనప్పుడు సంబంధిత అధికారికి శిక్ష లేదా జరిమానా విధించవచ్చు. ప్రభుత్వ సేవలు విషయంలో పారదర్శకత పూర్వకభివృద్ధిని దారితీస్తుంది. వివిధ పాలన అంశాలకు సార్థకత చేకూర్చడంతో సమాజ సమూహంలో క్రియాశీల పాత్ర వహించవచ్చు. సమాచారం అందుబాటులో సమాచార వివరాలు అందుబాటులో లేనప్పుడు నివేదిక కోరే హక్కు ఉంటుంది.
సమాచార హక్కు చట్టం లోపాలు: సమాచార హక్కులు పౌరులలో ఈ చట్టంపై ఇంకా అవగాహన రాలేదు. పాలన సమాచారం అందుబాటులో జాప్యం ఆలస్యం ప్రక్రియ అధికారుల నిర్లక్ష్యంతో చట్టం అమలులో చెందుతుంది. పౌరులు పాలనకు సంబంధించిన చిన్న చిన్న అంశాలపై వివరణలు సమాచారం కోరడం కూడా లోపమే. ఉద్యోగుల పాలనపై దృష్టి కేంద్రీకరించలేక సమాచారానికి సంబంధించిన విషయాలకు ప్రాధాన్యత ఇవ్వడం కూడా లోపమే. పౌరులకు ప్రభుత్వ అధికారుల మధ్య సంఘర్షణ వాతావరణం ఏర్పడుతుంది .ఎన్ని లోపాలు ఉన్నప్పటికీ సమాచార హక్కు చట్టం పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి పారదర్శకతను జవాబుదారి తనాన్ని అభివృద్ధి చేస్తుంది.

సమాచార హక్కు చట్టం బలోపేతానికి చర్యలు: సమాచారాన్ని తప్పనిసరిగా వెల్లడి చేసే విధంగా పాలనలో అనుకూల కార్యాచరణ మలపరచాలి. మొదటి దశ లోనే సమస్యకు పరిష్కారం చూపాలి .సంప్రదింపుల ప్రతిపాదికన సమాచార కమిషనర్ నియామకంలో పారదర్శక వహించాలి. సమాచార కమిషనర్లు పౌరుల పట్ల అనుకూల ధోరణి ప్రదర్శించాలి. సమాచార హక్కు చట్టానికి సంబంధించిన అంశాలపై న్యాయస్థానాలకు అర్థ వివేకమైన స్పృహను కలిగించాలి. సమాచార అభ్యర్థన వినతుల్లో నిజాయితీగల వాస్తవమైన అభ్యర్థులను మాత్రమే పరిగణలోనికి తీసుకోవాలి . ఈ విధంగా భారతదేశంలోని చట్టం అమలులోకి వచ్చిన దశాబ్ద కాలంలోనే ఎన్నో లక్షల విజ్ఞప్తులు వినతులు సమాచారం కోరుతూ వచ్చాయి. సమాచారం అందుబాటులోకి రావడం ద్వారా కొన్ని అవినీతి కుంభకోణాలు కూడా వెలుగు లోకి వచ్చి అనేక పౌర సమాజ సంస్థలు సమాచార హక్కు చట్టం సహాయంతో ప్రభుత్వ పాలనను పనితీరును పర్యవేక్షిస్తున్నారు అనడంలో సందేహం లేదు.

పందిరి: శ్రీనివాసులు ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజె (జర్నలిజం) పిజిడిసిజె ( జర్నలిజం). ఉస్మానియా యూనివర్సిటీ.



# ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదల సొంతింటి కల

### ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్

జమ్మికుంట, మార్చి 15 (నినాదం) ఏళ్ల తరబడి కలలు కన్న సొంతింటి కల నెరవేరుతున్న శుభ సందర్భంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఆదివారం నాడు హుజూరాబాద్ మండల పరిధిలోని సింగపూర్ గ్రామంలో శనిగరపు రజిత–శంకర్ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడి నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయి గృహప్రవేశాలకు వెళ్లారని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇళ్లు



వచ్చేలా చూస్తామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇళ్లు కేటాయించామని మరల రేవంత రెడ్డి ప్రభుత్వంలో ఇల్లు ఇస్తున్నామని దీని ద్వారా లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు. రాబోయే రోజుల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వం కేటాయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ గ్రామ సర్పంచ్ సంపత్, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చైతన్యమే వినియోగదారుల ఆయుధం...

### బాల వికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన



**జమ్మికుంట, మార్చి 15 (నినాదం) :** వినియోగదారులు మోసపోకుండా ఉండాలంటే చైతన్యవం తంగా ఉండాలని జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు. ప్రపంచ వినియోగదా రుల దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, అక్రమ,అనుచిత వ్యాపారం చేస్తున్న వారికి భయపడాల్సిన అవసరం లేదని కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం నష్టపరిహారం పొందవచ్చని ఆమె అన్నారు. లోగడ ఫోరం లో కేసులు పెట్టి నష్టపరిహారం పొందిన వారి వివరాలను ఆమె ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటరులు సుమలత, స్వాతి గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోటగుట్ట పెద్దమ్మతల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజులరామారం డివిజన్ చింతల్ చెరువు వద్ద వెలిసిన కోట గుట్ట శ్రీ పెద్దమ్మ తల్లి బోనాలు, జాతర మహోత్సవ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరై పెద్దమ్మ తల్లిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటగుట్ట పెద్దమ్మ తల్లి ఆశీస్సులు, కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలందరూ ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్టు రక్తంలో పేర్కొన్నారు. అనంతరం రోడా మేస్త్రి నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ "ఎ" లో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ కళ్యాణం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## అధ్యక్షులు, కార్యదర్శుల జనరల్ బాడీ సమావేశం



**కీసర, మార్చి 15 (నినాదం):** కీసర సర్కిల్, నాగారం, రాంపల్లి ప్రాంతాలకు చెందిన వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యదర్శుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కాలనీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, నివాసితుల సంక్షేమం గురించి చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో అన్ని కాలనీల అభివృద్ధికి సమన్వయం చేసుకోవడానికి, సమిష్టిగా పనిచేయడానికి సభ్యులు కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఐక్య నాయకత్వం రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం, ఇతర ప్రజా మౌలిక సదుపాయాలు వంటి పౌర సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుంది. సకాలంలో పరిష్కారాల కోసం సంబంధిత ప్రభుత్వ విభాగాలతో చురుకుగా సమన్వయం చేస్తుంది. కొత్తగా ఎన్నికైన కమిటీ నాగారం, రాంపల్లి ప్రాంతాలలోని అన్ని కాలనీల సంక్షేమం, అభివృద్ధి కోసం ఐక్యత, పారదర్శకత, అంకితభావంతో పనిచేయడానికి తన నిబద్ధతను వ్యక్తం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫాలు పంపిణీ



**కాప్రా, మార్చి 15 (నినాదం):** నాచారం సర్కిల్ హెచ్ బి కాలనీ డివిజన్ నవోదయనగర్ మసీదులో రంజాన్ తోఫాలు పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని మతాలకు ప్రాధాన్యం ఇస్తు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం సోదరుల కోసం తీసుకొచ్చిన పథకం రంజాన్ కానుక అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ సంప్రదాయాన్ని కొనసాగించడం మంచి విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షులు అలీముద్దిన్, సెక్రటరీ నిసార్ అహ్మద్ గోరి, సలీం భాయ్, మౌలా, అఫ్రోజ్, ఇమ్రాన్, ఫరూక్, జాకీర్, మహమ్మద్ తాహెర్, ఫక్సీ, మహమ్మద్ వసీం తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్యామ్యాలు ఇయ్యాలే.. అక్రమ నిర్మాణాలు కట్టాలే..!

**ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో అధికారుల దందా**

**ఇక్కడ అక్రమాలే సక్రమాలు**

**బరితెగించిన టౌన్ ప్లానింగ్ అధికారులు**



**కూకట్‌పల్లి, మార్చి 15 (నినాదం) :** అధికార యంత్రాంగంలో అవినీతి పూర్తిగా బ్యూరోక్రసీకే మచ్చ. ప్రభుత్వ ప్రతిష్ట దిగజారడానికి, ఆదాయం కుంటు పడటానికి నాంది. ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలు. వెరసి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు మృగ్యం. సమాజం ఆగమాగం. కానీ అధికారులకు అవినీతే ప్రధాన వృత్తిగా మారింది. తద్వారా అక్రమ సంపాదనకు అలవాటు పడి తమ ఉద్యోగ ధర్మాన్ని మరిచిపోయారు. గ్రేటర్ సైబరాబాద్ కూకట్ పల్లి జోనల్ పరిధిలోని అన్ని సర్కిళ్ల టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు ఇదే. కూకట్ పల్లి జోనల్ పరిధిలో ఆల్విన్ కాలనీ సర్కిల్ నూతనంగా ఏర్పాటయింది. గతంలో ఇది కూకట్ పల్లి సర్కిల్ లో భాగం. జిహెచ్ఎంసి విభజన తర్వాత గ్రేటర్ సైబరాబాద్ పరిధిలో ఈ సర్కిల్ ను ఏర్పాటు చేశారు. సర్కిల్ పరిధి తగ్గడంతో అధికారుల పర్యవేక్షణ పెరుగుతుందని, తద్వారా అవినీతి తగ్గి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని అందరూ భావించారు. కానీ పరిస్థితి అందుకు భిన్నంగా తయారైంది. అవినీతి కంపు మరింత పెరిగింది. టౌన్ ప్లానింగ్ అధికారులు బరితెగించి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఆమ్యామ్యాలు వసూలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. నిర్మిస్తున్న ప్రతి అక్రమ నిర్మాణం వద్ద లక్షల్లో వసూళ్లు చేస్తున్నారని విమర్శలను మోస్తున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులు ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధి అడ్డగుట్ట కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ప్లాట్ నెంబర్ 210/ఏ లో 200 గజాలలో పార్కింగ్, రెండు అంతస్తుల నిర్మాణానికి అనుమతులు తీసుకున్నారు. కానీ పార్కింగ్ ఆరు అంతస్తులు నిర్మించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి సెట్ బ్యాక్ లు వదలలేదు. అయినా అధికారులు కిమ్మనకపోవడం వెనుక మతలబేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. లంచాలు తీసుకోవడం వల్లనే వారు ఈ అక్రమ భవనంపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు బాహాటంగానే చెబుతున్నారు. ఇప్పటికే ఆ కాలనీకి చెందిన పలువురు అధికారులకు దీనిపై ఫిర్యాదులు చేశారు. అయినా అధికారుల్లో చలనం లేదు. ఇక్కడి అవినీతి సొమ్ము ఉన్నతాధికారుల వరకు చేరుతున్నందునే సర్కిల్ అధికారులు ఇంత బాహాటంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారనేది బహిరంగ చర్చ. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# పక్కాగా జనాభా గణనచేయాలి





**డిఆర్‌వో, జడ్పి సీఈవో సుదీర్ బాబు**

**జనాభా లెక్కలు 2027 శిక్షణ తరగతులు**

**వికారాబాద్, మార్చి 15(నినాదం):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశమందిరంలో డిఆర్వో, జడ్పి సీఈవో సుదీర్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం 2027 జనాభా లెక్కల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో మంగిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో అధికారులు పక్కాగా సర్వే నిర్వహించి జనాభా గణనచేయాలన్నారు. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇండ్ల జాబితా) మే 11 నుండి జూన్ 9 వరకు, రెండవ దశ జనాభా గణన ఫిబ్రవరి 2027వ సంవత్సరంలో జరుగుతుందన్నారు. మార్చి 1, 2027వ తేదీని రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని, ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, ప్రణాళికలు రూపొందించడానికి, జనాభా గణాంకాలు కీలకంగా ఉంటాయన్నారు. ఈ గణన దేశంలో మొదటిసారిగా డిజిటల్ విధానం ద్వారా మొబైల్ యాప్, వెబ్ పోర్టల్ల ను ఉపయోగించి ఈ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్ ను జనాభా గణన ప్రారంభానికి ముందు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలు మూడు రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. జనాభా లెక్కల ట్రైనింగ్ ప్రోగ్రాం అంటే ప్రభుత్వం జనాభా లెక్కలు తీసే ముందు అధికారులు, సర్వేయర్లు సూపర్వైజర్లు వంటి సిబ్బందికి ఇచ్చే శిక్షణ కార్యక్రమం. ఈ ట్రైనింగ్‌లో ప్రజల వివరాలు ఎలా సేకరించాలి, ఎలా నమోదు చేయాలి అనే విషయాలు నేర్పుతారని చెప్పారు. జనాభా లెక్కల విధానం ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు ఎలా తీసుకోవాలని అన్నారు. డిజిటల్ యాప్ ఉపయోగం ఈసారి ఎక్కువగా మొబైల్ యాప్ ద్వారా డేటా నమోదు చేయడం నేర్పుతారన్నారు. ప్రశ్నలు ఎలా అడగాలి కుటుంబ సభ్యుల వివరాలు, విద్య, ఉద్యోగం, గృహ వివరాలు ఎలా అడగాలని శిక్షణలో తెలపనున్నారని అన్నారు. డేటా భద్రత వ్యక్తిగత సమాచారాన్ని రహస్యంగా ఎలా ఉంచాలి ఎన్యూమరేషన్ బ్లాక్ పని ప్రతి సర్వేయర్‌కు 150, 180 ఇళ్ల వరకు బాధ్యత ఉండవచ్చని అన్నారు. సాధారణంగా 2--3 రోజులు లేదా కొన్ని రోజులు క్లాస్ ట్రైనింగ్ ఉంటుందన్నారు. మాస్టర్ ట్రైనర్లు ఫీల్డ్ ట్రైనర్లు, ఎన్యూమరేటర్లు అనే మూడు స్థాయిల్లో శిక్షణ ఇస్తారని తెలిపారు. ప్రాక్టికల్‌గా మొబైల్ యాప్ లేదా ఫారమ్ ఎలా నింపాలో చూపిస్తారని చెప్పారు. జనాభా లెక్కల దశలు దేశంలో హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ ఇళ్ల వివరాలు (2026 నుంచి ప్రారంభంకానున్నాయని పాపులేషన్ ఎన్యూమరేషన్ ప్రతి వ్యక్తి వివరాలు నమోదు అనంతరం ఈ శిక్షణ పూర్తయిన తర్వాత సిబ్బంది ఇంటింటికి వెళ్లి జనాభా లెక్కలు సేకరిస్తారన్నారు. జనాభా లెక్కల శిక్షకులుగా శ్రీకాంత్ నాయక్, వంగ పండు గీత, పిపిటి ద్వారా శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, తాండూర్ డిఆర్ఓ అనిత, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, రవి చంద్ర, రాఘవేందర్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్ లు, డిప్యూటీ తహసీల్దార్ లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధికి, సంక్షేమానికి వేదికలు**

# కమ్యూనిటీ హాళ్లు

**పాండు బస్తీ కమ్యూనిటీ హాల్**

**ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 - సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ పాండు బస్తీ కమ్యూనిటీ హాల్ ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి, సంక్షేమానికి చక్కని వేదికలు కమ్యూనిటీ హాళ్లు అని అన్నారు. గత పన్నండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ కాలనీలు, బస్తీలల్లో మౌలిక వసతులతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను చేపట్టి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, మహమ్మద్ యూసుఫ్, గుబ్బల లక్ష్మీ నారాయణ, ప్రభాకర్, కట్టా సుందర్, కోలా శ్రీకాంత్ ముదిరాజ్, ప్రెసిడెంట్ మీన్ కుమార్, ప్రభాకర్ బస్తీ వాసులు కోశాధికారి చంద్రారెడ్డి, సలహాదారులు రవీందర్, ఆర్గనైసింగ్ సెక్రటరీ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రొయ్య సుధాకర్, వినోద, వరలక్ష్మి, బీహార్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రావుల శేషగిరికి ఎంపీ ఈటెల రాజేందర్ అభినందనలు



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం):** భారతీయ జనతా పార్టీ,తెలంగాణ రాష్ట్ర, మున్సిపల్ కో- కన్వీనర్ గా గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి నియమితులైన సందర్భంగా ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను స్థానిక పార్టీ ముఖ్యనేతలతో కలిసి వెళ్లి శాల్వా కప్పి కృతజ్ఞతాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ గా నియమించబడిన రావుల శేషగిరి ని అభినందిస్తూ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ గ్రేటర్ మున్సిపల్ ఎన్నికల సమయం ఆసన్నమైనందున నాయకులందరూ సమన్వయంతో ఉంటూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తూ, గ్రేటర్ కార్పొరేషన్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని అందుకు సమిష్టి కృషి చేయాలని సూచించారు.

## రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

**మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, మార్చి 15 (నినాదం):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని 30 రోజులపాటు కఠిన ఉపవాస దీక్ష చేసిన ముస్లిం సోదరి సోదరీమణులకు రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మసీదు ప్రాంగణాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో రాష్ట్ర ప్రభుత్వం తరపున రంజాన్ తోఫాలను మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాసరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. నాగిరెడ్డికాలనీ రైల్వే గేట్ సమీపంలో గల మసీదు వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో ముస్లిం సోదరులకు రంజాన్ తోపాలను అందజేశారు. మైనార్టీ నాయకులు సయ్యద్ మోసిన్ మాట్లాడుతూ పేద ముస్లింలకు రంజాన్ కానుకలు అందరికీ అందే విధంగా ప్రభుత్వం చూడాలని ఆయన కోరారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలలో ప్రతి రంజాన్ పండుగకు డివిజన్ కు రెండు మసీదులకు ఒక్కొక్క మసీదుకు లక్ష రూపాయల వరకు 500 తోపా కిట్లను అందజేసేది దానితో ప్రతి ఒక్క పేద ముస్లింలకు ప్రభుత్వ కానుక అందజేశామన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం డివిజన్ కు ఒక మసదు కుమాత్రమే ఇవ్వడంతో పాటు 250 తోపాకిట్లను మాత్రమే ఇస్తుందని తెలిపారు. దీనితో కనీసం సగం మందికి సైతం అందడం లేదన్నారు. ప్రభుత్వంపెద్దలు ఇట్టి విషయాలను ఆలకించి ప్రతి పేద ముస్లింకు రంజాన్ తోపాను అందేటట్లు చూడాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో మసీద్ నిర్వాహకులు కమిటీ ప్రతినిధులు స్థానిక మైనార్టీ నాయకులు సయ్యద్ మోసిన్, రహమతుల్లా, శోభన్, దేవేందర్, లోకేష్, యాదగిరి, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఫ్రుడెన్షియల్ బ్యాంక్ కాలనీలో శ్రమదానం



**అల్వాల్, మార్చి 15 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని కనాజిగూడలో ఉన్న ప్రుడెన్షియల్ బ్యాంక్ కాలనీలో ఆదివారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్ , మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ (ఐఏఎస్), హార్టికల్చర్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీధర్ , శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు, శానిటేషన్ కార్మికులు, రామ్‌కీ బృందం, కాలనీ కమిటీ సభ్యులు మరియు కాలనీ నివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోని అన్ని వీధుల రోడ్ల పక్కన పెరిగిన గడ్డి, కలుపు మొక్కలను తొలగించడం, కొన్ని ఖాళీ స్థలాలు మరియు లేఅవుట్ ప్రదేశాల్లో ఉన్న మురుగును తొలగించడం, ఈ-వేస్ట్ సేకరణ చేపట్టడం జరిగింది. అదేవిధంగా కాలనీలోని అన్ని వీధులు మరియు ఖాళీ ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. వేసవి కాలం దృష్ట్యా శానిటేషన్ కార్మికులకు కాలనీ అసోసియేషన్ సభ్యులు నీటి బాటిళ్లు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ కు కాలనీ కమిటీ సభ్యులు వినతులు సమర్పించారు. ఫేజ్--2లో ఓపెన్ జిమ్ ఏర్పాటు, కొత్త రోడ్ల నిర్మాణం, కొత్త డ్రైనేజ్ లైన్ల ఏర్పాటు, నాళాలను తరచుగా శుభ్రపరచడం, పార్క్‌లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు డా. ఎం. కృష్ణ చైతన్య, ఉపాధ్యక్షుడు టి. శ్రీను, ప్రధాన కార్యదర్శి డబ్ల్యూ. కృష్ణ కుమార్, ఖజాంచి కె. రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీ రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐ. సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణీత్ అంటిలియాలో జరిగిన కూల్చివేతలు అన్యాయం

**సిపిఐ కంట్రోల్ కమిషన్**

**చైర్మన్ నారాయణ**



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం):** కోర్ట్ లో స్టే ఉన్నప్పటికి గ్రీన్ బెల్ట్ లో ఉన్న ప్రాంతాల్లో ముందస్తు అనుమతి లేకుండా చర్యలు తీసుకునే అధికారం ఏ అధికారికి లేదని అలాంటిది నేడు హైడ్రా కూల్చివేయ్యడం చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించడమేనని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ హైడ్రా అధికారుల పేర్లు తప్పు పట్టారు. ఆదివారం బాచుపల్లి లోని ప్రణీత్ అంటిలియా ను సందర్శించి హైడ్రా చర్యలను నిరసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు హైడ్రా ఏర్పాటు ను సిపిఐ గా స్వాగతించామని చెరువులను,ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి హైడ్రాను ఏర్పాటు చేస్తే దానికి రంగనాథ్ ప్రత్యేక అధికారి (కమిషనర్) గా ఉంటే సంతోషించామన్నారు. నేటి చర్య వల్ల వారికీ మద్దత్తు కోసం పునరాలోచించాల్సిన అవసరం ఉన్నదన్నారు. గతంలో కూడా కొన్ని అబండాలు వస్తే నమ్మలేదని కానీ నేడు నమ్మాల్సి వస్తుందని ఇప్పటికైన హైడ్రా చర్యలు తీసుకునేముందు ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. హైడ్రా చర్యల వెనుక రాజకీయ ఒత్తిడిలు,,రియల్ ఎస్టేట్ ప్రభావం కూడా ఉన్నటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కాలనీ వాసులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని భవిష్యత్తులో వారికీ ఎలాంటి నష్టం రాకుండా హైడ్రా చర్యలు ఉండాలని స్పష్టం చేశారు. మూసి సుందరికరణ,చెరువుల పరిరక్షణ, అభివృధి పనులలో మంచి పనులు జరుగుతున్నాయని ప్రజలు భావిస్తున్నారని ఇలాంటి చర్యల వల్ల హైడ్రా పై చెడు అభిప్రాయం ఏర్పడుతుందని నారాయణ పేర్కొన్నారు. ఇలాంటి చర్య ల పై సిపిఐ గా ప్రతి కార్యక్రమం పై ద్రుష్టి పెట్టాల్సివస్తుందని, ఏదో సహాయం చేస్తున్నామని చెప్పి రోడ్డు పేరిట గోడలు కూల్చివేయ్యడం అనాగరిక చర్య అని విమర్శించారు. వెంటనే హైడ్రా కమీషనర్ చేసిన తప్పులకు క్షమాపణ లు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు .గత వారం రోజుల నుండి స్ట్రీట్ లైట్స్,డ్రైనేజీ లైన్,ఎలక్ట్రిక్ కేబుల్ ల డిస్టరబన్స్ వల్ల ఇప్పటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నేటికైన వారి ఇబ్బందులు తీర్చాలని సూచించారు. కోర్టులో సమస్యను త్వరితంగా పరిష్కరించుకోవాలని సమస్య పరిష్కారం కోసం సిపిఐగా తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల కార్యదర్శి స్వామి,కాలనీ ప్రెసిడెంట్ రాజిరెడ్డి కార్యదర్శి వెంకట్ రమణ సిపిఐ బాచుపల్లి సహాయ కార్యదర్శి దస్తగిరి, కోశాధికారి సదానంద్, నాయకులు కృష్ణ,నర్సింహా రెడ్డి,సహదేవ రెడ్డి,శ్రీనివాస్ చారి,భీమేష్,కాలనీ వాసులు కవిత,మైత్రి కుమార్ వంశీ లతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డిని సత్కరించిన మధుయాష్కి గౌడ్



**ఎల్‌బి నగర్, మార్చి 15 (నినాదం):** రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ఆదివారం మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ని మధుయాష్కి గౌడ్ శాలువాతో సత్కరించి, రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైనందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యలను రాజ్యసభలో సమర్థవంతంగా ప్రస్తావిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం వంటి అంశాలపై ఇద్దరు నేతలు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవారి సేవలో ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ - "ఏ" లోని శ్రీ ఎల్లమ్మ పోచమ్మ, నాగదేవత దేవాలయంలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య ఆతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సభ్యులు అశోక్, యాదయ్య, చిత్తారీ, నగేష్, కిష్టయ్య, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సుంకరి చందు, దూలప్ప, బోయిని మహేష్, సాయి బాబా, నవీన్, శివా నాయక్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు ఐదు రోజులు సెలవులు ప్రకటించాలి



**కొడంగల్, మార్చి 15 (నినాదం):** ముస్లిం ల పవిత్రమాసమైన రంజాన్ పండుగ కి రాష్ట్ర ప్రభుత్వం ఐదు రోజులు సెలవులు ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ వసీం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ విద్య ఉద్యోగ వ్యాపారాలు కోసం స్వంత గ్రామాన్ని వదిలిపెట్టి వివిధ ప్రాంతాల్లో ఉన్న వారు, పండుగ కి ఊరికి వచ్చి, మళ్ళీ వెళ్ళాలంటే ఒక్క రోజు సెలవు సరిపోదనీ, ఐదురోజులు సెలవు దినాలు గా కేటాయించాలని డిమాండ్ చేశారు. సంక్రాంతి,దసరా వంటి పండుగ ల మాదిరిగా తమ పవిత్రమైన భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగకు ఐదు రోజులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మహమ్మద్ ముస్తఫ పాల్గొన్నారు.

# విద్యార్థుల మానసిక శారీరక అభివృద్ధికి క్రీడలు అవసరం

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో హ్యాపీ సండే కార్యక్రమం.

చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతులు

నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,




**కరీంనగర్, మార్చి 15(నినాదం ):** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం మల్టీ పర్పస్ మైదానంలో హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ప్రాంతీయ మున్సిపల్ పరిపాలన అధికారి షాహిద్ మసూద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పారిశుధ్య విభాగం నిర్వహణలో పాఠశాల విద్యార్థుల కోసం యోగాభ్యాసం, నృత్య కార్యక్రమాలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. స్వచ్ఛ భారత్ భావనపై ఏర్పాటు చేసిన చిత్రలేఖన పోటీలలో సుమారు వంద మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బహుమతులు అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ, విద్యార్థులు మానసికంగా, శారీరకంగా సమతుల్యంగా అభివృద్ధి చెందాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా అన్ని రంగాలలో ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ దిలీప్ కుమార్, ఆరోగ్యాధికారి సుమన్, పర్యావరణ ఇంజనీర్ స్వామి, రమేష్ తదితరులు, పారిశుధ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

# వాకర్స్‌కు అన్ని వసతులు కల్పిస్తాం





**హుజూరాబాద్, మార్చి 15 (నినాదం):** హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు ఆదివారం ఉదయం హై స్కూల్ గ్రౌండ్ లో పర్యటించారు. వాకర్స్ అసోసియేషన్ తో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. రోజు ఉదయం ,సాయంత్రం వందల మంది హై స్కూల్ గ్రౌండ్ లో వాకింగ్ చేస్తూ ఉంటారని సౌకర్యాలు ఇంకా మెరుగుపరచాలని ,వాకింగ్ కు వచ్చే వారికి ఎదురవుతున్న సమస్యలను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వాటిని త్వరలో పరిష్కరిస్తామని , వాకర్స్ కు అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వాకర్స్ కి జిమ్ పరికరాలు ఏర్పాటు చేసి గ్రౌండ్లో పచ్చదనాన్ని పెంచి ,పారిశుద్ధ్య సమ స్యలు రాకుండా చేస్తానన్నారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చైర్మన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్లపల్లి రమేష్, ఇల్లందుల సమ్మయ్య, బోరగాల మొగిలి, కోయల్కర్ భారతి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సామెల్ వ్యాఖ్యలను సమర్థించడం సిగ్గుచేటు

వేద పండితులపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

కాంగ్రెస్ కులాలు, మతాల మధ్య విభేదాలు పెంచుతోంది

బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ వేణు ప్రసాద్



**కరీంనగర్, మార్చి 15(నినాదం ):** కరీంనగర్: వేద పండితులు ఆశీర్వచనం అందించిన సందర్భంలో ఎమ్మెల్యే సామెల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను సమర్థించడం సిగ్గుచేటని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ విమర్శించారు. ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కవ్వంపల్లి సత్యనారాయణ నియామకాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సభలో వేద బ్రాహ్మణులు ఆశీర్వచనం ఇస్తుండగా ఎమ్మెల్యే సామెల్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. ఆ వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాల్సిన బదులు, వాటిని సమర్థించే ప్రయత్నం చేయడం తగదన్నారు. అలాగే బీజేపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌పై అనవసర ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే సామెల్ వ్యాఖ్యలను ఖండించాల్సిన కవ్వంపల్లి సత్యనారాయణ వాటిని సమర్థిస్తూ, వ్యవహరించడం బాధాకరమన్నారు. బీజేపీని బ్రాహ్మణుల పార్టీగా, దళిత వ్యతిరేక పార్టీగా పేర్కొనడం అవాస్తవమని మండిపడ్డారు. దళితులకు గౌరవ స్థానం కల్పించిన చరిత్ర బీజేపీకే ఉందని, అంబేద్కర్‌ను గౌరవించిన పార్టీ కూడా బీజేపీయేనని పేర్కొన్నారు. దళితుడిని దేశ రాష్ట్రపతిగా చేసిన ఘనత కూడా బీజేపీదేనని అన్నారు. బీజేపీ అన్ని కులాలు, మతాలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వడంతోనే దేశ ప్రజల విశ్వాసం పొందిందని, అదే కారణంగా మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ మాత్రం కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టిస్తూ రాజకీయ లాభాలు పొందాలని చూస్తోందని ఆరోపించారు. హిందూ సనాతన ధర్మం, వేద పండితులను కించపరచే హక్కు కాంగ్రెస్‌కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సామెల్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు సమర్థిస్తున్నారా లేదా ఖండిస్తున్నారా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు పొన్నం మొండన్నా, మాసం గణేష్, మ్యాకల వెంకటేష్, జాడి బాలరెడ్డి, కేపిపి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా స్థల పరిశీలన



**ధర్మపురి మార్చి 15( నినాదం):** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సామూహికనమాజ్ కోసం అవసరమైన ఏర్పాట్లు, స్థల పరిశుభ్రత, తాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి రాజు మున్సిపల్ అధికారులకు సూచించారు. ధర్మపురి పట్టణంలో ముస్లింలు నమాజ్ నిర్వహించుకునే ఈద్గా స్థలాన్ని మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. జగిత్యాల రోడ్ హెలిప్యాడ్ సమీపంలో ఉన్న ఈద్గా స్థలం,నర్సయ్యపల్లె రోడ్ వద్ద ఉన్న మసీదు ప్రాంగణాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి రాజు మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రావు కలిసి పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్యాల గంగాధర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాడు మాట ఇచ్చిండు

## నేడు నెరవేరుస్తుండు...

ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కౌన్సిలర్ పొనగంటి రాము



**జమ్మికుంట, మార్చి 15 (నినాదం):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత మరిచిపోతున్న నాయకులను ఈ రోజుల్లో మనం చూస్తున్నాం. కానీ గెలిచిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల హృదయాలను గెలుచుకుంటున్న యువ నాయకుడు కౌన్సిలర్ పొనటి రాము. జమ్మికుంట పట్టణంలోని 9వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ పొనగంటి రాము ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చిన ప్రకారం వార్డులో ఆడపిల్ల పెండ్లి కి పదివేల రూపాయలు. ఆడపిల్ల పుడితే 5000 రూపాయలు ఫిక్స్ చేసి బాండ్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు 9వ వార్డులో కంది స్వరూప మల్లయ్య కుమార్తె వివాహానికి. వార్డ్ కౌన్సిలర్ పొనగంటి రాము ఆయన సతీమణి పొనగంటి స్వప్న సతీ సమేతంగా పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాము మాట్లాడుతూ మాట ఇచ్చిన ప్రకారము కట్టుబడి ఉంటానని తన వార్డు ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఇకముందు ఏ ఆడబిడ్డ పెళ్లి అయినా అమ్మాయి జన్మించిన వార్డులోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారి వెంటే ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డు యువకులు మిత్రులు పాల్గొన్నారు.

ఈద్గాలో అభివృద్ధి పనులు ప్రారంభించిన

## మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

ఎన్నికల హామీని నెరవేర్చిన కౌన్సిలర్‌ను అభినందించిన చైర్మన్..



**జమ్మికుంట, మార్చి 15 (నినాదం):** మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట లో గత మున్సిపల్ ఎన్నికల సమయంలో ముస్లిం లకు ఇచ్చిన హామీని నెరవేర్చిన కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్. ఆదివారం మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డులో రంజాన్ పర్వదినం పురస్కరించుకొని నమాజ్ చేసుకోవడం కోసం ఈద్గా లో ఎన్నికల సమయంలో స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్ ఈద్గా లో నమాజ్ చేసుకోవడం కోసం స్థలంలో మరమ్మతులు చేస్తానని ఇచ్చిన హామీని గెలిచిన నెల రోజుల వ్యవధిలోనే పనులు ప్రారంభించి తన మాటను నిలబెట్టుకున్నాడు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన కౌన్సిలర్ సుజాత అశోక్ ని అభినందించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ,ఎవరైనా ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇస్తారు కానీ ఇచ్చిన హామీలను కొంతమంది మాత్రమే నెరవేరుస్తారని అలాంటి వారిలో ఎగిత సుజాత అశోక్ హామీలు అమలు చేయడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. మిగతా కౌన్సిలర్లు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని మన పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆబాది జమ్మికుంట ప్రజలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కౌన్సిలర్లతో కలిసి వార్డు ల సందర్శన





**జమ్మికుంట, మార్చి 15 (నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 13, 14, 29 వ వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కౌన్సిలర్లు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్ష మేరకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను మీ కౌన్సిలర్ల దృష్టికి తీసుకొని వస్తే వారి ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని పట్టణ ప్రజల సంక్షేమమే మాకు ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. 13, 14, 29వ వార్డు ప్రజలు తమ సమస్యలను తెలిపారని కచ్చితంగా వాటిని అమలు చేస్తామని ఈ సందర్భంగా చైర్మన్ పేర్కొన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్ల నిర్మాణం వీధి దీపాల సమస్య ఎక్కువగా ఉందని కొన్నిచోట్ల మిషన్ భగీరథ నీరు రావడంలేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందాయని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కౌన్సిలర్లు ముందుండాలని వారి సమస్యలను తెలుసుకొని పాలకవర్గం దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో చర్చించి ఆ సమస్యలను పరిష్కరిద్దామని తెలిపారు. మనల్ని గెలిపించిన ప్రజలకు వారి సమస్యలను పరిష్కరించి మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఏ సుజాత అశోక్ వైఎస్ఆర్ శిరీష రవి మాచర్ల రాజు తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఈటెక్నో పాఠశాలలో తెలంగాణ అంతర్రాష్ట్ర కరాటే పోటీలు

క్రీడలు విద్యార్థుల ఆత్మరక్షణ, వ్యక్తిత్వ వికాసానికి అవసరమని ప్రముఖుల అభిప్రాయం



**కరీంనగర్, మార్చి 15(నినాదం )** కొత్తపల్లి ప్రాంతంలోని అల్ఫోర్స్ ఈ--టెక్నో పాఠశాలలో తెలంగాణ అంతర్రాష్ట్ర కరాటే పోటీల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, కరాటే ఇన్‌స్పెక్టర్ వసంత్ కుమార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరాటే క్రీడ ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగకరమని, ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన క్రీడగా నిలిచిందని తెలిపారు.
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, వాటిలో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని సూచించారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీ సేందుకు క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జపాన్, చైనా వంటి దేశాల్లో కరాటేకు విశేష ప్రాధాన్యం ఉందని, ఈ క్రీడ ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకోవడంతో పాటు భవిష్యత్‌లో మంచి అవకాశాలు కూడా లభిస్తాయని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ ప్రశంసనీయం అని అభినందించారు. డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక లతో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు ఈ పోటీలకు హాజరై పోరాట స్ఫూర్తిని ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు. ఈ పోటీలలో సుమారు 450 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పాల్గొని బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించారు. పాల్గొన్న క్రీడాకారులకు అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో భోజన, వసతి సదుపాయాలు కల్పించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శిక్షకులు, నిర్వాహకులు, న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు.

## బహుజన సంకల్ప సభకు బయలుదేరిన బీఎస్పీ నాయకులు..



**జమ్మికుంట, మార్చి 16 (నినాదం) :** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం 92వ జయంతి సందర్భంగా ఆదివారం అదిలాబాద్ జోన్ సిరిసిల్లలో నిర్వహించనున్న బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు జమ్మికుంట ప్రాంతం నుండి బీఎస్పీ నాయకులు భారీగా బయలుదేరారు. ఈ సందర్భంగా బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లి మొగులయ్య మాట్లాడుతూ, మాన్యవర్ కాన్షిరాం తన ఉన్నత ఉద్యోగాన్ని త్యాగం చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు మరియు అగ్రవర్ణ పేదలకు రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. ఆయన దూరదృష్టితో ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న కుమారి మాయావతిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి, ఆమెను నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేయించిన ఘనత కాన్షిరాంకే దక్కుతుందని తెలిపారు. బహుజనుల ఐక్యతతోనే సమాజంలో సమానత్వం సాధ్యమని, రాజ్యాంగ పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం కోసం బహుజన సమాజం ఒక్కటై ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కాన్షిరాం జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు పెద్ద సంఖ్యలో బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు), వీణవంక మండలం దేశాయిపల్లి మాజీ సర్పంచ్ కొయ్యడ లావణ్య లక్ష్మణ్, మామిండ్ల మల్లయ్య, దాసారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ సైబర్ మోసాల ముఠా బట్టబయలు

ఆపరేషన్ క్రాక్‌డౌన్ లో భాగంగా మ్యూల్ బ్యాంకు ఖాతాలు సృష్టించి సైబర్ మోసాలకు సహకరించిన ముఠా పట్టివేత 12 మంది అరెస్ట్




**కరీంనగర్, మార్చి 15(నినాదం ):** జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కరీంనగర్ పోలీసులు చేపట్టిన “ఆపరేషన్ క్రాక్‌డౌన్”లో భాగంగా పెద్ద సైబర్ మోసాల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు.
సైబర్ మోసాలకు ఉపయోగించే మ్యూల్ బ్యాంకు ఖాతాలను సృష్టించి సరఫరా చేస్తున్న ప్రధాన సూత్రధారితో పాటు మొత్తం 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు దర్యాప్తులో ఈ ముఠా కార్యకలాపాలు బయటపడ్డాయి. నిందితులు అమాయకుల పేర్లతో లేదా తమ పేర్లతో వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, కరెంట్ ఖాతాలు తెరిచి వాటికి సంబంధించిన పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను ఇతర సైబర్ నేరగాళ్లకు విక్రయించేవారు. ఆ ఖాతాల ద్వారా మోసాలకు గురైన బాధితుల డబ్బును మారుస్తూ ఉపసంహరించుకునే విధంగా వ్యవస్థీకృతంగా పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. సుదీర్ఘ దర్యాప్తు అనంతరం ప్రధాన నిర్వాహకుడు ముదుగుంటి రాజేశ్వర్ రెడ్డి (22)తో పాటు కరీంనగర్‌కు చెందిన మరో 11 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో నందగిరి సాయి వర్ధన్, కాలిదాస్ కౌశిక్, ములంకుల రాజ్‌కుమార్, బండి సాయి కృష్ణ, అడవెల్లి సాయి కార్తిక్, మీర్ జామీ ఉద్దీన్, మహమ్మద్ జవాద్ ఖాన్, సర్దార్ దల్జీత్ సింగ్, పల్లెర్ల అజయ్, నిర్మల్ల శివ, దిద్దీ సాయి చరణ్ ఉన్నారు. ఈ ముఠా సభ్యులు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని టూ టౌన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లలో నమోదైన మొత్తం తొమ్మిది సైబర్ మోసాల కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుండి బ్యాంకు ఖాతాలకు సంబంధించిన పత్రాలు, బ్యాంకు కిట్లు తదితర కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసును ఛేదించిన టౌన్ ఏసీపీ వెంకటస్వామి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. ఇతరుల కోసం బ్యాంకు ఖాతాలు తెరవడం, ఏటీఎం కార్డులు లేదా సిమ్ కార్డులను తెలియని వ్యక్తులకు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలు సైబర్ నేరాలకు దారితీస్తాయని పోలీసులు ప్రజలను హెచ్చరించారు.

# విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్





హుస్నాబాద్, అక్కన్నపేట మార్చి వొడితల15(నినాదం):-అక్కన్నపేట మండలం పోతారం (జె) గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోతారం(జే) గ్రామస్తులు స్థానిక ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## రజక కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయించాలి

రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం, వృద్ధ కార్మికులకు నెలకు రూ.5,000 పెన్షన్ ఇవ్వాలి

తెలంగాణ రజక సంఘం అధ్యక్షుడు పూసాల సంపత్



**కరీంనగర్, మార్చి 15(నినాదం ):** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రజక కార్పొరేషన్ పునర్నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అగ్రవర్ణ ఆధిపత్య పాలన కొనసాగుతోందని ఆయన విమర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్మెరలో అగ్రవర్ణాల దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎనిమిది మంది పాల్గొన్నప్పటికీ కేవలం ఐదుగురినే అరెస్టు చేయడం సరైన చర్య కాదన్నారు. మిగతా ముగ్గురినీ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన కోరారు. నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఐలమ్మ స్ఫూర్తితో రజకులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ప్రతిష్ఠించాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా గ్రామ రజక సహకార సంఘాలకు సబ్సిడీతో రుణాలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన రజక వృత్తి కార్మికులకు నెలకు రూ.5,000 పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రజక సంఘం రాష్ట్ర మహాసభను ఏప్రిల్ 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి పొన్నం శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

సనాతన ధర్మంలో ఉగాది నుంచే నూతన సంవత్సర ప్రారంభమని పేర్కొన్న ఇప్ల లచ్చన్న



**కరీంనగర్, మార్చి 15(నినాదం):** కరీంనగర్‌లో ఆదివారం తెలుగు నూతన సంవత్సరం 2026 ఉగాది క్యాలెండర్‌ను మేయర్ కోలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ ప్రముఖ్ ఇప్ల లచ్చన్న మాట్లాడుతూ, సనాతన ధర్మంలో ఉగాది క్యాలెండర్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉందన్నారు. ఆంగ్ల సంవత్సరంలా జనవరి నుండి కాకుండా ఉగాది నుంచే నూతన సంవత్సర వ్యవహారాలు ప్రారంభమవుతాయని వివరించారు. ఈ క్యాలెండర్‌ను కరీంనగర్ మేయర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందకరంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జిల్లా ధర్మవరం నిధి ప్రముఖ్ లంబు సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కే. ప్రభాకర్, ఫుల్ టైమర్ శంకర్, నరసయ్య, లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విలాసాగర్ గ్రామస్తులు..

వేద మంత్రోచ్ఛరణల మధ్య పనుల ప్రారంభం..

దాతల సహకారంతో త్వరగా ఆలయ నిర్మాణం పూర్తి చేస్తాం

ప్రత్యేక పూజలు పాల్గొన్న ఆలయ కమిటీ..





**జమ్మికుంట, మార్చి 15 (నినాదం)** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. విలాసాగర్ గ్రామ అర్చకులు సముద్రాల కిషోరాచార్య హర్ష శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. నూతన నిర్మాణ ఆలయ కమిటీ అధ్యక్షులు తిప్పారపు బాబురావు గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్ లు మాట్లాడుతూ, విలాసాగర్ గ్రామ ప్రజల చిరకాల స్వప్నమైనటువంటి నూతన శివాలయ నిర్మాణానికి నేడు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి గ్రామ వాస్తవ్యులు స్థలదాత రేగేళ్ల శివశంకర వరప్రసాద్ స్రవంతి దంపతుల తోపాటు దాతల సహకారంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో ఎలాంటి ఆటంకం లేకుండా అనుకున్న సమయానికి ఆలయ నిర్మాణ పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తి అయ్యేవరకు అందరి సహకారం అందించాలని ఇప్పటికే ఎంతోమంది భక్తులు తమకు తోచిన విధంగా ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్నారని వారు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం కుల మతాలకు అతీతంగా కలిసికట్టుగా శ్రమించి ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని ఇందుకోసం అందరిని కలుస్తామని వారు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి అందరి సహకారం అవసరమని ఎవరైనా తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు ఆర్థిక చేయూతను అందించాలని దీనికోసం కమిటీ ఆధ్వర్యంలో చందాలు జమ చేస్తున్నామని దాతలు ఎవరైనా సరే నేరుగా మమ్మల్ని సంప్రదించి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం తో పాటు ఆలయ నిర్మాణ కమిటీ దాతలు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమించే వారిపై కఠినచర్యలు

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య





**చెన్నూర్, మార్చి 15 (నినాదం):** ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా పాలన ముఖ్య ఉద్దేశం అని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా ఆదివారం అదనపు కలెక్టర్ చంద్రయ్య మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని 12, 16 వార్డులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూనే, పట్టణ పరిశుభ్రతపై కీలక సూచనలు చేశారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, వీధులు, రోడ్లను కూడా అంతే శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ప్రతిరోజూ మున్సిపాలిటీ వాహనాలు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేరువేరుగా అందించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుతో పాటు సన్న బియ్యాన్ని అందిస్తోందని, ఒకవేళ లబ్ధిదారులు ఆ బియ్యాన్ని అమ్ముకుంటే వారి రేషన్ కార్డులను రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. సకాలంలో మున్సిపల్ పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ప్రజా పాలన ముఖ్య ఉద్దేశం రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారమేనని, ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇప్పటివరకు పట్టణంలో 8 వార్డుల పర్యటన పూర్తయిందని, త్వరలోనే మిగిలిన 10 వార్డులను సందర్శిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్, వైస్ చైర్మన్ నాయకపు వినయ్, కుమార్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, కౌన్సిలర్లు నజ్మా అమీర్ చెన్నూరి స్వప్న, శంకర్, శివకృష్ణ, నాయకులు సుశీల్, సలీం ఇతర అధికారులు పాల్గొన్నారు.




# భక్తుల కోర్కెలు తీర్చే దేవదేవుడు మల్లన్న స్వామి

## కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**జవహర్‌నగర్, మార్చి 15 (నినాదం):** భక్తుల కోరికలు తీర్చే దేవదేవుడు మల్లన్న స్వామి అని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. మల్లన్నస్వామి ఆశీస్సులు ప్రజలందరికి కలగాలని, భక్తిమార్గమే శాంతి యుత వాతావరణానికి చిహ్నమని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. జవహర్నగర్ పరిధిలోని బాలాజీనగర్ లో శ్రీశ్రీశ్రీ వరాల మల్లన్నస్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ మల్లన్న యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా వజ్రేష్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ బాలాజీనగర్ మల్లన్నస్వామికి గొప్ప చరిత్ర ఉందని, భక్తులకు కోరికలు తీర్చే మాహిమానిత్వుడని అన్నారు. అనంతరం మల్లన్నస్వామి కల్యాణోత్సవం భక్తుల మధ్యన వేడుకల సాగింది. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, నాయకులు కోటేష్ గౌడ్, వినయ్, శంకర్, రాజుయాదవ్, మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జీ మహేందర్రెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య. మేకల అయ్యప్ప, ఉద్యమకారుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివార్రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్, మాజీ కార్పొరేటర్లు జిట్ట శ్రీవాణి, లావణ్యసతీష్ గౌడ్, మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సురేందర్, నాయకులు కోటేష్ గౌడ్, ప్రసాద్ గౌడ్, నర్సింహా, అశోక్, కృష్ణ, సత్యనారాయణ, యాదవసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేవారత్న జాతీయ పురస్కారం అందుకున్న అశ్వాపురం వాసి

## ఇల్లటూరి మహేష్‌కు జాతీయ స్థాయిలో గౌరవం



**అశ్వాపురం, మార్చి 15 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ఇల్లటూరి మహేష్ సేవారత్న జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ జాతీయ మహాసభల సందర్భంగా ఆదివారం తిరుపతిలో ఈ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు.సమాజ సేవా రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధా కృష్ణ ఆధ్వర్యంలో మహేష్‌ను ఈ ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్‌కు స్మారక చిహ్నం, ప్రశంసాపత్రం మరియు ప్రతినిధి ఫైల్ అందజేశారు.ఇల్లటూరి మహేష్ ప్రస్తుతం మణుగూరు డిపోలో ఆర్టీసీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్నందుకు గాను ఆయనకు ఈ జాతీయ స్థాయి పురస్కారం లభించింది.మహేష్‌కు సేవారత్న జాతీయ పురస్కారం లభించినందుకు జిల్లాలోని పలువురు సామాజిక, సాహిత్య వేత్తలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# జాతీయ సేవా రత్న అవార్డుకు ఎంపికైన హనుమంత్ రెడ్డి



**చేవెళ్ళ, మార్చి15 (నినాదం):** బహుజన సాహిత్య అకాడమీ జాతీయ 'సేవా రత్న' అవార్డుకు పట్లోళ్ల హనుమంత్ రెడ్డిని ఎంపిక చేశారు. నాయకునిగా కాకుండా ప్రజా సేవాకునిగా సామాజిక వివిధ కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఆదివారం మహిమాన్వితుడు తిరుపతి ఏడుకొండల వెంకన్న సన్నిధిలో అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మట్టిలో మాణిక్యాలను వెలికితీసి, అవార్డులతో ప్రోత్సహించడం అకాడమీ ముఖ్య ఉద్దేశమని స్పష్టంచేశారు. తమ అకాడమీ ప్రతీ ఏటా ప్రత్యేక కార్య క్రమాలు నిర్వహించి దేశ వ్యాప్తంగా అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ... పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఇంతకాలం ఆయన స్వగ్రామం కమ్మెటకు సేవకునిగా పని చేశానని చెప్పారు. ఇకముందు కూడా ప్రజలకు ఏ అవసరం ఉన్నా తన ఇంటి తలుపు తడితే తోచిన రీతిగా సహకారం అందిస్తూ... ప్రజా సేవకునిగా ప్రజల్లో ఒక్కనిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అవార్డుకు ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు న్యాయమైన ధర కల్పించడం ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి ప్రతినిధి, మార్చి 15 (నినాదం):** రైతులకు న్యాయమైన ధర కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రైతులు పండించిన శనగ పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ.5,875కు కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు పాటించడం ముఖ్యమని, శనగలో తేమ శాతం 14 శాతం లోపే ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. రైతులకు మద్దతుగా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, మార్క్‌ఫెడ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# ప్రశాంతత కోసమే వచ్చా..

## తిరుమల దర్శనం చేసుకున్న మాళవిక



కోలీవుడ్ గ్లామర్ క్వీన్ మాళవిక మోహనన్ భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ప్రభాస్ సరసన 'ది రాజాసాబ్' చిత్రంతో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ భామ, తాజాగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వరుస షూటింగ్స్‌తో తీరిక లేకుండా గడుపుతున్న మాళవిక, కొంచెం గ్యాప్ దొరకడంతో తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్న అనంతరం మీడియాతో ముచ్చటించారు. తిరుమల యాత్ర గురించి మాళవిక మాట్లాడుతూ.. "నా జీవితంలో తిరుమలకు రావడం ఇదే మొదటిసారి. ఇక్కడి వాతావరణం, స్వామివారి దర్శనం మనసుకి ఎంతో ప్రశాంతతను ఇచ్చాయి. కుటుంబంతో కలిసి ఈ పవిత్ర క్షేత్రాన్ని సందర్శించడం చాలా సంతోషంగా ఉంది" అని తన అనుభూతిని పంచుకున్నారు. ప్రస్తుతం మాళవిక డైరీ సినిమాలతో నిండిపోయింది. తన నెక్స్ట్ ప్రాజెక్టుల గురించి స్పందిస్తూ.. విజయ్ సేతుపతి సరసన 'పాకెట్ నావల్', అలాగే కార్తీ హీరోగా వస్తున్న భారీ సీక్వెల్ 'సర్దార్-2'లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ రెండు సినిమాల షూటింగ్స్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయని, అందుకే తాను చాలా బిజీగా గడుపుతున్నానని వెల్లడించారు. షూటింగ్స్ మధ్యలో దొరికిన ఈ విరామం తనకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు.



# పెళ్లి చేసుకోవాలని ఉంది..

## కాయదు లోహర్ ఆసక్తికర కామెంట్స్

కోలీవుడ్ యంగ్ బ్యూటీ కాయదు లోహర్ ప్రస్తుతం సౌత్ ఇండియాలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది. 'డ్రాగన్' చిత్రంతో సెన్సేషనల్ హిట్ అందుకున్న ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. తెలుగులో నేచురల్ స్టార్ నాని నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ది ప్యారడైజ్'లో కాయదు హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉండటంతో, కాయదు క్రేజ్ తెలుగు రాష్ట్రాల్లో ఒక్కసారిగా పెరిగిపోయింది. దీనితో పాటు తమిళం, మలయాళ భాషల్లో కలిపి ప్రస్తుతం ఆమె చేతిలో అరడజనుకు పైగా సినిమాలు ఉండటం విశేషం. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన పర్సనల్ లైఫ్,పెళ్లి గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. మీరు కమిటెడా? అని యాంకర్ అడిగిన ప్రశ్నకు కాయదు చాలా ఆసక్తికరంగా సమాధానం ఇచ్చారు. "నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను. కానీ నా వర్క్‌తో మాత్రం గట్టిగా కమిట్ అయిపోయాను. అయితే, నాకు త్వరలోనే పెళ్లి చేసుకోవాలని ఉంది" అని తన మనసులో మాటను బయటపెట్టారు. కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడే పెళ్లి గురించి ఇలా ఓపెన్‌గా మాట్లాడటం అందరినీ ఆశ్చర్యపరిచింది. కాయదు చేసిన ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "పెళ్లి చేసుకోవాలని ఉందంటే ఖచ్చితంగా ఎవరో ఒకరు మనసులో ఉండి ఉంటారు" అని కొందరు అంటుంటే, "అంత అందగత్తె సింగిల్‌గా ఉందంటే నమ్మశక్యంగా లేదు" అని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమె రిలేషన్‌షిప్ స్టేటస్‌పై ఇప్పుడు పెద్ద చర్చే నడుస్తోంది. ఏదేమైనా, తన నటనతోనే కాకుండా తన పర్సనల్ లైఫ్ విషయాలతోనూ కాయదు వార్తల్లో నిలుస్తోంది.

# మోహన్ బాబు గురించి ఇప్పటివాళ్లకి తెలియదు..

## అది నేను చూపిస్తా..



దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తాజాగా కలెక్షన్ కింగ్ మోహన్ బాబు తిరుపతిలో నడుపుతున్న విశ్వవిద్యాలయం 34వ వార్షికోత్సవానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ దర్శకుడు మోహన్ బాబు గురించి చాలా ఆసక్తికరమైన విషయాలను చెప్పుకొచ్చాడు. శ్రీకాంత్ మాట్లాడుతూ... "నేను ప్రస్తుతం నాని హీరోగా 'ది ప్యారడైజ్' అనే చిత్రాన్ని రూపొందిస్తున్నాను. అందులో మోహన్ బాబు గారు కూడా నటిస్తున్నారు. ఆయన మా చిత్రంలో షికంజా మాలిక్ పాత్రలో కనిపించనున్నారు. చాలామంది మోహన్ బాబు గారు చాలా పద్ధతిగా ఉంటారు, ఆయన టైం సెన్స్ అద్భుతంగా ఉంటుంది అని చెబుతూ ఉంటారు. అలా ఉండడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉంటాయనేది నాకు ఆయనతో షూటింగ్ చేశాక అర్థమైంది. ఆయన చెప్పిన టైంకు షూటింగ్ కి వస్తారు. ఆయనకు షెడ్యూల్ ఉన్న రోజు అందరూ కూడా టైంకు వచ్చేస్తుంటారు. దానివల్ల షూటింగ్ చకచకా జరిగిపోతుంది, నాకు ఏమాత్రం ఇబ్బంది అనిపించదు. ఇప్పటి జనరేషన్ వాళ్ళకి మోహన్ బాబు గురించి పెద్దగా తెలియదు, మా చిత్రంలో ఆయన అద్భుతమైన పాత్రలో కనిపించబోతున్నారు. ఆ పాత్ర ద్వారా ఈ తరం యువతకు కూడా ఆయన అంటే ఏమిటో క్లియర్గా అర్థం అవుతుంది" అని శ్రీకాంత్ చెప్పుకొచ్చాడు. శ్రీకాంత్ బాల్యంలో చదువును నిర్లక్ష్యం చేసినట్లు, ఆ తర్వాత కొన్ని పరిస్థితుల వల్ల చదువు అనేది అన్ని రంగాల్లో ముఖ్యమని తెలుసుకున్నట్లు చెప్పారు. అలాగే అస్సలు చదువును నిర్లక్ష్యం చేయకూడదని చెప్పుకొచ్చారు.

# జూనియర్ లయ వచ్చేస్తోంది..

## సినిమాల్లోకి లయ కూతురు శ్లోక



తెలుగు సినిమా ఇండస్ట్రీలో 'ఫ్యామిలీ హీరోయిన్' అని ట్యాగ్ సంపాదించున్న అతి కొద్ది మందిలో లయ ఒకరు. 'స్వయంవరం' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఆమె మొదటి సినిమాలోనే అందం, అభినయం పరంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. 'ప్రేమించు', 'మనసున్న మారాజు', 'హనుమాన్ జంక్షన్', 'శివరామరాజు' తదితర సూపర్ హిట్ సినిమాల్లో నటించి తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువైంది. అయితే హీరోయి న్ గా కెరీర్ పీక్స్ ఉన్న సమయంలోనే పెళ్లి చేసుకుందీ అందాల తార. భర్తతో పాఉటు అమెరికాకు వెళ్లిపోయి అక్కడే స్థిరపడిపోయింది. అయితే పిల్లలు పెద్ద వాళ్లు కావడంతో ఇండియాకు వచ్చేసి సెకెండ్ ఇన్నింగ్స్ ను ప్రారంభించింది లయ. గతేడాది నితిన్ హీరోగా నటించిన తమ్ముడు సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చిందామె. అందులో హీరోకు అక్కగా నటించి మెప్పించింది. అయితే సినిమా పెద్దగా ఆడలేదు. ఇప్పుడు తన హిట్ జోడీ శివాజీతో కలిసి 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూస' అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చింది. గత వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌తో రన్ అవుతోంది. కాగా ఈ సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న లయ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఇదే సందర్భంగా తన కుమార్తె శ్లోక వెండితెర అరంగేట్రం గురించి కూడా మాట్లాడింది. నాలాగే శ్లోకకు నటనపై చాలా ఆసక్తి ఉందని. ఇప్పటికే తను కళలపై పట్టు సాధిస్తోంది. గతంలోనే రవితేజ నటించిన అమర్ అక్బర్ ఆంథోని సినిమాలో శ్లోక చిన్న పాత్రలో మెరిసింది. సరైన కథ, మంచి అవకాశం వస్తే కచ్చితంగా నా కూతురును వెండితెరకు పరిచయం చేస్తాను. ప్రేక్షకులు తనను ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలి' అని లయ చెప్పుకొచ్చింది.

# ఆ దర్శకుడు నన్ను టార్గెట్ చేసి వేధించాడు..

## క్యాస్టింగ్ కౌచ్‌పై లావణ్య త్రిపాఠి

మెగా కోడలు, టాలీవుడ్ హీరోయిన్ లావణ్య త్రిపాఠి తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న అత్యంత చేదు అనుభవాన్ని పంచుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. సినిమా ఇండస్ట్రీలో ఉండే చీకటి కోణం క్యాస్టింగ్ కౌచ్ గురించి ఆమె ఓపెన్‌గా మాట్లాడటం ఇప్పుడు ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. లావణ్య మాట్లాడుతూ.. తాను ఒక తమిళ సినిమా చేయాల్సి వచ్చినప్పుడు ఆ చిత్ర దర్శకుడు తన పట్ల చాలా అసభ్యంగా ప్రవర్తించాడని వెల్లడించారు. ఆ దర్శకుడి ప్రవర్తన వల్ల తాను తీవ్రమైన అసౌకర్యానికి గురయ్యానని, తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టలేక ఆ ప్రాజెక్ట్ నుండి తప్పుకుంటున్నట్లు ముఖం మీదే చెప్పేశానని తెలిపారు. అయితే, ఆ నిర్ణయం తీసుకున్న తర్వాత తన పరిస్థితి మరీ దారుణంగా తయారైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా వద్దన్నందుకు ఆ దర్శకుడు, టీమ్ ఆమెను టార్గెట్ చేసి వేధించడం మొదలుపెట్టారు. "ఆ సమయంలో నాకు ఎవరూ మద్దతుగా నిలవలేదు. పైగా నాపై తప్పుడు కేసులు పెట్టారు. నా వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ మీడియాలో తప్పుడు వార్తలు సృష్టించారు. ఒక పద్ధతి ప్రకారం నన్ను మానసికంగా కుంగదీయడానికి ప్రయత్నించారు" అని లావణ్య ఎమోషనల్ అయ్యారు. ఆ క్లిష్ట పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియక గంటల తరబడి ఏడ్చేశానని ఆమె గుర్తు చేసుకున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787